VISALAANDHRA VIJAYAWADA PHONE No 376

701323

6 పేజీలు 7 నయాపైసలు రిజిష్టర్డు నెం. 203A

విశాలాంధ్ర

సంపుటి 12 | విజయవాడ • 24 జనవరి 1963 • గురువారం [సంచిక 287

కుష్టు సమస్త మహా వ్యాధులకు
బొల్లి
మొదటి నెలలో 40% నివారణ!!! 10% నివారణ!!
లెప్రసిన్ అమోఘ ఔషధము!!!
వివరములకు గ్రంధే రఘురామ గుప్త
అమర జ్యోతి ప్రొడక్ట్స్, మార్కాపురం, కర్నూలు జిల్లా.

చర్చలకు ప్రాతిపదికగా కొలంబో ప్రతిపాదనలు

లోక్‌సభలో శ్రీ గోపాలన్ ప్రసంగం

న్యూఢిల్లీ, జనవరి 23

కొలంబో ప్రతిపాదనలు, వివరణలతో సహా, గౌరవప్రదమైన చర్చలకు ప్రాతిపదికగా ఉపయోగపడగలవని లోక్‌సభలో కమ్యూనిస్టు పక్ష నాయకుడు శ్రీ ఏ. కె. గోపాలన్, నేటి చర్చలో మాట్లాడుతూ అన్నారు.

వివరణలతోసహా కొలంబో ప్రతిపాదనలకు భారతప్రభుత్వామోదం

ఇందుకు లోక్‌సభ అంగీకరించవలసిందిగా తీర్మానం ప్రవేశపెడుతూ ప్రధాని నెహ్రూ విజ్ఞప్తి

అయితే సంభాషణలు జరగడమనేది చైనా వైఖరిపై ఆధారపడి ఉందని వివరణ

న్యూఢిల్లీ, జనవరి 23

సింహళం, ఘనా, ఐక్య అరబ్ రిపబ్లిక్ దేశాలు ఇచ్చిన వివరణలతోసహా కొలంబో ప్రతిపాదనలను భారతదేశం ఆమోదించడానికి పార్లమెంటు తన అంగీకారం తెలియజేయవలసిందిగా ప్రధాని నెహ్రూ నేడు కోరారు.

1962 సెప్టెంబరు 8కి ముందు చైనావారు అన్ని రంగాల్లోనూ ఏ ఏ స్థానాల్లో వున్నారో ఆయా స్థానాలకు ఉపసంహరించుకోవాలనేది భారతదేశం ప్రధానకోర్కె అని సింహళం, ఐక్య అరబ్బు రిపబ్లిక్కు, ఘనా దేశాలు ఇచ్చిన వివరణలతో సహా కొలంబో ప్రతిపాదనలు భారతదేశ ప్రధాన కోర్కెను సంతృప్తిపరచినాయని ప్రధాని నెహ్రూ చెప్పారు.

శ్రీ నెహ్రూ నేడు లోక్‌సభలో కొలంబో ప్రతిపాదనలను సభవారు అంగీకరించాలనే తీర్మానం ప్రతిపాదిస్తూ ఇలా చెప్పారు:

చైనా ప్రభుత్వం కొలంబో ప్రతిపాదనలనూ, వాటి స్పష్టీకరణలనూ సంపూర్ణంగా ఆమోదించలేదు.

"అందువలన పరిస్థితి సుస్పష్టం కానంతవరకూ, భారత ప్రభుత్వం ఏం చేయాలో నిర్ణయించజాలదు" అన్నారు.

కొలంబో ప్రతిపాదనలనూ, వాటి స్పష్టీకరణలనూ పరిగణనలోకి తీసుకోవాలని శ్రీ నెహ్రూ సభ్యులను కోరుతూ, తూర్పురంగంలో, అనగా నేఫాలో, కొలంబో ప్రతిపాదనల ప్రకారం [illegible] థాగ్లాగుట్ట, లాంగ్జూల విషయంలోనుతప్ప, సెప్టెంబరు 8 నాటి స్థానమే పూర్తిగా పునరుద్ధరింపబడుతుందని చెప్పారు.

సెప్టెంబరు 8కి పూర్వం చైనా సైన్యాలు అంతర్జాతీయ సరిహద్దుకు అనగా మాక్‌మహాన్ రేఖకు ఉత్తరంగానూ, భారత సైన్యాలు దక్షిణంగానూ వున్నాయని శ్రీ నెహ్రూ చెప్పారు. స్పష్టీకరణలతో సహా కొలంబో ప్రతిపాదనల ప్రకారం, చైనా సేనలు మాక్‌మహాన్ రేఖకు ఉత్తరంవరకూ, భారత సేనలు దక్షిణంవరకూ వెళ్ళవచ్చు, ఉభయదేశాల సేనలూ, థాగ్లాగుట్ట, లాంగ్జూలకు వెళ్ళరాదు.

ఇక మధ్యరంగం విషయం. ఈ ఉభయులూ రంగంలో యథాతథ స్థితిని కొనసాగించాలని కొలంబో ప్రతిపాదనలు కోరుతున్నాయి. ఈ ప్రతిపత్తికి భంగంకల్గే విధంగా ఏ పక్షమూ ప్రవర్తించరాదు. ఈ ప్రాంతంలో ఘర్షణ లేదుగనుక, సెప్టెంబరు 8కి ముందున్న పరిస్థితినే పునరుద్ధరించాలన్న భారత ప్రభుత్వపు కోర్కెకు కొలంబో ప్రతిపాదన అనుగుణంగా వుంది.

ఇక పశ్చిమ రంగం, అనగా లడక్ విషయం. లడక్‌లో, 20 కిలోమీటర్లు వెనక్కు చైనా సేనల ఉపసంహరణవలన ఏర్పడే నిస్సైనిక ప్రాంతాన్ని ఉభయ పక్షాల పౌర ఉద్యోగుల కేంద్రాలు పాలిస్తాయి. ఈ ప్రతిపాదనలో, సెప్టెంబరు 8కి ముందుండే రెండు మూడు కేంద్రాలు మినహా, తతిమ్మా కేంద్రాలన్నీ ఉండే యావత్తు ప్రాంతమూ వుంటుంది.

అదీగాక, అంతర్జాతీయ సరిహద్దుకు చైనా దళాలు 20 కిలోమీటర్లు వెనక్కు వెళ్ళడమంటే, స్పాంగుర్ ప్రాంతంలోనూ, ఇంకనూ దక్షిణంగానూ అనేక కిలోమీటర్లు వెనక్కు వెళ్ళడం అవుతుందని శ్రీ నెహ్రూ చెప్పారు.

"ఆ విధంగా స్పాంగుర్ [illegible] రెండు మూడు భారతగస్తీ కేంద్రాలు మినహాయిస్తే, సెప్టెంబరు 8కి ముందున్న ప్రతిపత్తిని పునరుద్ధరించాలన్న భారతదేశ కోర్కెను, ఈ స్పష్టీకరణలతోకూడిన కొలంబో ప్రతిపాదనలు ఎంతో తృప్తిపరుస్తున్నాయి. కాని, భారతదేశం రెండు, మూడు కేంద్రాలను కోల్పోతే, వాటికి పరిహారంగా స్పాంగుర్ ప్రాంతంలోనూ, ఇంకా దక్షిణంగానూ చైనా ఉపసంహరణ వుంటుంది. అదీగాక, మరో వాస్తవం ఏమంటే, ఉపసంహరణ ప్రాంతంనుండి చైనా కేంద్రాలు తొలగించవలసి వుంటుంది.

"నవంబరులో ఈ సభ ఆమోదించిన తీర్మానానికి ఏమాత్రం భిన్నంగాగాని, మరేవిధంగాగాని మనం వ్యవహరించే ప్రసక్తి లేదని" శ్రీ నెహ్రూ నొక్కి—

(మిగతా 6 వ పేజీలో)



ఇండియా-చైనాల మధ్య వెంటనే ప్రత్యక్ష సంప్రతింపులు

చైనా-ఘనా దేశాల ప్రకటన

హాంకాంగ్, జనవరి 23

ఆసియా-ఆఫ్రికా సంఘీభావందృష్ట్యా, ప్రపంచ శాంతి స్థాపన దృష్ట్యా చైనా-భారతదేశాల మధ్య సరిహద్దు సమస్యపై సత్వరం ముఖాముఖి చర్చలు జరగాలని, అందుకు ఏ మాత్రం ఆలస్యం జరగరాదని చైనా, ఘనా దేశాలు నేడు అంగీకరించాయి.

చైనా-ఘనా నాయకుల సంభాషణలలో ఈ అంగీకారం కుదిరిందని చైనా న్యూస్ ఏజన్సీ ప్రకటించింది.

ఆ ప్రకటనలో ఇలావుంది.

చైనా ప్రధాని చౌ-యన్-లై, విదేశాంగ మంత్రి చెన్-యీలకు, ఘనా ప్రతినిధి అట్టా-అయిన ప్రతినిధివర్గానికి మధ్య స్నేహ పూర్వక వాతావరణంలో సంభాషణలు జరిగాయి.

ప్రస్తుత అంతర్జాతీయ పరిస్థితులలో చైనా-ఘనా దేశాల పాత్రను గురించి ఈ రెండు దేశాల మధ్య స్నేహాన్ని మరింత దృఢతరం చేసే విషయాన్ని గురించి చర్చలు జరిగాయి

ఇంకా ఆ ప్రకటనలో యిలా వుంది

ఉభయులూ చైనా-భారత సరిహద్దు సమస్య పరిష్కారాన్ని గురించి ఆలోచించారు. చైనా కొలంబో రాజ్యాల ప్రయత్నాన్ని అభినందించింది.

ప్రపంచ శాంతి, ఆసియా ఆఫ్రికా సంఘీభావం దృష్ట్యా చైనా - భారత దేశాల మధ్య ప్రత్యక్ష సంప్రతింపులు అవసరమని ఉభయులూ భావించారు

సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా సాగించే న్యాయసమ్మతమైన ప్రతిపోరాటాన్ని, జాతీయ స్వాతంత్ర్యం కోసం సాగించే ప్రతిదేశ కృషిని చైనా-ఘనా దేశాలు రెండూ బలపరుస్తాయని ఆ ప్రకటన పేర్కొన్నది.

చప్రా-వారణాసి రైల్వే ప్రమాదానికి అధికారులు బాధ్యులు కారు

రైల్వేమంత్రి రామస్వామి

న్యూఢిల్లీ, జనవరి 23

చప్రా - వారణాసి మధ్య జరిగిన రైల్వే ప్రమాదం రైల్వే డిపార్టుమెంటు అశ్రద్ధవల్ల జరిగింది కాదని, పనివారు తమ పనిని సక్రమంగా నిర్వహించారని రైల్వేశాఖ డిప్యూటీ మంత్రి శ్రీ ఎస్.వి. రామస్వామి లోక్‌సభలో అన్నారు.

రైలు పెట్టెలపైన కూర్చొని ప్రయాణం చేస్తున్న ప్రయాణీకులు చాలామంది ఈ ప్రమాదంలో మరణించారు.

ప్రయాణీకులు పెట్టెలపైకి ఎక్కకుండా చూసేందుకు రైల్వే అధికారులు ఎందుకు చర్య తీసుకోలేదని సభ్యులు అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానం చెప్తూ రైల్వే ఎడిషనల్ సేఫ్టీ కమీషనరు ఈ విషయంగురించి దర్యాప్తు జరిపారని, ప్రయాణీకులు అవలంబించిన దుందుడుకువిధానం అవలంబించటంవల్ల ఈ ప్రమాదం జరిగిందని, వద్దని చెప్పినా 1890, భారతీయ రైల్వే చట్టాన్ని ధిక్కరించి వారు పెట్టెలపై భాగంపై కూర్చున్నారని ఆయన అన్నారు.

ప్రత్యామ్నాయ తీర్మానాల ప్రతిపాదనకు నోటీసు

న్యూఢిల్లీ జనవరి 23

ప్రధాన మంత్రి కొలంబో ప్రతిపాదనలు, వివరణలమీద తీర్మానం ప్రతిపాదించిన తరువాత లోక్‌సభలో చర్చ ప్రారంభమయింది.

ఇంతకుముందు రెండు ప్రత్యామ్నాయ తీర్మానాలకు నోటీసు ఇవ్వబడింది. ప్రతిపాదనలను వ్యతిరేకిస్తూ సోషలిస్టు గ్రూపుకు సంబంధించిన ఒకటి. శ్రీ ఇందులాల్ యాగ్నిక్, శ్రీ త్రిదిబ్ కుమార్ చౌధరి తదితరులకు సంబంధించినది రెండవది.

శ్రీ ఇందులాల్ యాగ్నిక్ (పక్ష) తమ తీర్మానాన్ని ప్రతిపాదించలేదు. కాని, శ్రీ రామ్‌సేవక్ యాదవ్ (సోష) తన తీర్మానాన్ని ప్రతిపాదించారు.

వ్యవసాయ ఆర్థిక సహాయకార్పొరేషన్ బిల్లుపై విమర్శ

న్యూఢిల్లీ, జనవరి 22

వ్యవసాయదారులకు ఆర్థిక సహాయం అందజేయడానికి కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ ఆర్థిక కార్పొరేషను దానిని ఏర్పాటు చేసే నిమిత్తం ప్రవేశపెట్టబడిన బిల్లుకు వ్యతిరేకంగా నేడు పార్లమెంటులో గట్టి వ్యతిరేకత వ్యక్తమయ్యింది.

ప్రతిపక్షసభ్యులు తమ విమర్శలో ముఖ్యంగా ఈ బిల్లు గ్రామసీమల్లోవున్న ఆర్థిక వెనుకబాటుతనాన్ని, రైతుల ఋణభారాన్ని ఏ రకంగానూ తొలగించలేదు అని అన్నారు.

కాంగ్రెస్ సభ్యులుకూడా ఈబిల్లు ఎడల తమ అసంతృప్తిని వెల్లడించారు. కార్పొరేషన్ ఏర్పాటువల్ల నిజంగా ఉపకరించిందంటే పెద్ద భూస్వాములే లాభం పొందుతారన్నారు.

కమ్యూనిస్టు పక్షసభ్యుడు ప్రభాత్ కార్ మాట్లాడుతూ, అసలు ఈబిల్లు పేదలు చిన్నతరగతి రైతులకు ఏరకంగానూ సహాయపడటం లేదని విమర్శించారు.



"మనం పశ్చిమదేశాలతో అసందిగ్ధంగా మిత్రత్వం ఏర్పాటు చేసుకోవాలి." —రాజాజీ

"నిరాయుధీకరణకు పరిష్కారం అణురహిత మండలాల స్థాపనే"

భారత తటస్థ విధానాన్ని ప్రశంసిస్తూ రపాకీ ఉద్ఘాటన

న్యూఢిల్లీ, జనవరి 22

నిరాయుధీకరణ సమస్యను పరిష్కరించేందుకు ప్రపంచంలో అణ్వాయుధ రహిత మండలాలను ఏర్పరచాలని పోలెండు విదేశాంగమంత్రి రపాకీ నేడు ఉద్బోధించారు.

ప్రపంచ వ్యవహారాల భారతీయ కౌన్సిల్‌లో ఉపన్యసిస్తూ 'రపాకీ పథకం' కర్త అయిన రపాకీ ఇంకా ఇలా అన్నారు.

అణ్వాయుధాలు నిర్మించని ప్రాంతంలో అణురహిత మండలాలను నిర్మించాలనే అభిప్రాయంతో పోలెండు ఏకీభవించదు. అణ్వాయుధాలు ఉన్నచోట, ఉండేచోట కూడా అటువంటి మండలాలను ఏర్పరచాలి.

అణు పరీక్షలను నిలుపుచేయడమే ఇప్పుడున్న ముఖ్యకర్తవ్యం. 1963 జనవరి 1 తరువాత ఏదేశమైనా అణు పరీక్షలు జరిపితే ప్రపంచప్రజాభిప్రాయాన్ని సవాలుచేసినట్లుగా గమనించాలి.

అంతర్జాతీయ వివాదాలు శాంతియుత సంభాషణల ద్వారానూ, సహేతుకంగా సమాధాన పడటంద్వారానూ ఆ దేశాల ముఖ్యప్రయోజనాలకనుగుణ్యంగా పరిష్కారమవ్వాలి.

"దేశాల భౌగోళిక ప్రతిపత్తిని గుర్తించటంద్వారానే ప్రపంచంలో శాశ్వత శాంతిని స్థాపించగలం" అని రపాకీ ఉద్ఘాటించారు.

గత యుద్ధంలో అనేక బాధలనుభవించిన పోలెండుకు వివిధ సాంఘిక, ఆర్థిక విధానాలలో వున్న దేశాల మధ్య శాంతియుత పోటీద్వారానూ, శాస్త్రీయ, సాంస్కృతిక రంగాలలో సహకారం ద్వారానూ పరిష్కరింపబడాలనే విధానంలో విశ్వాసముంది.

భారతదేశ తటస్థ విధానాన్ని రపాకీ శ్లాఘించారు "అనేక ముఖ్యమైన ప్రపంచ సమస్యలమీద భారతదేశం తీసుకొన్న విధానం ఆ సమస్యలను పరిష్కరించటంలో ఎంతగానో తోడ్పడింది"

అనేక అంతర్జాతీయ సమస్యలమీద పోలెండు, భారతదేశాలు ఒకే అభిప్రాయం కలిగి యున్నవని భవిష్యత్‌లో కూడ ఈ సహకారం కొనసాగగలదని తాను ఆశిస్తున్నట్లు రపాకీ వ్యక్తపరిచారు.

"శాంతియుత సహజీవనానికై సాగించే పోరాటం అవిభాజ్యమైనది. అది విస్తృతమైన పోరాటం. నిరాయుధీకరణ, రాజకీయ, ఆర్థికరంగాలలో సాగుతూంది. ఒకరంగంలో వేసే ప్రతి ఒక్క ముందడుగు రెండవరంగంలో పురోగమనానికి దోహదం చేస్తుంది. ప్రతి వెనకడుగు మరింత వెనుకకే"

ప్రత్యక్ష తనిఖీ కేంద్రాలను రష్యా అనుమతించటాన్నిగూర్చి ప్రస్తావిస్తూ రపాకీ ఈ విధంగా అన్నారు.

"కొన్ని ప్రకటనలను పరిశీలిస్తూంటే ప్రత్యక్ష తనిఖీ కేంద్ర సూత్రాలలాంటి సాంకేతిక సమస్యలను గురించి అమెరికా అంతగా పట్టించుకోలేదు. కాని, అణు పరీక్షలు నిలుపుచేయటానికి సంబంధించిన ఒప్పందానికి సోవియట్ యూనియన్ ఒప్పుకున్న పక్షంలో తనిఖీ కేంద్రసంఖ్య పెంచమని అమెరికా కొన్ని ప్రతిపాదనలను అదనంగా పెట్టుతూంది."

"అసలు సమస్య ఏమిటి? అణుపరీక్షల నిషేధానికి సంబంధించని ప్రయోజనాల కొరకు తనిఖీని కోరుతున్నారా? లేక అటువంటి నిషేధాన్ని కోరుతున్నారా?"

(మిగతా 2 వ పేజీలో)

అణ్వస్త్రపరీక్షల నిషేధంపై బ్రిటన్, అమెరికా, రష్యాచర్చలు

వాషింగ్టన్, జనవరి 22

అమెరికా, బ్రిటిష్, సోవియట్ ప్రతినిధులు నేడిక్కడ సమావేశమై, అణ్వాయుధ పరీక్షల నిషేధపు ఒడంబడికను గురించి సంప్రతింపులు జరిపారు.

పదిహేడు దేశాల నిరాయుధీకరణ సమావేశం జెనీవాలో వచ్చే మాసం తిరిగి ప్రారంభమవుతుంది ఈలోగా, అణ్వాయుధ పరీక్షల నిషేధం విషయమై చర్చలు జరపాలని అమెరికా అధ్యక్షుడు కెన్నెడీకి, సోవియట్ ప్రధాని క్రుశ్చేవ్‌కీ కుదిరిన ఒప్పందాన్ని అనుసరించి నేటి సంప్రతింపులు ప్రారంభమయాయి.

ఈ సంప్రతింపులలో పాల్గొంటున్న బ్రిటిష్ ప్రతినిధి వర్గానికి సర్ డేవిడ్ ఆరమ్స్బి గోర్, అమెరికా ప్రతినిధివర్గానికి విలియమ్ ఫాస్టర్, సోవియట్ ప్రతినిధి వర్గానికి నికొలై ఫెదరెన్‌కో నాయకత్వం వహిస్తున్నారు.

నుక్రుమాపై హత్యాయత్నం చేసిన వారిపై పరోక్షంగా విచారించడానికి ఘనాలో ఏర్పాట్లు జరుగుతున్నాయి.

రాష్ట్రాలలో లోటుబడ్జెట్లు ప్రవేశపెట్టరాదని కేంద్రం ఆదేశం

రాజ్యసభలో ఉపమంత్రి శ్రీ పట్టాభిరామన్ వెల్లడి

న్యూఢిల్లీ, జనవరి 22

1963-64 సంవత్సరం బడ్జెటును లోటుబడ్జెట్టుగా ఉండకుండా, ఆదాయ వ్యయాలు సమతూకంగా వుండేట్లు చూడవలసిందిగా, రాష్ట్రాలకు కేంద్రం ఆదేశమిచ్చినట్లు, ప్రణాళికా ఉపమంత్రి శ్రీ సి ఆర్ పట్టాభిరామన్ నేడు రాజ్యసభలో శ్రీ కె సంతానం ప్రశ్నకు సమాధానం చెప్పారు

పొదుపుఉద్యమద్వారా పంజాబ్‌లో వలె తతిమ్మా రాష్ట్రాల్లోకూడా మంత్రివర్గాలు కుదించబడుతాయా అని కొంతమంది సభ్యులు ప్రశ్నించారు. అప్పుడు ప్రధాని జోక్యం చేసుకొని "కుదించబడవు" అన్నారు. మంత్రులకు చాలినంత పనివుంటే, వారు మంత్రివర్గంలో ఉండాలి, చాలినంత పనిలేకపోతే వారు విరమించవచ్చునని శ్రీ నెహ్రూ అన్నారు.

భవన నిర్మాణ పథకాల్లో కోత

మూడవ ప్రణాళికా కాలంలో నిర్మాణాలను వాయిదా వేయడంవలన, ఎంత సొమ్ము మిగులుతుందన్న ప్రశ్నకు శ్రీ పట్టాభిరామన్ సమాధానం చెబుతూ చెప్పుకోతగినంత సొమ్ము మిగులుతుంది కాని, అదెంత మొత్తం వుంటుందో ఖచ్చితంగా చెప్పాలంటే కష్టమన్నారు.

అత్యంతావసరం కాని భవన నిర్మాణ కార్యక్రమాలను నెమ్మదిగా సాగించేటందుకూ, 1963-64 నివాస భవనాలూ, ఇంకా కొన్ని భవన నిర్మాణాలకు ప్రణాళికా పెట్టుబడి తగ్గించడానికీ నిర్ణయమైంది. కాని, రక్షణకు పరోక్షంగాగాని, ప్రత్యక్షంగాగాని సంబంధించిన నిర్మాణ కార్యక్రమాలను ఉధృతం చేయవలసి రావచ్చు.

దేశ రక్షణ ఉత్పత్తి తర్వాత ప్రాధాన్యమివ్వబడే పథకాలు, పారిశ్రామిక కార్మికులకు గృహ నిర్మాణమని ఆయన చెప్పారు. పారిశ్రామిక కార్మిక గృహ పథకాలకు సంబంధించిన వివరాలను గురించి కేంద్రం రాష్ట్రాలతో సంప్రతింపులు సాగిస్తోంది.

కోటీశ్వరులూ, మాజీ సంస్థానాధిపతులూ పెద్ద పెద్ద భవనాలను ప్రభుత్వం ఎందుకు ఉపయోగించుకోకూడదని శ్రీ భూపేష్‌గుప్త ప్రశ్నించారు.

శ్రీ నెహ్రూ. గౌరవ సభ్యుడు అటువంటి భవనాలనుగురించి వివరాలందజేస్తే, ప్రభుత్వం వాటిని పరిశీలిస్తుంది.

పశ్చిమబెర్లిన్ విషయమై కృశ్చేవ్ హామీ

బెర్లిన్, జనవరి 22

పశ్చిమబెర్లిన్‌ని స్వాధీనం చేసుకునే ఉద్దేశం సోవియట్‌కి ఏంతమాత్రమూలేదని ప్రధాని కృశ్చేవ్ నేడు వాగ్దానం చేశారు. క్యూబాపై దండయాత్ర చేయబోము అని కెన్నెడీ చేసిన వాగ్దానాన్ని తాను ఎలా స్వీకరించారో, తన ఈ వాగ్దానాన్ని కెన్నెడీ కూడా అలాగే స్వీకరించాలని ఆయన కెన్నెడీని కోరారు.

పశ్చిమబెర్లిన్‌లోని క్రైస్తవ మత సంబంధమైన ఒక అకాడెమీ అధ్యక్షుడు డాక్టర్ ముల్లర్ గానోఫ్, అక్కడి సుప్రసిద్ధ లూధరన్ మతతత్వవేత్త ప్రొఫెసర్ హెల్మత్ గోల్విట్జర్ మొదలయిన కొంతమంది పశ్చిమజర్మనీ వారితో సంభాషణల సందర్భంలో, కృశ్చేవ్ ఈ వాగ్దానం చేశారు. ఈ సంభాషణలను గురించి అభిజ్ఞ వర్గాలవారు కొంత తెలియజేశారు.

"పశ్చిమ బెర్లిన్ కోసం యుద్ధం చేయడం అర్థంలేని పనీ, [illegible] అవివేకమూ అవుతుంది. ఇరవై లక్షల జనాభాగల పశ్చిమబెర్లిన్‌ని కబళించే ఉద్దేశం మాకేమీ లేదని నేను మీకు మాట ఇస్తున్నాను.

"ఐరాస జెండాకింద రక్షణ సేనలను ఉంచుకోవడం ఒక్కటే పశ్చిమబెర్లిన్‌కి ఉత్తమ రక్షణ. మాకు సంబంధించినంతవరకు, పశ్చిమ బెర్లిన్ అంతరంగిక వ్యవహారాల్లో మేము జోక్యం కలిగించుకోము అని వాగ్దానం చేస్తున్నాము.

"క్యూబాపై ఎలాంటిదండయాత్రనూ తలపెట్టబోము అని అధ్యక్షుడు కెన్నెడీ ఇచ్చిన హామీపట్ల మేము విశ్వాసం చూపిన విధంగానే, మా వాగ్దానం పట్ల కూడా విశ్వాసం కనబరచాలి" అని కృశ్చేవ్ అన్నారు.

మీకు ప్రియతమమైన
వాటి రక్షణకోసం
ఇతోధికముగా
పొదుపు చేయండి

బోనస్‌పై సుప్రీం కోర్టు తీర్పు

ప్రభుత్వ పరిశీలన

న్యూఢిల్లీ, జనవరి 22

కొన్ని తరహాల ఉత్పత్తి బోనసులను "మూలవేతనాలుగా" పరిగణించరాదని ఇటీవల సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పులోగల అంశాలను ప్రభుత్వం పరిశీలిస్తోంది.

రాజ్యసభలో కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ పి. కె. కుమారన్ వేసిన ప్రశ్నకు కార్మిక ఉపమంత్రి శ్రీ పట్టాభిరామన్ సమాధానం చెబుతూ, ఇంతకుముందు ఉత్పత్తి మూల వేతనంలో భాగంగా పరిగణింపబడిందనీ, ఆ ప్రకారమే ప్రావిడెంటు ఫండు కూడా మినహాయించడం జరిగేదనీ అన్నారు.

భారతదేశ సందర్శనకై సిహనూక్ ఢిల్లీకి రాక

నోంపెన్, జనవరి 23

భారతదేశ అధికార సందర్శనకు కాంబోడియా రాకుమారుడు సిహనూక్ నేడు ఢిల్లీ బయలుదేరారు.

రక్షణా నిబంధనలక్రింద అరెస్టులు: హోం మంత్రి సమర్థన

న్యూఢిల్లీ, జనవరి 23

భారత రక్షణచట్టం అధికారాలను ప్రభుత్వం అత్యంత జాగ్రత్తతో ఉపయోగిస్తున్నదని కేంద్ర హోంమంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి లోక్‌సభలో ప్రకటించారు.

ఈ చట్టంక్రింద అరెస్టు చేయబడ్డవారిలో ఒక కాంగ్రెస్‌వాది కూడా ఉన్నాడన్నారు.

ఈ చట్టంక్రింద ఏ కాంగ్రెస్ సభ్యుడయినా అరెస్టు చేయబడ్డారా? అని నరసింహారెడ్డి అడిగిన ప్రశ్నకు సమాధానం చెబుతూ పై విషయాన్ని వెల్లడించారు. భారతరక్షణచట్టం 30వ నిబంధనప్రకారం వివిధ రాష్ట్రాలలో 749 మంది అరెస్టు చేయబడ్డారని అంతకుముందు అడిగిన మరో ప్రశ్నకు సమాధానంగా హోంశాఖ డిప్యూటీ మంత్రిణి శ్రీమతి చంద్రశేఖర్ చెప్పారు.

ఈ సమస్యపై అనేక అనుబంధ ప్రశ్నలు వచ్చాయి.

అరెస్టయినవారిలో ఎక్కువమంది కమ్యూనిస్టుపార్టీవారని మంత్రి అన్నారు. ఇతర పార్టీలకు చెందినవారు కొద్దిమందని, ఏ పార్టీకి చెందనివారు కొంతమంది ఉన్నారన్నారు. సాంఘిక వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొన్నందుకు 60 మందిపైన చర్య తీసుకోబడింది అన్నారు.

గూఢచారి కార్యకలాపాలు సాగించినందుకు కొంతమంది అరెస్టు చేయబడ్డారు. వారి సంఖ్య స్వల్పం.

కేసులను పునఃపరిశీలించుతారా అని కమ్యూనిస్టు సభ్యురాలు రేణూ చక్రవర్తి ప్రశ్నకు సమాధానం చెబుతూ పునఃపరిశీలనవల్ల మద్రాసులో 51, గుజరాత్‌లో 32, పంజాబులో 21 మంది వదిలివేయబడ్డారని మంత్రి తెలియజేశారు.

తొందరపాటువల్ల అరెస్టు చేసి, ఒత్తిడివల్ల కొంతమందిని వదిలివేయవలసి వచ్చిందా అని నాథ్‌పాయ్ ప్రశ్నించారు.

అందుకు మంత్రి సమాధానం చెబుతూ అరెస్టుచేసిన వ్యక్తిని న్యాయస్థానాలలోగాని, వెంటనేగాని వదిలే అధికారం ప్రభుత్వాని కున్నదన్నారు

కొన్ని జిల్లా మేజిస్ట్రేట్లు తమ వ్యక్తిగత ద్వేషాలతో కొంతమందిని అరెస్టు చేస్తున్నట్లు తనకు తెలియదని మంత్రి మరో ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

విశాలాంధ్ర

అణ్వస్త్ర నిషేధం

రష్యా, అమెరికా, బ్రిటన్ దేశాల ప్రతినిధులు వాషింగ్టన్‌లో అణ్వస్త్ర నిషేధంపై తిరిగి చర్చలు ప్రారంభించాయి.

సంవత్సరాలుగా ఏటూ పరిష్కారంకాకుండా సాగుతున్న ఈ చర్చలలో నేడు ఆశాజనకమైన ఒక కొత్తపరిణామం ఏర్పడ్డది

రష్యా భూభాగంపై అణ్వస్త్ర పరీక్షల తనిఖీకి సుముఖంగాలేని సోవియటు ప్రభుత్వం తన వైఖరిని మార్చుకుని, ఏటా రెండు లేక మూడు తనిఖీలు జరగటానికి అంగీకరించింది.

ఈ ముఖ్యమైన విషయాన్ని సోవియట్ ప్రధాని కృశ్చేవ్, అమెరికా అధ్యక్షుడు కెన్నెడీకి వ్రాసిన లేఖలో తెలియజేశారు.

అణ్వస్త్ర నిషేధ సమస్య సంతృప్తికరంగా పరిష్కారం కావాలనే సోవియట్ చిత్తశుద్ధికి ఇది మరొక తార్కాణం

శాంతి స్థాపనాకృషిలో జరిగే చర్చలలో పట్టు విడుపులను ప్రదర్శించాలనే సోవియట్ దృష్టికి ఇది చిహ్నం.

అణ్వస్త్ర తనిఖీకై కొన్ని అంతర్జాతీయ కేంద్రాలుంటే సరిపోతాయనీ, ప్రతి దేశంలోను తనిఖీ కేంద్రాలుండ నక్కరలేదనీ సోవియట్ మొదటినుండి తెలియజేస్తున్నది. ప్రస్తుతమున్న సాంకేతిక పరికరాలస్థాయి దృష్ట్యా అట్టి తనిఖీ అనవసరమని సోవియట్ ఉద్దేశం. అందుకనే ఇండియావంటి తటస్థ దేశాల ప్రతినిధులు కూడా లోగడ జెనీవా చర్చల సందర్భంలో ఈవాదనను బలపరచారు

ఈ వాదనను మొదట్లో నిరాకరించిన అమెరికా ప్రభుత్వం సైతం, కొన్ని సాంకేతిక పరిశోధనలు జరిగిన పిమ్మట, తన మొదటి అభిప్రాయాన్ని కొంతమార్చుకుంది

ఐనా రష్యాలో తనిఖీ కేంద్రాలుండాలనే వాదనమాత్రం విడనాడలేదు.

తనిఖీ కేంద్రాల పేరుతో అమెరికన్ గూఢచారులు రష్యన్ భూభాగంలోకి ప్రవేశించే ప్రమాదమున్నదనే కారణంతోనే రష్యా మొదటి నుండీ ఆ ప్రతిపాదనను వ్యతిరేకిస్తూ వచ్చింది.

ఏది ఏమైనా, తనిఖీ కేంద్రాల సమస్య, మొత్తం అణ్వస్త్ర నిషేధ సమస్యా పరిష్కారానికి పెద్ద ప్రతిబంధకంగా తయారైంది

కనుకనే ఈ ప్రతిబంధకాన్ని తొలగించే ఉద్దేశంతో కృశ్చేవ్, రెండు మూడు తనిఖీలకు అంగీకరించారు

కెన్నెడీకి వ్రాసిన లేఖలో సోవియటు ప్రధాని కృశ్చేవ్ ఇలా తెలియజేశారు:

"తనిఖీ కేంద్రాలు అక్కరలేదని మా అభిప్రాయం ఇప్పటికీ, అదే మా అభిప్రాయం అయినా ఏటా రెండు మూడు దఫాలు రష్యా భూభాగంపై తనిఖీ జరగటానికి మేము అంగీకరిస్తున్నాము ఒప్పందం కుదుర్చుకునేందుకు ఆటంకంగా ఉన్న మిగతా విభేదాలు తొలగించాలనే ఉద్దేశంతోనే మేము తనిఖీకి అంగీకరిస్తున్నాము" అని కృశ్చేవ్ అన్నారు

కెన్నెడీకి వ్రాసిన మొదటిలేఖలో కృశ్చేవ్ ఇలా తెలియజేశారు.

"క్యూబాపై ఉద్రిక్తత తగింది కనుక అణ్వస్త్ర నిషేధంపై పూర్తి ఒప్పందంకుదుర్చుకోటానికిఇప్పుడు మార్గం స్పష్టంగానూ, సూటిగానూ ఉంది"

శాంతి స్థాపనపట్ల సోవియట్ ప్రభుత్వ చిత్తశుద్ధి, నిజాయితీ, క్యూబా ఉదంతంపై లోగడ వెల్లడైనట్లే, ఇప్పుడు తనిఖీలకి ఒప్పుకోవటంలోకూడా మరొకసారి వెల్లడైంది.

కృశ్చేవ్ వైఖరికి అమెరికన్ వర్గాలు సంతృప్తి వెలిబుచ్చాయి

ఐతే, రెండు లేక మూడు తనిఖీలకు అంగీకరిస్తేచాలదనీ, ఎనిమిది లేక పది తనిఖీలకు అంగీకరించాలనీ అమెరికను తిరిగి బేరమాడ దలచుకున్నట్లు తెలుస్తున్నది

ఇదే వైఖరిని అమెరికన్లు ప్రదర్శించదలచుకుంటే అది పూర్తిగా అనుచితం.

సోవియటు ప్రదర్శించిన వెనుకబాటు వైఖరిని బలహీనతగా అర్థంచేసుకొని, మరింత గట్టిగా బేరంచేస్తే ఇంకెక్కువ తమమాట నెగ్గుతుందని అమెరికా అనుకుంటే అది సంకుచిత ధోరణికి మాత్రమే తార్కాణ మవుతుంది.

రెండులేక మూడు తనిఖీల కంటే ఎక్కువ తనిఖీలకు ఏ పరిస్థితిలోనూ రష్యా అంగీకరించదని సోవియట్ విదేశాంగమంత్రి గ్రోమికో స్పష్టంచేశారు

అణ్వస్త్ర నిషేధచర్చలు జయప్రదం కావాలంటే, ఇంతకాలం ఈ చర్చలలో పాల్గొనకుండా ప్రతిష్టంభన కలిగిస్తున్న ఫ్రాన్సు కూడా చర్చలలో పాల్గొనడం అవసరం అలా కాక అమెరికా,బ్రిటన్,రష్యాలు మాత్రమే ఒక ఒప్పందానికి వచ్చి, ఫ్రాన్సు తనకు తానై అణ్వస్త్ర బలగాన్ని పెంచుకుంటూపోతే ప్రయోజనమేముంది? అది కూడా అరికట్టాలి.

అణ్వస్త్ర నిషేధ సమస్య, సార్వత్రిక నిరాయుధీకరణకు కీలకాంశం. ఈ సమస్య పరిష్కారం సుస్థిర శాంతిస్థాపనకు అత్యావశ్యకం కనుక మూడు అగ్రరాజ్యాలమధ్య నేడు ప్రారంభం కానున్న చర్చలు, వెనుకటి వలెగాక, సత్ఫలితాలకు తోవ తీయువలెనని ప్రపంచమంతా ఎదురుచూస్తోంది.

ప్యాకేజి పథకాల ఫలితాలు సంతృప్తికరం

డాక్టర్ రామ్‌సుభాగ్‌సింగ్ వివరణ

న్యూఢిల్లీ, జనవరి 22

ప్యాకేజి పథకాలు అమలు జరపటంవల ఉత్పత్తి పెరుగుదల సంతృప్తికరంగా ఉన్నదని కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి డాక్టరు రామ్‌సుభాగ్‌సింగ్ నేడులోక్‌సభలో ప్రకటించారు.

ఇదివరకు ఉత్పత్తి తక్కువగా ఉన్న జిల్లాలలో నూటికి 21 వంతులు ఉత్పత్తి పెరిగింది. ఇంకా కొన్నిచోట్ల అంతకంటే ఎక్కువకూడా ఉత్పత్తి పెరిగిందని అన్నారు.

ఈఎతెగులువల్ల ఆంధ్రప్రదేశ్‌లోని డెల్టా ప్రాంతంలో నూటికి 50 వంతులు పంట తగ్గిపోయిందన్న సంగతి ప్రభుత్వ దృష్టికి వచ్చిందా అని ఆచార్యరంగా అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానం చెప్తూ ఈ తెగులు గాకుండా అధిక వర్షాలవల్ల పంట దెబ్బ తిన్నదని ఆయన అన్నారు.

శాంతిచర్యలపట్ల ఐ.రా.స. సభ్యదేశాల విధులు

భారతదేశ వైఖరి

న్యూఢిల్లీ, జనవరి 22

శాంతిని కాపాడే చర్యలకు ఆర్థిక సహాయం చేయ సమస్యపట్ల ఐ.రా.స సభ్యదేశాల విధులగురించి అంతర్జాతీయ కోర్టు అభిప్రాయాన్ని ఆమోదించాలని భారతదేశం వోటు చేస్తుందని, విదేశ వ్యవహారాల స్టేట్ మంత్రి శ్రీమతి లక్ష్మీమీనన్ నేడు రాజ్యసభలో చెప్పారు.

ఈ సమస్యను అంతర్జాతీయ కోర్టుకు పంపాలన్న ప్రతిపాదనకు భారతదేశ ప్రతినిధివర్గం ఇంతకుముందు సుముఖంగా లేదని ఆమె చెప్పారు

రోడ్డు ప్రయాణంలో భద్రతకై ఒక సంఘాన్ని ఏర్పరచాలని రవాణా మంత్రిత్వశాఖ నిశ్చయించింది.

మిగ్ విమానాల ఫ్యాక్టరీ

ఇంకా స్థల నిర్ణయం జరగలేదని మంత్రి ప్రకటన

న్యూఢిల్లీ, జనవరి 22

ఒరిస్సా, మహారాష్ట్ర రాష్ట్రాల్లో మిగ్ విమానాల ఉత్పత్తి ఫ్యాక్టరీలను నెలకొల్పే సమస్య, ఇంకనూ ఆయా రాష్ట్రప్రభుత్వాల పరిశీలనలో ఉన్నదని రక్షణఉత్పత్తిమంత్రిశ్రీ కె రఘురామయ్య నేడు రాజ్యసభలో ఒక లిఖిత పూర్వక సమాధానంలో చెప్పారు.

ఆర్డినెన్సు ఫ్యాక్టరీల ఉత్పత్తి అధికం కావడంకోసం, పరికరాల సరఫరాకై కొన్ని పారిశ్రామికసంస్థలకు కూడా ఆర్డర్లివ్వబడ్డాయని శ్రీ రఘురామయ్య చెప్పారు.

అన్ని ఆర్డినెన్సు ఫ్యాక్టరీలు ఇప్పుడు అనేక షిఫ్టుల్లో(షిఫ్ట్సు)పనిచేస్తున్నాయి. అందుకవసరమైన మనుష్యులను రిక్రూట్ చేయడం జరిగిందని ఆయనన్నారు. అధికావసరాలదృష్ట్యా, ప్రత్యేక వస్తువుల తయారీకై అనేక కొత్త ఫ్యాక్టరీలకు పథకాలు తయారు చేయబడుతున్నాయన్నారు.

టిబెట్టు విముక్తి జరిగితేనే చైనాతో సంప్రతింపులు జరపాలట

పార్లమెంటరీ సోషలిస్టుపార్టీ తీర్మానం

న్యూఢిల్లీ, జనవరి 22

కొలంబో ప్రతిపాదనలు భారత ప్రభుత్వం తిరస్కరించాలని, 1947 ఆగస్టు 15 తేదినాటి భారత సరిహద్దులను పునరుద్ధరించే వరకు యుద్ధ విరమణ ప్రసక్తిలేదని నేడిక్కడ సమావేశమయిన సోషలిస్టు పార్లమెంటరీపార్టీ సమావేశం తీర్మానించింది

ఈ సమావేశానికి శ్రీరామ్ సేవక్ యాదవ్ అధ్యక్షత వహించారు.

కొలంబో ప్రతిపాదనలను, వాటికిచ్చిన వివరణలను పరిశీలించిన అనంతరం ఆమోదించిన తీర్మానంలో వారిలా పేర్కొన్నారు:

చైనా సైన్యాలు టిబెట్టునుంచి వైదొలగి "టిబెట్‌కు స్వాతంత్ర్యం లభిస్తేనే చైనా - భారతదేశాల మధ్య శాంతి సాధ్యం.

సెప్టెంబరు 8 నాటి స్థావరాలకు తిరిగి వెళ్ళితే సంప్రతింపుల ప్రసక్తికూడదు.

రక్షణనిధి వసూళ్లలో ఒత్తిడి లేదని శ్రీ మొరార్జీ

న్యూఢిల్లీ, జనవరి 28

జాతీయ రక్షణనిధికి విరాళాలకు ఏమైనా ఒత్తిడి తెచ్చినట్లు తెలిసినా, ఆ విషయాన్ని ఎవరయినా ప్రభుత్వ దృష్టికి తెచ్చినా తప్పనిసరిగా ప్రభుత్వం పరిశీలిస్తుందని నేడు రాజ్యసభలో ఆర్థిక మంత్రి మొరార్జీదేశాయి హామీ ఇచ్చారు.

అధికార్లు ప్రజలపై రక్షణనిధి ఇమ్మని ఒత్తిడి తెస్తున్నారని మంత్రి దృష్టికి కొంతమంది సభ్యులు తీసుకు వచ్చారు.

విషయం పూర్తిగా తెలియనివారు ఏవో కథలు కథలుగా చెబుతున్నారని అంతమాత్రాన ఒత్తిడి ఎక్కడా జరగడం లేదని తాను చెప్పలేనన్నారు. కాని అటువంటి వాటిని ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తే తప్పక పరిశీలిస్తానని ఆయన అన్నారు.

మద్య నిషేధం ప్రవేశపెట్టేదిలేదు

పశ్చిమ బెంగాల్ ఆర్థిక మంత్రి ప్రకటన

కలకత్తా, జనవరి 22

పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం మద్య నిషేధాన్ని ప్రవేశపెట్టగలమనుకోలేదని, రాష్ట్ర ఆర్థిక మంత్రి శ్రీ శంకరదాస్ బెనర్జి నేడిక్కడ పత్రికా విలేకరులతో మాట్లాడుతూ అన్నారు.

అన్ని విషయాలు ఎలావున్నా ప్రభుత్వ నిధులు కొరతగాఉన్న ఈ అత్యవసర పరిస్థితులలో దానిని ప్రవేశ పెట్టడంవల్ల మరింత ఇబ్బంది అని ఆయన అన్నారు.

మద్యనిషేధాన్ని అమలు జరపాలనుకుని అందుకు పూనుకున్న రాష్ట్రాలు విఫలమయ్యాయి. మరింత కట్టుదిట్టం చేయబోతే అవినీతి పెరుగుతున్నది.

బలంద్వారా నైతిక పరివర్తనను ప్రజలలో తీసుకురాలేమని బెనర్జి అన్నారు.

రక్షణనిధికి సినీతారల కళాకారుల కృషి

న్యూఢిల్లీ, జనవరి 22

ఇంతవరకు ఎన్నడు ఉండనంత మంది సినిమా తారలు కళాకారులతో కూడిన ఒక బృందం రేపు జనవరి 24 వ తేదీన రక్షణనిధి వసూలు నిమిత్తం ఢిల్లీలో ప్రదర్శనలు ఇవ్వనున్నారు.

వీరి ప్రదర్శనలు, పాటలు ఫోక్ డాన్సుల రూపంలో ఉంటాయి ఈ కార్యక్రమంలో లతామంగేష్కర్, ఆషా, సంధ్యముఖర్జి, మహమ్మద్ రఫీ మొదలయినవారు పాల్గొంటారు.

రష్యాపై నీచారోపణకు మంత్రిమనూభాయ్‌షాజవాబు

న్యూఢిల్లీ, జనవరి 22

భారతదేశంనుండి దిగుమతి చేసుకుంటున్న సరకులను సోవియట్ ఇతర దేశాలకు ఎగుమతి చేస్తున్నదనీ, అందువల్ల భారతదేశ ఎగుమతి వ్యాపారానికి నష్టం కలుగుతున్నదనీ, కొన్ని రాజకీయ వర్గాలు చేసిన ఆరోపణ పూర్తిగా అసత్యమని, విదేశ వ్యాపారశాఖ మంత్రి శ్రీ మనూభాయ్ షా, నేడు రాజ్యసభలో స్పష్టం చేశారు

భారతదేశంనుండి దిగుమతిచేసుకున్న సరకులలో ఒక్క నయాపైసా విలువ గల వస్తువునయినా సోవియట్ ఇతర దేశాలకు ఎగుమతి చేయలేదని ఆయన గట్టిగా చెప్పారు.

కొన్ని రాజకీయవర్గాలవారు సోవియట్‌పై చేసిన ఈ ఆరోపణ నిజం కాదని ఆయన ఖండించారు

తూర్పు యూరప్‌లోని మూడు నాలుగు చిన్నదేశాలు, రూపాయి మారకంమీద దిగుమతి చేసుకున్న కొన్ని సరకులను ఇతర దేశాలకు మళ్ళించాయని ఆయన తెలిపారు. ఆ దేశాల ప్రభుత్వాలతో భారత ప్రభుత్వం ఈ విషయమై సంప్రతింపులు జరిపిందనీ, ఇకమీదట అలా ఇతర దేశాలకు మళ్ళించమనీ, లేదా అతి తక్కువగా మళ్ళిస్తామనీ ఆ దేశాలు వాగ్దానం చేశాయనీ కూడా ఆయన తెలిపారు

అలా మళ్లించే సందర్భంలో భారత ప్రభుత్వపు అంగీకారం పొందిన మీదటే చేస్తామని కూడా ఈ దేశాలు హామీ ఇస్తున్నారు

అమెరికాకు ఫెర్రో-మాంగనీస్ ముడి లోహాన్ని ఎగుమతి చేయడం గురించి సంప్రతించేందుకు త్వరలో ఒక ప్రతినిధివర్గాన్ని అమెరికా పంపుతున్నామని ఆయన తెలియజేశారు

1961-62 సంవత్సరానికి ఎగుమతి, దిగుమతి వర్తక కంట్రోలు సంస్థ నివేదికపై చర్చ సందర్భంలో జోక్యం కలిగించుకుంటూ శ్రీ మనూభాయ్‌షా ఈ విషయాలు తెలిపారు.

అమెరికాతో వర్తకం "ఒక మోస్తరుగా అభివృద్ధి పొందుతున్నద"ని ఆయన అన్నారు. ఆ దేశానికి ఎగుమతి ఇటీవల నాలుగయిదు కోట్ల రూపాయిల వరకు పడిపోవడం, ఒక్క ఫెర్రో - మాంగనీస్ వల్లనే అని తెలిపారు

ఎగుమతి, దిగుమతి కంట్రోలు సంస్థ కృషిని ఆయన ప్రశంసించారు. ఎగుమతి వ్యాపారంలో స్తబ్దతను తొలగించేందుకు గతకొద్ది మాసాల్లోనూ ప్రభుత్వం కృషి చేసిందనీ, 15 - 21 కోట్ల రూపాయల మేరకు ఎగుమతులు పెరిగాయనీ, ఆయన తెలిపారు

ఈ నివేదికపై చర్చను ప్రారంభిస్తూ శ్రీ ఏ డి. మణి, అమెరికా, పశ్చిమ యూరప్ దేశాలతో ముఖ్యంగా బ్రిటనుతో వర్తకం మనకు నష్టదాయకంగా ఉన్నదన్నారు. ఈ దేశాలకు ఎగుమతులను పెంచడానికి ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలన్నారు.

కమ్యూనిస్టు నాయకుడు శ్రీ భూపేష్ గుప్త మాట్లాడుతూ, విదేశాలతో వ్యాపారం బహుముఖంగా జరగాలన్నారు.

ప్రభుత్వ వర్తక కార్పొరేషన్, ఈ వ్యాపారంలో ప్రధానపాత్రను నిర్వహించాలన్నారు.

పోలెండు-భారత దేశాల సహకారం

మరింత అభివృద్ధికి దోహదం చేయగలదని రపాకీ

న్యూఢిల్లీ, జనవరి 22

పోలెండు, భారత దేశాలమధ్య సహకారం ఆ రెండుదేశాల ప్రయోజనాలకేగాక, శాంతి ప్రయోజనాలకు కూడ ఎంతగానో తోడ్పడిందని, పోలెండు విదేశాంగమంత్రి రపాకీ అన్నారు.

రపాకీ గౌరవార్థం శ్రీమతి లక్ష్మీమీనన్ గతరాత్రి యిచ్చిన విందులో రపాకీ ఉపన్యసిస్తూ ఇంకా ఇలా అన్నారు.

భారత, పోలెండు దేశాల ఆర్థిక, శాస్త్రీయ, సాంస్కృతిక సంబంధాలు చాల ఫలప్రదమయినవని, మరింత అభివృద్ధికి ఈ రెండుదేశాలు కలిసి పనిచేయగలవని రపాకీ తన ఆశాభావాన్ని వ్యక్తపరచారు.

శ్రీమతి లక్ష్మీమీనన్ మాట్లాడుతూ, భారతదేశం తటస్థ దేశంగానే ఉండగలదని అన్నారు. శాంతియుత సహజీవనంలోను, సుఖశాంతులతో మానవజాతి జీవించాలంటే శాంతి విధానం ఒక్కటే మార్గమనే విశ్వాసంలోను భారతదేశానికి పరిపూర్ణ విశ్వాసముందని శ్రీమతి మీనన్ ఉద్ఘాటించారు.

ప్రజలనుండి బలవంతంగా బంగారం తీసుకునేదిలేదు

రాజ్యసభలో శ్రీ మొరార్జీ వివరణ

న్యూఢిల్లీ, జనవరి 28

ప్రజల నుండి బలవంతంగా బంగారాన్ని తీసుకోవాలని ప్రభుత్వం ఉద్దేశించలేదని రాజ్యసభలో ఆర్థిక మంత్రి శ్రీ మొరార్జీ దేశాయి చెప్పారు

బంగారపు బాండ్ల పథకానికి ప్రజలు తగిన ఉత్సాహం చూపని దృష్ట్యా, దేశంలో దాచబడిన బంగారాన్ని బయటకుతీసుకొచ్చే ఇతరచర్యలను ప్రభుత్వం తీసుకోంటుందా అని శ్రీ ఖోబ్రగడే ప్రశ్నించారు.

బంగారాన్ని దాచటం అనే నిరుపయోగం నుండి ప్రజలను మళ్ళించే చర్యలలో బంగారం బాండ్ల పథకం ఒకటని శ్రీ మొరార్జీ అన్నారు అందుచేత బంగారం బాండ్ల ఎడల ప్రజల ఉత్సాహాన్ని వేరుచేసి నిర్ణయించలేం.

దేశంలో వ్యక్తిగతంగా నిల్వచేయబడ్డ బంగారం ఎంతో అధికారపూర్వకమైన అంచనా ఏమీలేదని శ్రీ భూపేష్‌గుప్త ప్రశ్నకు శ్రీ మొరార్జీ సమాధానం చెప్పారు.

మద్యపాన నిషేధం కొనసాగింపు

లోక్‌సభలో శ్రీ లాల్ బహదూర్‌శాస్త్రి ప్రకటన

న్యూఢిల్లీ, జనవరి 28

మద్యనిషేధ విధానాన్ని విడనాడకూడదని ఇటీవల జరిగిన ముఖ్యమంత్రుల సమావేశం అంగీకరించిందని నేడు దేశ వ్యవహారాల మంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి లోక్‌సభలో చెప్పారు.

అవినీతికి, ప్రజలను బాధలకు గురిచేసేటందుకు దారితీయని విధంగా మద్యపాన నిషేధ కార్యక్రమాన్ని అమలు చేయాలని ముఖ్యమంత్రులు నొక్కి చెప్పారు. "బాగా అమలు జరగడానికి మేము మార్గాలను ఆలోచిస్తున్నాం." అన్నారు శ్రీ శాస్త్రి

శ్రీ యస్ ద్వివేదికి శ్రీ శాస్త్రి సమాధానం చెబుతూ, అత్యవసర పరిస్థితివున్న కాలంలో మద్యపాన నిషేధాన్ని విస్తరింప చేయకూడదని ముఖ్యమంత్రుల సమావేశం అభిప్రాయ పడిందన్నారు.

ఇంకా కొన్ని ప్రశ్నలకు ఆయన సమాధానమిస్తూ, మద్యపాన నిషేధం వలన సంవత్సరానికి వచ్చే ఆదాయ నష్టం, ప్లానింగు కమిషను ప్రకారం ఏటా రు 30 కోట్లనుండి రు 40 కోట్లుంటుందన్నారు రు. 200 కోట్లనుండి 8 వందల కోట్లవరకూ నష్టం ఉంటుందని కొన్ని పత్రికలు చెప్పేది చాల అతిశయోక్తి అన్నారు.

రాజమండ్రి పేపరు మిల్లు పరిస్థితులు

నష్టాలు తొలగించుటకు యూనియన్ సూచనలు

రాజమండ్రి, జనవరి 20

పబ్లిక్ అకౌంట్సు కమిటీవారు జనవరి 19 న రాజమండ్రి విచ్చేసిన సందర్భంలో రాజమండ్రి పేపరు మిల్లు వర్కర్సు యూనియన్ తరఫున యూనియన్ అధ్యక్షులు శ్రీ చిట్టూరి ప్రభాకర చౌదరి ఈ క్రింది విషయాలను కమిటీ వారి దృష్టికి తెచ్చారు

పేపరు మిల్లులో నిపుణులకు ఇవ్వవలసిన బకాయీలు ఇంతవరకూ ఇవ్వలేదు

మిల్లులో నష్టం రావడానికి ఈ క్రింది భోగట్టా కూడా ఇచ్చారు.

8 సం॥ నుండి యాభై వేల రూపాయల విలువగల కాస్టిక్ సోడా వాపొరేవరణానికి వదిలిపెట్టబడి నిరుపయోగమైంది లక్షా ఇరవై వేల రూపాయలకు కొన్న మెకీన్ బాయిలర్ నిరుపయోగంగా పడివుంది పెద్ద లేకుమిషన్ వుండగా కొంత సామగ్రి బాగుచేతకు కలకత్తా పంపడం జరిగింది. సూపర్ కేలండర్ నిరుపయోగంగా పడివుంది వేస్టుపేపర్ డస్టర్ వర్కుషాపు యంత్ర సామగ్రులు పూర్తిగా పడివున్నాయి ఒకలారి కొంతసామగ్రికోసం నిరుపయోగంగా పడివుంది పెద్ద పెద్ద మొత్తాలలో వెదురు చిరకాలంగా నిల్వవుండడంవల్ల పల్పు చెయ్యడానికి నిరుపయోగముంది. అనవసరపు సిబ్బంది ఎక్కువగావున్నా అధికోత్పత్తి జరగటంలేదు పనివారికి సక్రమంగా జీతాలు ఇవ్వకపోవడం, అనవసరంగా మెమో ఇవ్వడం - వగైరాలు అనేక లోపాలున్నవి 58, 59, 60, 61 సంవత్సరాలలో సంవత్సరానికి మూడు లక్షలు లాభంరాగా, ప్రస్తుతం ఏ పరిస్థితుల్లో నష్టం ఎలా వస్తుందో గమనించాలి.

బోధన్ తాలూకాలో కలరా: 54 మంది మృతి

నిజామాబాద్, జనవరి 24

నిజామాబాద్ జిల్లా బోధన్ తాలూకాలో కలరావలన ఇప్పటికి 54 మంది మరణించారు.

(గ్రామాల వారీగా వివరాలు: బోధన్ పట్టణంలో 7, పంటకుర్దలో 12, ఎత్తొండలో 4, సిద్దాపురంలో 1, రాయకూరులో 3, పాలంసాడులో 7, కొప్పర్తిలో 3, సాలూరాలో 1, కాజాపురంలో 1, ముద్దాపూర్‌లో 3, దోమలవేడిగిలో 3, ఆవన్పల్లిలో 1, యదపల్లిలో 8 మంది

మొత్తం ఇప్పటికి సుమారు 250 మందికి యీ వ్యాధి సోకగా, 54 గురు మరణించారు గ్రామాలలోని ప్రజలు భయాందోళనలు చెందుతున్నారు బోధన్ పంచాయతీసమితి బి డి వో, ఆరోగ్యశాఖవారు ప్రజలకు ధైర్యం కలుగజేస్తూ ముందుజాగ్రత్తల కొరకు ప్రతిగ్రామంలోను ఆరోగ్య ప్రబోధం చేస్తూ, యింటింటికి తిరిగి కలరా ఇంజెక్షన్‌లు ఇస్తున్నారు (వి వి.)

రపాకీ ఉద్ఘాటన

(1వ పేజీ తరువాయి)

ఈ సమస్యమీద మరింత చర్చిస్తే అమెరికా అభిప్రాయం వికసింపబడవచ్చు"

ఉభయ జర్మనీల అణ్వాయుధాల విసర్జన ప్రాతిపదికమీద, జర్మన్ డెమొక్రటిక్ రిపబ్లిక్ సార్వభౌమాధికార హక్కులను గుర్తించడంద్వారా బెర్లిన్, జర్మనీ సమస్యలను పరిష్కరించుకోవలసిన అవసరం ఎంతో ఉంది అని రపాకీ ఉద్ఘాటించారు.

పి యస్. పి అధ్యక్షులు శ్రీ అశోక మెహతా ఈ సభకు అధ్యక్షత వహించారు

ఉద్రిక్తతను సడలింపేటంలో రపాకీ యొక్క ప్రముఖ పాత్రను ప్రస్తావిస్తూ శ్రీ అశోక మెహతా యూరప్, జర్మనీ సమస్యలకు రపాకీసూచించినపరిష్కారం చాల ప్రముఖమైనది అన్నారు.

తెనాలిలో కవిరాజు వర్ధంతి

తెనాలి, జనవరి 22

కవిరాజు శ్రీ త్రిపురనేని రామస్వామి చౌదరి 20 వ వర్ధంత్యుత్సవం మొన్న సాయంత్రం నాగకళామందిరములో ఆంధ్ర క్రిస్టియన్ కళాశాల ఆంగ్లోపన్యాసకులు శ్రీ యలవర్తి కోటయ్యగారి అధ్యక్షతన జరిగింది.

సభాప్రారంభంలో శ్రీ సజ్జా వీరయ్యగారు కవిరాజు పద్యాలను గానంచేశారు.

కవిరాజు వర్ధంతిని ప్రతిసంవత్సరం తెనాలిలో జరుపుతున్నందుకు సభాధ్యక్షులు తమ ఆనందాన్ని వెలిబుచ్చారు. కవిరాజు హేతువాదబద్ధమైన, విప్లవ కవిత్వాన్ని రచించి మానసిక విప్లవను పెంపగలిగిన మేధావులలో ప్రథమ శ్రేణికి చెందినవారన్నారు.

శ్రీ కొల్లా శ్రీకృష్ణారావుగారు తాము రచించిన 'రారాజు' గ్రంథంలో కవిరాజుపై వ్రాసిన పద్యాలను చదివారు.

శ్రీ ఆల్లోటి రత్నకవి తాను వ్రాసిన 'అంబేద్కర్' కావ్యంలో కవిరాజుపై వ్రాసిన పాటలు చదివారు

శ్రీ ఆవుల గోపాలకృష్ణమూర్తిగారు మాట్లాడుతూ, కవిరాజు పోకడలకు, వేమన పోకడలకు అన్నదమ్ముల సామ్యమున్నదనీ, ఆయన తాను నమ్మిన సిద్ధాంతాలను ఎన్ని అడ్డంకులు వచ్చినను లెక్కచేయక ప్రచారం చేసేవాడని అన్నారు. కవిరాజు వంటి సంస్కర్తగారి నిర్యాణ మానవజాతిని మేల్కొల్ప కలిగినారని ఆయన సాహిత్యాన్ని బహుళంగా ప్రచారం చేయుటం అవసరమని అన్నారు.

డాక్టరు పి కృష్ణచౌదరి శ్రీ ముక్కుల చేని లక్ష్మీనారాయణ, శ్రీ చిన్నము రామయ్య, చిరంజీవిగారాండ శ్రీ గోలి శేషయ్యగారలు కూడా మాట్లాడిన తర్వాత ఆహ్వాన సంఘం తరఫున శ్రీ కన్నెగంటి జగ్గయ్య, శ్రీ యలవర్తి కోటయ్య, శ్రీ కొల్లా శ్రీకృష్ణారావు శ్రీ గోలి శేషయ్యగార్లకు శాలువలు వేసి సత్కరించారు.

శ్రీ మేకా సూర్యనారాయణగారు వందన సమర్పణ చేశారు. (వి. వి.)

చౌకధరకు కిరోసిన్ సప్లయి

న్యూఢిల్లీ, జనవరి 28

చౌకధరకు కిరోసిన్ అమ్మే దుకాణాలను మహారాష్ట్ర, హిమాచల ప్రదేశ్, మణిపూర్, త్రిపురలో ఏర్పాటైనాయి అని కేంద్ర గనులు, ఇంధనాల మంత్రి శ్రీ కె డి. మాలవ్యా నేడు లోక్‌సభలో చెప్పారు.

మిగతారాష్ట్రాలలోను, కేంద్రపాలిత ప్రాంతాలలోను,కిరోసిన్ సప్లయి మామూలుగా ఉన్నందున ఆ దుకాణాలు ఏర్పాటు చేయలేదన్నారు.

చౌకధరకు సప్లయిచేసే దుకాణాలకు కిరసన్ సక్రమంగా అందివ్వబడుతుందని మంత్రి అన్నారు

కొల్లూరు హైస్కూలు నుండి రక్షణనిధికి రు 5,550 లు

కొల్లూరు, జనవరి 22

గుంటూరు జిల్లా కొల్లూరు హైస్కూలు నుండి రక్షణనిధికి రు 5,550 లు పంపబడినది ఈ మొత్తం విద్యార్థుల కొరకు ఖర్చు పెట్టబడకుండా మిగిలినధనం.

కొల్లూరు శ్రీ ప్రగతి నాట్యమండలి వారు యువతీల 'పల్లె పడుచు' నాటకమును ప్రదర్శించి, ఖర్చులు పోను మిగిలిన రు 160 లను దేశరక్షణ నిధి కొరకు కొల్లూరు బి. డి ఓ. కు యిచ్చారు.

ఈ సందర్భంగా జరిగిన సభలో శ్రీ మాకినేని సుబ్బారావుగారు సమర్పించిన వెండి మెడలును వారే పాడి రు 5 లను రక్షణనిధికి యిచ్చారు.

9th SALES WEEK

February 2nd to 9th

MOSCOW PUBLICATIONS

LEARNING RUSSIAN

Russian Elementary Course		
Part I — Nina Potapova		2-00
Part II — ,,		2-75
A Practical Hand Book on Stress in Russian		0-94

NOVELS

Mother	— *Maxim Gorky*	2-56
On Literature	,,	2-50
The Fair House	— *Jock Cope*	2-50
Morning Noon and Night	— *Lars Lawrence*	2-50
The Crusaders	— *Stefan Heym*	2-00
The Firing Squad	— *F. C. Weiskopf*	2-50

CHILDRENS' BOOKS

(With Multi Coloured Pictures)

The Bad Little Bear Cub	0-31
Merry Pictures	0-44
Mag Pic Mag Pic	0-37
Short Short Stories	0-50
The Chick	0-19
Tearful Ganya	0-44
Swallow Chicks	0-50
Sleepy Little Songster	0-25
A Whiskered Little Frisker	0-31
Silver Hoof	0-31
Two Stories	0-31
The Fisherman and the Gold Fish	0-31
Little Cock Flather Frock	0-37
The Goat with the Glass Eyes	0-37
The Doughnut from the wood gith a prickly hood	0-19
The Fox in a Fix	0-31
New Years in Sokolniki	0-19
Scamp and Cry Baby	0-31
Children's Nehru	6-00

Please Subscribe to:

SOVIET PERIODICALS

		1 Year	2 Years
Soviet Union (Monthly) (Eng, Hindi, Urdu)		6-75	10-00
Soviet Women (Monthly) (Eng, Hindi)		4-25	6-00
Soviet Film	(Eng. Monthly)	6-75	10-00
International Affairs	,,	6-75	10-00
Culture & Life	,,	6-00	9-00
Soviet Literature	,,	6-00	9-00
New Times	(Eng. Weekly)	6-00	9-00
Moscow News	,,	5-00	7-50

Please Subscribe to-day!

VISALAANDHRA PUBLISHING HOUSE,
Machavaram (P. O.) :: VIJAYAWADA-4

ఖమ్మంతాలూకాలో కమ్యూనిస్టు సభ్యులపై దౌర్జన్యాలు

ఖమ్మం, జనవరి 28

ఖమ్మం తాలూకా తిర్మలాయపాలెం ప్రాంతంలో కొంతమంది భూస్వాములు రౌడీలను ప్రోగుచేసి వారికి త్రాగబోయించి కమ్యూనిస్టుపార్టీ సభ్యుల, సానుభూతిపరుల యిండ్లపై దాడులు చేయించడం, పంటచేలు లూటీ చేయించడం మొదలగు దౌర్జన్య చర్యలు జరుపుతున్నట్లుగా వార్తలు అందుతున్నాయి.

ముఖ్యంగా ఈ ప్రాంతంలోని యం. వెంకటాయపాలెం గ్రామంలో కొంతమంది భూస్వాములు రౌడీలను ప్రోగుచేసి కమ్యూనిస్టు పార్టీ సభ్యుల, సానుభూతిపరుల యిండ్లపైన అనేక దాడులు జరిపారు. భూస్వాములు జరిపే దౌర్జన్యకాండ ఎప్పటికప్పుడు పోలీసువారికి తెలుపుకోబడింది కాని దౌర్జన్యపరులపై పోలీసులు ఏలాంటిచర్య తీసుకోని ఫలితంగా భూస్వాములు రెచ్చిపోతున్నారు.

ఈసందర్భంలో కొంతమందితో రాజీనామాలు పెట్టించబడం, సభ్యులు కాని వారిలో కమ్యూనిస్టుపార్టీపైన అభూతకల్పనలతో కరపత్రాలు వేయించడం జరుగుతున్నది. భూస్వాములకు లొంగని శ్రీ యలమర్తి రంగయ్య, శ్రీ దొండేటి జగ్గయ్య గార్ల జొన్న పంటను లూటీ చేయించారు 10 బస్తాల దాకా జొన్నలు దోచుకపోయారు ఈ విషయం శ్రీ జగ్గయ్యగారు పోలీసులకు దరఖాస్తు యిచ్చుకొన్నారు ఫలితంగా ఆరుగురు దుండగులను పోలీసులు అరెస్టు చేశారు. విచారణ జరుగుతున్నది

ఇదేవిధంగా జూపెడ గ్రామంలో శ్రీ కోట సీతారామయ్యగారి పొలంలో జొన్న కంకి తోలుతుండగా ఆయన్ను భూస్వామి గూండాలు పట్టుకొని కొట్టారు. ఈ విషయంకూడా పోలీసులు విచారణ జరుపుతున్నారు. (వి. వి.)

దేశంలో మామూలు సరుకులే తయారు కావడం లేదు

అందువల్ల విదేశీమారకం అమితంగా ఖర్చవుతున్నదని వ్యవసాయ శాఖాధికారి వివరణ

గుంటూరు, జనవరి 28

"విదేశద్రవ్యం లోటు సందర్భం వల్ల [illegible] ముడి పదార్థాలను [illegible] యంత్రాలను [illegible] పోతున్నారు [illegible] లను ముడి [illegible] కొలది విదేశ [illegible] దింపుతున్నారు [illegible] తనను కలుసుకున్న [illegible] ముద్రాటి [illegible] యొత్పత్తి [illegible] శ్రీ యస్. వి. భట్ అన్నారు.

ఆయన ఇలా అన్నారు:

"విదేశద్రవ్యం [illegible] దేశంలో [illegible] కొత్త పరిశ్రమలు [illegible] ద్రవ్యం అవసరం. [illegible] నిల్వలను [illegible] చేస్తున్నాం. [illegible] వ్యాపారం [illegible] ఎగుమతి [illegible] పాటించాలి.

ఆహారధాన్యాల [illegible] లోను, [illegible] జరుపబడుతున్నాయి. (వి. వి.)

బంగారు, వెండి ధరలు

విజయవాడ, జనవరి 28

(మధ్యాహ్నం 1 గంట)

మేలిమి పోను 10 (గ్రా	రు. 111-00
మాగ 10 (గ్రాములు	రు. 111-00
నవరసు 10 (గ్రాములు	రు. 91-00
వెండి 1 కిలో(గ్రాం	రు. 209-00
వెండి 10 (గ్రాములు	రు. 2-15

శాంపిల్ సరుకుకూ, ఎగుమతి సరుకుకూ భేదం కూడదు

అందువల్ల విదేశ వ్యాపారంలో నమ్మకం చెడి వ్యాపారం దెబ్బతింటుందని గుంటూరు పొగాకు వర్తకులకు హెచ్చరిక

గుంటూరు, జనవరి 22

"ఎగుమతి వ్యాపారంలో వ్యాపారస్తులు నిజాయితీని పాటించకపోతే వ్యాపారం దెబ్బతింటుంది ఎగుమతి వ్యాపారం దెబ్బతింటే, దేశగౌరవం పోవడమేగాకుండా, విదేశీ మారక ద్రవ్యం లభ్యంగాక, దేశ అభివృద్ధి కార్యక్రమాలు కుంటుబడతాయి అభివృద్ధి కుంటుబడే యే చర్యనూ ప్రభుత్వం సహించదు," అని జనవరి 21న సాయంత్రం గుంటూరు వాణిజ్య పరిశ్రమల భవనంలో తమ గౌరవార్థం ఇండియన్ టుబాకో అసోసియేషన్‌వారు యేర్పాటుచేసిన సభలో ప్రసంగిస్తూ, భారత ప్రభుత్వ వ్యవసాయోత్పత్తుల విక్రయ సలహాదారు శ్రీ యస్ పి ఛటర్జీ, హెచ్చరించారు.

సభకు అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీ యన్. ప్రకాశరావుగారు అధ్యక్షత వహించారు.

శ్రీ ఛటర్జీ తన ప్రసంగంలో ఇంకా ఇలా అన్నారు:

"గుంటూరు పొగాకు ఎగుమతి వ్యాపారులు గత సంవత్సరంలో పొగాకును అధికంగా విదేశాలకూ, ముఖ్యంగా కొన్ని క్రొత్త దేశాలకూ ఎగుమతి చేసి, దేశానికి బాగా విదేశీద్రవ్యాన్ని, సంపాదించిపెట్టినందుకు సంతోషం. విదేశాలలో క్రొత్తగా మన పొగాకు కొన్న దేశాలలోను భారత పొగాకుకు మంచి గిరాకీ వున్నది. ఈ గిరాకీని మనం నిలుపుకొని, అభివృద్ధి చేసుకోడానికి ప్రయత్నించాలి.

వ్యాపారంలో దగా, మోసం చేయుటవల్ల వ్యాపారం నశపడడమే గాకుండా దేశ గౌరవం పోతున్నది. నమ్మకంలేనిదే వ్యాపారం సాగదు. సరుకు సామ్యం విషయంలో ఇటీవల రష్యా దేశానికి గుంటూరునుండి పంపిన పొగాకు విషయంలో యిట్టిదుర్ఘటనలు కానవచ్చాయి గుంటూరులో రష్యా కొనుగోలుదారుకు చూపబడిన శాంపిలు మద్రాసులో బయటికి తీయగా, అందులో నాసిరకం పొగాకు కానవచ్చింది అది రష్యావారిచేత నిరాకరింపబడింది. నమ్మకంపోతే ఎగుమతి వ్యాపారం దెబ్బతింటుంది. ఈ విధమైన చెడ్డపనులవల్ల మొత్తం వ్యాపారానికి ప్రమాదం వచ్చే పరిస్థితి వుంది.

ఇట్టి చర్యలను ప్రభుత్వం సహించదు. ప్రభుత్వంవారు వేస్తున్న అగ్‌మార్కును" మారే పాక్కు వ్యాపారులకుతేదు. అగ్‌మార్కు లేబిల్సు మార్చడం చట్టప్రకారం నేరం. విదేశీ కొనుగోలుదార్లు మన సరుకుని శాంపిల్సు,ఆ కారణాలనూ, సరుకు సామ్యం తిరిగి పరిశీలించి తుది నిర్ణయంచేసే అధికారమూ భారతప్రభుత్వానికి వున్నది కొనుగోలుదార్లకూ, ఎగుమతిదార్లకూ తగువు వచ్చినప్పుడు ఆ సరుకు ప్రభుత్వానికి చూపి, నిర్ణయం కోరాలేగాని, ఎగుమతిదార్లు యిష్టం వచ్చినట్లు మారుగూడదు. ఇటీవలి తగవులో విదేశీయులవాదన సక్రమమైతే, మనం సిగ్గుపడవలసి వుంటుంది. అట్టి పరిస్థితులను ఎగుమతివ్యాపారులు కలుగనీయరాదు.

జపాన్‌వారి శ్రద్ధ

ఎగుమతుల్లో జపాన్ శ్రద్ధను ప్రస్తావించి యిలా అన్నారు:

"యుద్ధానంతరం జపాను దేశం తన ఎగుమతి సరుకులలో 80 శాతానికి సామ్యం పెంచింది. భారత ప్రభుత్వం కూడా సరుకుల సామ్యం విషయంలో ఎగుమతికి ముందు, యికముందునుంచీ కట్టుదిట్టమైన చర్యలు తీసుకోబోతుంది. ఈ సంవత్సరాంతంలోగానే అట్టి చర్యలు అమలులోకి వస్తాయి. విదేశీ సహాయంపై ఎల్లకాలం మనం ఆధారపడలేం కాబట్టి, విదేశీ మారక ద్రవ్యసంపాదన విషయంలో గుంటూరు పొగాకు ఎగుమతుల వ్యాపారులు నిజాయితీతో ప్రభుత్వంతో సహకరించవలసినదిగా నా విజ్ఞప్తి చేసుకున్నాను"

శ్రీ ఎ యస్. కృష్ణ, ఏ. ఆంజనేయులుగార్లుకూడా ప్రసంగించారు.

గుంటూరు పొగాకు ఎగుమతి వ్యాపారం నిజాయితీతో గూడిన సహకారానికి ఛటర్జీకి హామీ యిస్తూ అధ్యక్షులు ప్రసంగించారు.

అసోసియేషన్ కార్యదర్శి శ్రీ [illegible] రావుగారి వందనములతో సభ ముగిసింది. అల్పాహారవిందు జరిగింది. (వి. వి)

కొలంబో ప్రతిపాదనలు:

కేంద్రమంత్రివర్గ చర్చ

న్యూఢిల్లీ, జనవరి 21

భారత - చైనా సరిహద్దు వివాదంపై సింహళం, ఘనా, ఐక్య అరబ్ రిపబ్లిక్ దేశాలు అందజేసిన కొలంబో ప్రతిపాదనలను, వివరణలను కేంద్ర ప్రభుత్వం నేడు పరిశీలించింది పార్లమెంటులో చర్చించే విధానంమీద కూడ చర్చలు జరిపారు.

కాంగ్రెసు యితర పార్టీ సభ్యుల ఏకాభిప్రాయానికి అనుగుణంగా ఈ చర్చావిధానం ఉండేలా మంత్రివర్గ నిర్ణయించినట్లు తెలుస్తోంది. ఆ వైఖరి ఇంతవరకు తెలియకపోవటం వలనకూడా నిర్ణయం తీసుకోవటంలో కొంత [illegible] జరుగుతుంది

కొలంబో ప్రతిపాదనలమీద భారతదేశ అంతిమ అభిప్రాయం పార్లమెంటు చర్చలు, వైఖరిని దృష్టిలో కొలంబో సమావేశ దేశాలకు తెలియజేయబడుతుంది.

వేర్పాటు ధోరణి నిరోధక బిల్లు

లోక్‌సభలో చర్చ

న్యూఢిల్లీ, జనవరి 22

దేశంనుండి వేరుపడి పోవాలనే కార్యకలాపాలను అణచివేయడానికి ప్రభుత్వానికి అధికారాలను యిచ్చే రాజ్యాంగ సవరణబిల్లును సంయుక్త సెలక్టు కమిటీ పరిశీలనకు పంపడానికి నేడు లోక్‌సభ ఆమోదించింది.

బిల్లును న్యాయశాఖామంత్రి ప్రతిపాదించుకూ మన దేశం శాశ్వతంగా సమైక్యంగా వుండాలనే మన జాతి వాంఛను ఈ బిల్లు ప్రతిబింబిస్తున్నదని అన్నారు.

బిల్లును బలపరుస్తూ కాంగ్రెసు, కమ్యూనిస్టు, ప్రజా సోషలిస్టు పార్టీల సభ్యులు ప్రసంగించారు అయితే కేవలం శాసనం ద్వారానే విచ్ఛిన్నకర శక్తులను మనం అణచివేయలేమని వారిలో చాలమంది అన్నారు. వేర్పడిపోవాలనే వాంఛకు గల కారణాలను తీసివేయాలన్నారు.

బిల్లుకు ప్రధానమైన ప్రతిఘటన ద్రవిడ మున్నేట్ర కళగం నుండి వచ్చింది. ద్రవిడ మున్నేట్ర కళగం నాయకుడు శ్రీ ఇ. మనోహరన్ మాట్లాడుతూ ఈ బిల్లును ఇప్పుడు అకారణంగా తెస్తారని విమర్శించారు. తమ పార్టీ ఇందుకు సంబంధించిన తన ఆందోళన కార్యక్రమాన్ని పూర్తిగా విరమించి, ప్రస్తుత అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనడానికి ప్రభుత్వాన్ని [illegible] బలపరుస్తున్నదన్నారు.

అఖిలపక్ష కొండజాతి నాయకుల [illegible] స్వెల్ మాట్లాడుతూ ఈ బిల్లును ఇప్పుడు తేవలసిన అవసరం లేదన్నారు. అయితే బిల్లులోని అంతర్యాన్ని తాను ఆమోదిస్తున్నారు.

ఆ సందర్భంలో కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ రావినారాయణరెడ్డి (కమ్యూనిస్టు - ఆంధ్ర) బిల్లును పూర్తిగా బలపరుస్తూ మాట్లాడారు. అయితే కేవలం శాసనాలతోనే వేర్పాటు వాదం వంటి విచ్ఛిన్న ధోరణులను అంతంచేయడం సాధ్యంకాదన్నారు. ఇలాంటి వేర్పాటు ధోరణికి, ఉద్యమాలకి ద్రవిడ మున్నేట్ర కళగం, అస్సాం కొండజాతుల సంఘం వారు సమీకరింపగలుగుతున్న బలానికి కారణమేమిటో తెలుసుకొని, దానిని తొలగించడానికి ప్రయత్నించాలన్నారు.

ఫ్రెంచి సహకారంతో హెలికాప్టర్ల ఉత్పత్తి

ప్రభుత్వంవద్ద పథకమున్నదని వెల్లడి

న్యూఢిల్లీ, జనవరి 22

ఫ్రెంచికంపెనీ సహకారంతో అలౌట్ హెలికాప్టర్లను ఉత్పత్తిచేసే ప్రతిపాదన ప్రభుత్వంవద్ద ఉందని రక్షణఉత్పత్తి మంత్రి శ్రీ కె రఘురామయ్య నేడు రాజ్యసభలో శ్రీ బి. డి. ఖోబ్రగాడేకు సమాధానంగా చెప్పారు.

శ్రీ రఘురామయ్య యింకా యీ విధంగా చెప్పారు: "సోవియట్ సహకారంలో యం-4 హెలికాప్టర్ల ఉత్పత్తి చేయాలని అంతకుముందున్న ప్రతిపాదనను కొనసాగించలేదు మన అవసరాలకు కావలసిన యం-4 హెలికాప్టరు సోవియట్ యూనియన్ నుండి యిప్పటికే మనకు వచ్చాయి, ఇంకా వస్తున్నాయి కూడా.

పౌర, దేశరక్షణ అవసరాల నిమిత్తం హెలికాప్టర్ల ఉత్పత్తిని గురించి,ప్రభుత్వం ఎప్పుడూ ఆలోచించలేదా అన్న ప్రశ్నకు ఆయన సమాధానం చెబుతూ, శ్రీ రఘురామయ్య ఇలా అన్నారు: మరో రకమైన హెలికాప్టర్ల ఉత్పత్తి చేయడానికి మనవద్ద ఇప్పటికే ఒక పథకమున్నది

సోవియట్ యూనియన్ విషయంలో కూడ, మరో రకమైన హెలికాప్టర్ల విషయంలో మనం దర్యాప్తు చేశాం."

భారతదేశానికి విదేశాల సహాయం

న్యూఢిల్లీ, జనవరి 22

భారతదేశానికి అమెరికా, బ్రిటన్, ఆస్ట్రేలియా ప్రభుత్వాలు ఆయుధాలు, ఆయుధ సామగ్రిని ఇచ్చాయి బహుమతుల రూపంలోగాని, కొనే రూపంలోగాని అప్పుగాగాని యివ్వటానికిగాని, అర్జెంటినా, ఆస్ట్రేలియా, కెనడా, ఫ్రాన్సు, ఇటలీ, న్యూజిలాండు, [illegible], రష్యా, పశ్చిమ జర్మనీలు సాయం చేయటానికి సిద్ధపడినవి. కొన్ని సహాయం చేసినవికూడా అని రక్షణమంత్రి శ్రీ చావన్ రాజ్యసభలో శ్రీ బోర్డియా ప్రశ్నకు వ్రాతపూర్వకమైన సమాధానమిచ్చారు.

పాలకొల్లు స్వర్ణకారుల ఆందోళన

పాలకొల్లు, జనవరి 20

పశ్చిమ గోదావరిజిల్లా పాలకొల్లు పట్టణ సువర్ణ రజత వస్తునిర్మాణ సంఘంవారు శ్రీ కడియం అప్పారావుగారి అధ్యక్షతను జనవరి 17న సమావేశమై బంగారు కంట్రోలు ఆర్డరును ఖండించారు.

"14 కారెట్ల బంగారముతో ఏ రకమయిన ఆభరణములూ తయారుచేయుట సాధ్యపడదు. అందువలన ప్రభుత్వమువారు లైసెన్సుపొందిన వర్తకుని వద్ద 22 కారెట్ల బంగారం ఆభరణములకేగాక, బంగారం అమ్మటకు కూడ అనుమతి ఇప్పించాలి. అలా బంగారం అమ్మటకు అనుమతి ఇవ్వని యెడల దేశములోనున్న స్వర్ణకారులకు వృత్తులు పోతాయి. ఇప్పటికే ఈ గ్రామములో నున్న 600 మంది బంగారుపనిచేయువారు తిండికి వృత్తిని కోల్పోయి నానా అవస్థలు పడుచున్నారు"

ఈ తీర్మానాన్ని తంతిద్వారాను,తపాల ద్వారా భారత ప్రభుత్వ ఆర్థిక మంత్రిత్వశాఖవారికి, ప్రధానమంత్రికి, బంగారు కంట్రోలుబోర్డు వారికి పంపించారు. (వి. వి)

శ్రీ మల్లారెడ్డిని విడుదల చేయండి

ప్రొద్దుటూరు బహిరంగ సభ తీర్మానం

ప్రొద్దుటూరు, జనవరి 20

కడపజిల్లా కమ్యూనిస్టు నాయకులు శ్రీ గజ్జల మల్లారెడ్డిగారిని వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరుతూ ప్రొద్దుటూరులో జరిగిన బహిరంగసభలో తీర్మానించారు.

చైనా దురాక్రమణపై కమ్యూనిస్టు పార్టీ జాతీయసమితి చేసిన తీర్మానాన్ని, తర్వాత పరిణామాలను వివరించుటకు ప్రొద్దుటూరు పట్టణ కమ్యూనిస్టు కమిటీ యాజమాన్యాన 13వ తేదిన బహిరంగ సభ జరిగింది. సభకు పార్లమెంటు సభ్యులు శ్రీ వై ఈశ్వరరెడ్డిగారు అధ్యక్షత వహించారు.

జిల్లా కమ్యూనిస్టుసమితి కార్యదర్శి శ్రీ ఎన్. శివరామిరెడ్డి మాట్లాడుతూ, భారతభూభాగంపై అకస్మాత్తుగా చైనా ప్రభుత్వం భారీఎత్తున చేసిన సైనిక దాడి ఫలితంగా అసంఖ్యాక కుటుంబాలు ఒడుదుడుకులకు లోనుగావడం తటస్థించిందని వివరించారు.

జాతీయసమితి తీర్మానం, అభివృద్ధి నిరోధకుల దాడినుండి స్వతంత్ర జాతీయ విధానాలనునిలబెట్టుటకే కాకుండా, అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమాన్ని సైతం మనపక్షంవైపు లాగడానికి ప్రబలంగా వుపయోగపడిందని, అన్నారు. ఆ దృష్ట్యా అది చాల ఉపయుక్తమైన తీర్మానమని అన్నారు.

తర్వాత జిల్లా యువజన నాయకుడు శ్రీ వి సుబ్బారెడ్డిగారు మాట్లాడారు.

అధ్యక్షుని శ్రీ ఈశ్వరరెడ్డిగారు తమ ప్రసంగంలో పార్లమెంటు అనుభవాలను తెలియజేసి, జిల్లా కమ్యూనిస్టు పార్టీ నాయకులు శ్రీ గజ్జల మల్లారెడ్డిగారిని విడుదల చేయాలని కోరుతున్న తీర్మానాన్ని ప్రవేశ పెట్టారు. వారులేని లోటుతో రక్షణ సన్నాహాలకు పార్టీ కృషి ఎంత దెబ్బ తింటున్నదో అధ్యక్షులు వివరించిన తర్వాత సభికులు దానిని ఏకగ్రీవంగా ఆమోదించారు.

ఆఖరులో అధ్యక్షులు దేశరక్షణ నిధికి విజ్ఞప్తి చేయగా, రు 116, ఒక బంగారు వుంగరము వసూలయినాయి.

విశాఖపట్నానికి చెందిన అక్కయ్యపాలెము "యువజన గ్రంథాలయం" ఆధ్వర్యాన అక్కయ్యపాలెంలో హోమియోపతి డాక్టరు సూరిశెట్టి అప్పారావునాయుడు ఉచితంగా హోమియోపతి వైద్యసహాయం చేయడానికి అంగీకరించారు.

పుల్లేటికుర్రు బ్లాక్‌లో లక్ష రూపాయల వసూలుకు కృషి

ముంగండ, జనవరి 18

ఈనెల మొదటి వారంలో ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి తూర్పుగోదావరి జిల్లా పర్యటన చేసే సందర్భంగా పుల్లేటికుర్రు బ్లాకులోని వివిధ గ్రామాలు 26 నుండి రు. 1,00,000 లు దేశరక్షణనిధికై వసూలుచేసి ఆయనకు సమర్పించాలని బ్లాకు రక్షణసమితి నిర్ణయం తీసుకుంది. అప్పుడే గ్రామాలవారీగా కోటాలువేసి చురుకుగా కృషి ప్రారంభించారు. ఈ బ్లాకులోని ఉపాధ్యాయులనుండి ప్రతి నెలా రు 250 లు సమర్పింపబడుతూంది.

తూర్పు గోదావరిజిల్లా పుల్లేటికుర్రు బ్లాకులోని ఈదిగుట గ్రామాలనుండి దేశరక్షణనిధికి క్రిందివిధంగా విరాళాలు సమర్పింపబడ్డాయి.

అవిడి: ఆర్థికమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి పర్యటనలో అవిడిగ్రామాన్ని సందర్శించినపుడు గ్రామంతరఫున రు. 1116లు ఆయనకు సమర్పించబడ్డాయి.

వ్యక్తిగతంగా శ్రీ రెడ్డి సత్యనారాయణ (పంచాయతీ అధ్యక్షుడు) రు. 116 లు, శ్రీ గోటేటి సూర్యనారాయణ (పంచాయతీ సభ్యుడు) రు. 100 లు వేర్వేరుగా సమర్పించారు.

కొత్తలంక: శ్రీ అడబాల పెద్దయ్య రు. 75 లు, శ్రీ అడబాల బాపనయ్య రు. 100 లు, శ్రీ అడబాల రామస్వామి (మైనర్) గారు రు. 100 లు యిచ్చారు

కాటుపల్లి: గ్రామశెట్టి బలిజసంఘం తరఫున రక్షణనిధికి రు 10 లు ప్రధాన మంత్రికి మనియార్డరు ద్వారా పంపారు.

ఏనుగుపల్లి గ్రామంనుండి అప్పుడు రు. 65 లు యిచ్చారు.

ముంజవరపుకొట్టు: శ్రీ పేరాబత్తుల పుల్లయ్య (పంచాయతీ అధ్యక్షుడు) రు 40 లు, శ్రీ గోవిందరాజుల వెంకట్రామశర్మ రు 100 లు సమర్పించారు.

వేమూరు

జాతీయ రక్షణనిధికి తెనాలితాలూకా వేమూరు రైస్ మిల్లర్లు రెండువేల రూపాయల విరాళమును తెనాలి కమర్షియల్ టాక్సు డిపార్టుమెంటుద్వారా పంపించారు వివరం:

మాధవ ధనలక్ష్మీ రైస్‌మిల్ రు 500, శ్రీ వెంకటేశ్వర రైస్ మిల్ రు 500, శ్రీ లక్ష్మీగణపతి రైస్ మిల్ రు 300, శ్రీ లక్ష్మీ సత్యనారాయణ రైస్‌మిల్ రు 300, శ్రీ ఆంజనేయ రైస్‌మిల్ రు 300, శ్రీ విజయలక్ష్మీ రైస్ మిల్ రు 100 లు.

నాగాయలంక

అవనిగడ్డ పంచాయతీసమితి నాయకు

తూర్పుగోదావరిలో రు. 8 లక్షల నిధి

కాకినాడ, జనవరి 20

తూ. గో. జిల్లా పరిషత్ ఆఫీసులో పరిషత్ ఛైర్మన్ శ్రీ తోట రామస్వామిగారు 11వ ఉదయం పత్రికా విలేకరుల సమావేశంలో ప్రసంగిస్తూ జాతీయరక్షణ నిధికి శ్రీ ముద్రా రామారావుగారు (పెదాపురం) రు 10 వే ఇచ్చారని, కూరాడ మునసబ్ శ్రీ యేలుగుబంటి నారాయణగారు రు.10 వేలు ఇవ్వదలచారని, ఇప్పటికి జిల్లాలో జాతీయ రక్షణనిధి రు 8,10,492-86 న పైగా వసూలైనదని, 8600 గ్రాముల బంగారమున్నూ వసూలైనదని తెలియజేశారు. (వి. వి.)

లంక కేంద్ర ప్రాథమికోపాధ్యాయ సంఘం ఉపాధ్యాయులు ఒక నెల జీతములోనుంచి రూపాయలు చొప్పున రు 121 లు, సంఘ కార్యదర్శి శ్రీ తలశిల సీతారామయ్య గారి ద్వారా రు 80 లు, నాగాయలంక జూనియర్ బేసిక్ పాఠశాల బాలబాలికలు యిచ్చిన రూ 8, పంచాయతీ సమితి ఏటిమొగ [illegible] కమ్యూనిటీ ఎలిమెంటరి పాఠశాల బాలబాలికలు ఇచ్చిన ఒకరూపాయి చేరి మొత్తము రూ 210 లు అవనిగడ్డ స్టేట్ బ్యాంకులో జమకట్టబడింది.

మైలవరం

మైలవరం పంచాయతీ సమితినుండి వసూలు అయిన రు 705-50 లు జిల్లా కలెక్టరుగారికి అందజేశారు. మద్య నిషేధశాఖామంత్రి శ్రీ అప్పారావు డిసెంబరులో చీమలపాడు విచ్చేసినసందర్భంలో యిచ్చిన గొర్రెపోతులను కలెక్టరు సమక్షములో వేలంవేయగా శ్రీ [illegible] శ్రీనివాసరావు, శ్రీ బొమ్మెల వెంకటరావు గార్లు రు 400 లకు పాడారు. శ్రీ కృష్ణారావు గారు ఒకతుపాకిని కలెక్టర్‌కు దేశరక్షణ నిధికిచ్చారు.

గుంటూరు, కృష్ణా జిల్లాల్లో హోమియోబోర్డు అధ్యక్షుని పర్యటన

హోమ్యో వైద్యశాలల అభివృద్ధికి వైద్యుల విజ్ఞప్తులు

విజయవాడ, జనవరి 21

ఆంధ్రప్రదేశ్ హోమియోబోర్డు అధ్యక్షులు, ఇండియన్ మెడిసన్ స్పెషలాఫీసరు రాయ్ రామచంద్ర ఆస్థానా గారు, రిజిస్ట్రారు శ్రీనివాసరావు గారితో కూడా కలిసి, కృష్ణా, గుంటూరు జిల్లాలలో పర్యటించారు. గుంటూరు జిల్లాలో పరిషత్తు, మునిసిపల్ ఉద్యోగులనూ, విజయవాడలో మునిసిపల్ ఉద్యోగులనూ కలిసి చర్చలు జరిపారు. ఆ చర్చలలో ఆంధ్ర ప్రదేశ్ హోమ్యోపతి మెడికల్ ప్రాక్టీషనర్సు అసోసియేషన్ అధ్యక్షులు డాక్టరు గాదిరాజు వెంకటేశ్వరరావు గారుకూడా పాల్గొన్నారు. కృష్ణా, గుంటూరు జిల్లాలలో వుచితహోమ్యో వైద్యశాలల నిర్మాణానికి ఈ ఉద్యోగులు సుముఖతను చూపారు.

విజయవాడలో డాక్టరు గాదిరాజు వెంకటేశ్వరరావు (ప్రదేశ్ సంఘ అధ్యక్షులు) శాస్త్రి శ్రీ వి. నివాసమూర్తి(మాజీ ప్రదేశ్ సంఘ అధ్యక్షులు) డాక్టరు జి వీరభద్రాచార్యులు (కృష్ణాజిల్లాసంఘ అధ్యక్షులు) డాక్టరు పి. మంగమ్మ (కృష్ణాజిల్లా సంఘ ఉపాధ్యక్షురాలు) డాక్టర్ ఆర్.సి హెచ్ సూర్యప్రకాశరావు (జిల్లాసంఘ కార్యదర్శి) డా॥ మంత్రిప్రగడ వెంకట సుబ్బయ్యగారలు ఒక మెమోరాండమును హోమ్యోపతిబోర్డు అధ్యక్షునికిసమర్పించారు అందులోహోమ్యోపతి అభివృద్ధికిగాను ఆంధ్రప్రదేశ్ అంతటా విరివిగా హోమ్యో వైద్యశాలలు స్థాపించవలెననీ, అందు వైద్యులుగా రిజిస్టరైన వైద్యులను తరతమ భేదం లేకుండా నిర్ణయించాలనీ, జిల్లాకొక వైద్యకళాశాలను స్థాపించాలనీ,అవి స్థాపించేలోపలకనీసం విజయవాడ, విశాఖపట్నం, తిరుపతులలో సైతం వెంటనే స్థాపించవలెనని కోరారు. ఆ కాలేజీలనుండి హోమ్యో వైద్యులు విరివిగా తయ్యారయి రిజిస్ట్రేషను ఆపకుండా కొనసాగించవలెనని విజ్ఞప్తిచేశారు. అప్పుడు విషయం జిల్లాపరిషత్తులను, మ్యునిసిపాలిటీలను సంప్రదించి తగు ఏర్పాట్లు చేసుకొనవలసినదని, [illegible] ప్రత్యేకవ్యక్తులు స్థాపించినచో తగు సహాయము చేసెదమనీ, మిగతా విషయములు సానుభూతితో పరిశీలించగలమనీ బోర్డు అధ్యక్షులు తెలిపారు. వైద్యశాలలలో 'ఎ' క్లాసు వైద్యులు లేనిచోట్ల 'బి' క్లాసు వైద్యులను నియమించుటకు అభ్యంతరము లేదని తెలిపారు.

యువజనసంఘం వారిచే

శ్రీకాకుళం జిల్లాలో సంక్రాంతి ఉత్సవాలు

సమధికోత్సాహంతో ఆటలపోటీలు, సంస్కృతీ ప్రదర్శనలు

సోంపేట, జనవరి 20

శ్రీకాకుళంజిల్లా సోంపేట తాలూకాలోని యీ క్రిందిపోర్లు యువజన సంక్రాంతి వుత్సవాలు జరిగాయి. బొడ్డపాడులో 13, 14 తేదీల్లో ఆటలు పోటీలు జరిగాయి 14న రాత్రి 1000 మందితో జరిగిన బహిరంగసభకు యువజనసంఘ అధ్యక్షుడు శ్రీ బత్సల సత్యనారాయణ అధ్యక్షత వహించారు జిల్లా యువజన సంఘ ఉపాధ్యక్షులు శ్రీ ధరపు కృష్ణమూర్తి కార్యదర్శి శ్రీ పంచాది కృష్ణమూర్తిగార్లు ఉపన్యసించారు. వివిధ పోటీల్లో గెలిచినవారికి శ్రీ పంచాది కృష్ణమూర్తి బహుమతులనిచ్చారు. అనంతరం యీ మధ్య మృతిచెందిన శ్రీయుతులు మల్లంపల్లి, కాటూరి, శ్రీకాకుళంజిల్లా సైరన్ శ్రీ బెండు కూర్మన్న గార్ల మృతికి సంతాపం ప్రకటించారు. గ్రామ యువజనసంఘ కార్యదర్శి శ్రీ బి సాయన్న వందన సమర్పణతో సభ ముగిసింది

అనంతరం బొడ్డపాడు యువజన కళాసమితి వారిచే 'చింతామణి' నాటకం ప్రదర్శన, శ్రీ అప్పలరాజుగారిచే ఏకపాత్రాభినయం జరిగినవి.

మాకన్నపల్లి యువజన సంఘం ఆధ్వర్యాన యీ 18న ఆటల పోటీలు జరుపబడినవి. అనంతరం జరిగిన బహిరంగ సభకు గ్రామ పెద్ద రాజయ్య అధ్యక్షత వహించారు. గ్రామ యువజన సంఘ అధ్యక్షులు శ్రీ తెప్పల కృష్ణమూర్తిగారు ఉపన్యసించారు. కార్యదర్శి వందన సమర్పణతో సభ ముగిసింది.

చిన్న కిలాసరి గ్రామం యీ నెల 15 ఆటలు పోటీలు జరుపబడినవి. గ్రామ సంఘ అధ్యక్షులు శ్రీ బుడ్డ అప్పలస్వామి అధ్యక్షత వహించగా, శ్రీ తామాడ దండాసి బహుమతులు పంచిపెట్టారు.

శ్రీకాకుళంజిల్లా పాలకొండతాలూకా గుజ్జన్నపేట యువజనసంఘం ఆధ్వర్యాన యీ నెల 12వ తేదీన సంక్రాంతి యువజనోత్సవాలు జరిగాయి యువజనోత్సవాలలో మరువాడ గ్రామయువజనులు పాల్గొన్నారు. శ్రీకాకుళం తాలూకా యువజనసంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ యం వేణుగోపాలరావుగారు ఈ యువజనోత్సవాలకు హాజరయ్యారు

సాయంత్రం సభానంతరం గుజ్జన్నపేట యువజన నాట్యమండలి వారిచే "పాశుపతం" సాంఘిక నాటకం ప్రదర్శించబడింది అనంతరం పాలకొండతాలూకా యువజనసంఘ సహాయ కార్యదర్శి శ్రీ బెండి ఆనందరావుగారి వందన సమర్పణతో కార్యక్రమం.

శ్రీకాకుళంజిల్లా చీపురుపల్లి తాలూకా బొడ్డవలసపేట యువజన సంఘం ఆధ్వర్యాన యీనెల 14, 15 తేదీలలో యువజన సంక్రాంతి ఉత్సవాలు జరిగాయి. కబాడీ, కేరమ్సు, రింగ్ టెన్నిస్ ఆటల పోటీలు జరిగినవి ఈ ఆటల పోటీలలో చుట్టూరాయున్న గ్రామ యువజనులు పాల్గొన్నారు బాల,బాలికలకు కబాడీ, కేరమ్సు, స్పూనురేస్, లాంగ్ జంప్ పోటీలు నిర్వహించబడినవి.

17వ తేదీ సాయంత్రం శ్రీ చిరుపల్లి లక్ష్మణరావు యువజన సంఘం అధ్యక్షుడు బొడ్డవల్లిగారధ్యక్షతన బహిరంగసభ జరిగింది సభలో శ్రీ వి. రాముని గారు సంక్రాంతి ఉత్సవాల ముఖ్యోద్దేశము, యువజనుల పాత్ర, రాజకీయ చైతన్యముగూర్చి ప్రసంగించారు. ఆటల పోటీలలో గెలుపొందిన వారికి సభాధ్యక్షులు బహుమతులు పంచిపెట్టారు.

బొడ్డవల్లిపేట యువజన కళాసమితి వారిచే "నిజరూపాలు", "అల్లూరి సీతారామరాజు" నాటికలు ప్రదర్శింపబడ్డాయి ఈ యువజనోత్సవాలలో జిల్లా యువజన నాయకులు శ్రీ డి. కృష్ణమూర్తిగారు పాల్గొన్నారు. పేర్ మహమ్మద్ పురం బ్రాంచి యువజన సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ డి గోవిందరావుగారు వందన సమర్పణ చేశారు.

కనుమపండుగ సందర్భంలో దామర[illegible] గ్రామ యువజన సంఘం ఆధ్వర్యాన 15వ తేదీన [illegible], సైకిలు స్లో, స్లో, లాంగ్ జంప్, రన్నింగ్ రేస్ పోటీలు జరిగాయి ఈ పోటీలలో ఎక్కువ మంది యువకులు ఉత్సాహంగా పాల్గొన్నారు. గెలిచిన వారికి బహుమతులు ఇవ్వబడ్డాయి

శ్రీకాకుళంజిల్లా సోంపేట తాలూకా [illegible]పాడు గ్రామ యువజనసంఘం ఆధ్వర్యమున సంక్రాంతి పుణ్యదినముల రెండు రోజులు జరిగాయి

యువజనులు చాలమంది ఈ ఆటల పోటీల్లో పాల్గొన్నారు సంక్రాంతి నాడు బహిరంగ సభకూడా జరిగింది సభానంతరం, యువజన సంఘంవారు "చింతామణి" నాటకాన్ని ప్రదర్శించారు.

శ్రీకాకుళంజిల్లా పాలకొండతాలూకాలో ఈనెల 13-15 తేదీలలో పట్టణ యువజన సంఘం సంక్రాంతి యువజనోత్సవాలను నిర్వహించింది 18వ తేదీనాడు [illegible] గరడీ ప్రదర్శనములలో ఉత్తములుగా ఎన్నికైనవారికి బహుమతులు యిచ్చారు.

15వ తేదీన గాంధీపార్కులో కబర్ మా అండ్ పార్టీవారి లలిత సంగీతం జరుపబడింది తమిరి అప్పారావు గానం చేశారు.

సినీయాక్టరు శ్రీ కె వెంకటేశ్వరరావు నటన, నటులోగల అనుభవాలను అభినయంతో నిరూపించారు.

ఆకాశవాణి సంగీతం పోటీలలో భారత అధ్యక్షుని అవార్డు పొందిన శ్రీ [illegible] సూర్యనారాయణ మృదంగ విద్వాంసులు శ్రీ [illegible] సాంబశివరావు గార్లకు కాశ్మీర్ శాలువలు వేసి సన్మానించారు. "పతిత" అను నాటిక ప్రదర్శనం జరిగింది.

ఉప్పుగుండూరు

యువజన సంఘం ఆధ్వర్యాన సంక్రాంతి పండుగ సందర్భమును పురస్కరించుకొని ఒంగోలు తాలూకా ఆటల పోటీలు జనవరి 9 మొదలు 14వ తారీఖువరకు ఉప్పుగుండూరులో జరిగినవి ఈ పోటీలలో వివిధ రకాల టీములు 50 వరకు పాల్గొని తమ నైపుణ్యాన్ని ప్రదర్శించినవి

అందులో మొదటి బహుమతులు గెల్చినవి.

వాలీబాల్ - గుంటూరు సీతారామయ్య టీము, వాలీబాల్ - డబుల్యు - ఎస్ రామంతిరావు టీము, బాడ్‌మింటన్: పుత్ కోర్టు - జి ఎ ఎస్. ఆచార్యటీము, బాడ్‌మింటన్ - డబుల్సు ఎం ఆదెయ్య టీము, సైకిలు స్పీడు - ఎ సుబ్బారావు సైకిలు స్లో: ఎం. సుబ్బారావు త్రో బాల్: జి శేషయ్య [illegible]: పరంధామయ్య తాడులాగుట: ఎస్. వెంకటేశ్వర టీము

14వ తేది రాత్రి పంచాయతీ అధ్యక్షుడు శ్రీ జి. [illegible] గారి అధ్యక్షతన బహిరంగ సభ జరిగింది. గెల్చిన వారికి [illegible] పంచాయతీ సమితి బి డి ఓ బహుమతులు పంచారు. సభలో తమకు బహుమతిగా యిచ్చిన వెండికప్పులను మెమోరియల్ జి ఎ ఎస్. ఆచార్య, ఎం. ఆదెయ్య టీములవారు రక్షణనిధికి అందజేయదలచి బి డి ఓ కు సమర్పించారు బి డి ఓ వాటిని వేలంవెట్టగా శ్రీ అమ్మన్న గారు రు. 116లకు పాటపాడారు కార్యదర్శి శ్రీ వి మునలయ్య రిపోర్టు తర్వాత యువజన నాయకుడు శ్రీ ఎస్ ఆర్. దాసరిగారు ఉపన్యసించారు. డాక్టరు ఆచార్యగారు వందన సమర్పణ చేశారు.

అనంతరం యువజన నాట్యమండలి వారిచే 'బలే పెళ్లి' నాటకం బాల సంఘ నాట్యమండలి వారిచే 'దేశంకోసం' నాటిక ప్రదర్శింపబడినవి.

సంగీత సరస్వతీ త్యాగరాజ పరిశోధన మండలి 17వ వార్షికోత్సవాలు ఈ నెల 25వ తేదీనుండి 29వ తేదీ వరకూ తెనాలి, మారిస్ పేట, ఆంధ్రరత్న గ్రంథాలయంలో జరుగుతుంది. 25న తేదీన కూచిపూడి భరతనాట్య ప్రదర్శనము, 28న హరికథ వున్నాయి.

సింగరేణి గనులలో ఆస్పత్రుల దుస్థితి

వైద్యసౌకర్యాలులేక కార్మికుల బాధలు

బెల్లంపల్లి, జనవరి 16

బెల్లంపల్లి బొగ్గుగనుల ప్రాంతములో ఆస్పత్రి సౌకర్యాలు వైద్యసహాయపు ఏర్పాట్లు పెంచాలని సింగరేణి కాలరీస్ వర్కర్సు యూనియన్ బెల్లంపల్లి బ్రాంచి కార్యదర్శి శ్రీ జి కుమారస్వామి గారు ఒక ప్రకటన చేశారు.

అందులో యిలావుంది:

"సింగరేణి గనుల కంపెనీకి చెందిన బెల్లంపల్లి, మందమర్రి, గోదావరి డివిజన్లలోని గనుల్లో 12,745 మంది (సుమారు 13 వేలు) కార్మికులు పని చేస్తున్నారు. సింగరేణి కంపెనీయొక్క మొత్తము ఉత్పత్తిలో సగము కన్నా అధికము ఈ ప్రాంతములోనే ఉత్పత్తి యగుచున్నది. కాని కంపెనీ మేనేజిమెంటువారు ఈ ప్రాంతం కార్మికుల వైద్యసదుపాయాలపట్ల సవతితల్లి ప్రేమను కనబరుస్తున్నారు దినదినము కార్మికుల సంఖ్య పెరుగుతున్నా ఆ మేరకు బెల్లంపల్లి ఆస్పత్రిని విస్తృత పర్చడంలేదు చాలినన్ని వార్డులులేవు. చాలినన్ని పడకలులేవు దీనివల్ల చాలామంది రోగులను అడ్మిట్ చేసుకోవడం లేదు పూర్తిగా నయముకాకముందే రోగులను విడుదల చేస్తున్నారు కొందరు రోగులు నేలపై పడుకోవల్సి వస్తుంది. మందులు సరియైనవి లేవు. ఉన్నవైనా సరిపోవునన్ని లేవు కార్మికులు స్వంతడబ్బుతో బజారుల్లో మందులు కొనవల్సి వస్తోంది ఆపరేషన్ పరికరాలు చాలా కొరతగా వున్నాయి.ఒక్కొక్కప్పుడు గాయాలుకుట్టు వేయుటకు దారమువుండదు. బల్బుల సప్లయిలేనందున వార్డుల్లో లైటుకూడాలేవు

అన్నిటికంటే దారుణమైన విషయమేమంటే, సిబ్బంది (స్టాఫు) చాలా కొరతగావుంది. సిబ్బంది కొరతవల్ల రోగులు అనేక కష్టనష్టాలకు గురి యగుచున్నారు. వున్న సిబ్బందిపై మోయలేని పనిభారం పెరగడంతో అనారోగ్యానికి గురియగుచున్నారు. కొరతమూలాన సిబ్బందికి సకాలములో రెస్టు, సెలవులు మంజూరు కావడములేదు. వున్న కొద్దిమంది డాక్టర్లలో ఎవరేని సెలవుపై వెళ్ళితే పరిస్థితి మరీ దారుణంగా వుంటున్నది. రాత్రిళ్ళు అసలు డాక్టరే లేరు.

మందమర్రిలో ఏడు గనుల్లో పని సాగుతుంది. మూడున్నరవేల కార్మికులు పనిచేస్తున్నారు. నెలకు 50 వేలటన్నులు ఉత్పత్తి చేస్తున్నారు కాని అక్కడ డాక్టరులేరు డిస్పెన్సరీ సామాన్యంగా వుంది. మందులు అసలే లేవు బెల్లంపల్లి, మందమర్రి, గోదావరి, ఈ మూడు ప్రాంతాలలోను మొత్తం (5) అయిదుగురు డాక్టర్లు మాత్రమే వున్నారు. ఇక పోతే ఇతర సిబ్బంది (నర్సులు, కాంపౌండర్లు, ఆయాలు, స్వీపర్లు, వెంజర్సు) మొత్తం మూడు ప్రాంతాలలో 78 గురే వున్నారు

కొత్తగూడెం ప్రాంత గనుల్లో 12½ వేలమంది కార్మికులున్నారు. అక్కడ ఆస్పత్రిలో పదకొండు(11)మంది డాక్టర్లున్నారు. ఇతర మొత్తం సిబ్బంది 250 మంది వుంటారు. ఇంచుమించు సమాన కార్మిక సంఖ్యగల ఈ రెండు ప్రాంతాల మధ్య యింత వ్యత్యాసం దేనికి? కొత్తగూడెంలో అంత సిబ్బంది, డాక్టర్లు అవసరమైనపుడు బెల్లంపల్లిలోను అవసరమేకదా? కొత్తగూడెం సిబ్బందికి సంవత్సరానికి 19 పండుగ సెలవులు జీతముతో యిస్తున్నారు. కాని బెల్లంపల్లి సిబ్బందికి ఈ సౌకర్యంలేదు ఎందుకని? అయితే, మేనేజిమెంటువారు బెల్లంపల్లి కార్మికులపట్ల బుద్ధిపూర్వకంగానే నిర్లక్ష్యవైఖరి అవలంబిస్తున్నారనడంలో ఆశ్చర్యమేముంది? ఇకపోతే ప్రతిదానికి కొత్తగూడెములోని చీఫ్ మెడికల్ ఆఫీసరుపై ఆధారపడవలసి వస్తుంది దీనివల్లగూడా చాలా చిక్కులు, ఇబ్బందులు కల్గుతున్నాయి. కావున మేనేజిమెంటువారు ఈక్రింది న్యాయమైన కోర్కెలను వెంటనే అమలు పరచవలసినదిగా కోరుచున్నాము

1. కొత్తగూడెము హాస్పిటలు సిబ్బందికి జీతముతో యిస్తున్న 19 రోజుల పండుగ సెలవులు బెల్లంపల్లి సిబ్బందికి కూడా యివ్వాలి.
2. సెలవురోజుల్లో పనిచేసిన ఓవర్ టైము బకాయి జీతాలు వెంటనే చెల్లించాలి.
3. కొత్తగూడెములోవున్న సిబ్బంది మేరకు బెల్లంపల్లి ఆస్పత్రి సిబ్బందిని వెంటనే పెంచాలి.
4. వార్డులు, పడకలు పెంచాలి.
5. సరియైనవి, సరిపోవునన్ని మందులు, ఆపరేషన్ పరికరాలు వెంటనే పెంచాలి!

ఇప్పుడున్న చీఫ్ మెడికల్ ఆఫీసరును ఇల్లెందు, కొత్తగూడెం, రుద్రంపూర్ ప్రాంతాలకు నియమిస్తూ - బెల్లంపల్లి, మందమర్రి, గోదావరి డివిజన్లకు వేరొక సి యమ్ ఓ ను నియమించాలి లేదా అసిస్టెంట్ చీఫ్ మెడికల్ ఆఫీసరును నియమించి వారిని బెల్లంపల్లి ప్రాంతములో వుంచాలి.

సభలు - సమావేశాలు

[illegible] - పల్లిపట్ల బ్రాంచిల కమ్యూనిస్టు కమిటీ సమావేశం యీ నెల 28వ తేదీ మధ్యాహ్నం 12 గంటలకు [illegible]లో జరుగుతుంది.

శ్రీ సూర్యారావు మృతి

రాజమండ్రి, జనవరి 20

రాజమండ్రి 25వ వార్డు కమ్యూనిస్టు పార్టీ సభ్యుడు, అల్యూమినియం ఫ్యాక్టరీ వర్కర్సు యూనియన్ కార్యదర్శియైన శ్రీ నక్కా సూర్యారావు తన 22వ ఏట 17వ తేదీన హఠాత్తుగా మరణించారు.

శ్రీ సూర్యారావు 6 సంవత్సరాలుగా కమ్యూనిస్టుపార్టీ సభ్యుడుగా, గత సంవత్సరకాలం ఫ్యాక్టరీ వర్కర్సు యూనియన్ అధ్యక్షునిగా, ప్రస్తుతం కార్యదర్శిగా పని చేస్తున్నారు. విశ్వశాంతి సమితి, పొట్టి శ్రీరాములు గ్రంథాలయం కార్యదర్శిగా పనిచేశారు. యువజనసంఘ కార్యకర్తగా వున్నారు. సంవత్సరం క్రితమే వివాహమయింది.

17న తేదీ ఉదయం మామూలుగా పనిలోకి వెళ్ళి మధ్యాహ్నం కడుపులో మంటగా వుందని ఇంటికి వచ్చి వాంతి విరేచనం అయి మరణించారు.

18న తేదీ వుదయం సూర్యారావు అంత్యక్రియలలో పట్టణ కమ్యూనిస్టు నాయకులు, అల్యూమినియం కార్మికులు, యువజనసంఘంవారు పాల్గొన్నారు.

అక్కడ శ్రీ చిట్టూరి ప్రభాకర చౌదరి మాట్లాడుతూ శ్రీ సూర్యారావు జ్ఞాపకార్థం పొట్టి శ్రీరాములు గ్రంథాలయం వున్న హాలుకు అతని పేరు పెట్టబడుతుందని చెప్పి పట్టణ కమ్యూనిస్టుపార్టీ తరఫున జోహారులర్పించారు.

రాజమండ్రి ఆల్‌కట్‌తోట కమ్యూనిస్టుపార్టీ శాఖ శ్రీ బొంతు సత్యంగారి అధ్యక్షతను సమావేశమైంది తమిళనాడు కమ్యూనిస్టు నాయకుడు శ్రీ జీవానందం, రాజమండ్రి పార్టీ కార్యకర్త శ్రీ నక్కా సూర్యారావుల మరణానికి సంతాపం తెలిపారు. (వి.వి.)

సంతాపాలకు కృతజ్ఞత

[illegible], జనవరి 22

కీర్తిశేషులు శ్రీ మల్లంపల్లి సోమశేఖర శర్మగారి పుత్రులు శ్రీ మల్లంపల్లి ఆదిత్య శర్మ గారు క్రింది ప్రకటన చేశారు:

"మా పితృపాదులు శ్రీ మల్లంపల్లి సోమశేఖరశర్మగారు జనవరి 7వ తేదీన నిర్యాణం చెందినట్లు తెలిసి చింతించుచు దేశము నలుమూలలనుండి ఆప్తులు, మిత్రులు, బంధువులు, నాకు, మా అమ్మ గారికి సంతాపమును, సానుభూతిని తెలియపరచి యున్నారు. వారందరికిని మా కృతజ్ఞతలు."

అవనిగడ్డ బ్లాక్ కమ్యూనిస్టు సమావేశం

అవనిగడ్డ, జనవరి 14

అవనిగడ్డ బ్లాకు కమ్యూనిస్టుపార్టీ సభ్యుల సానుభూతిపరుల సమావేశం జనవరి 11న బందలాయిచెర్వు గ్రామములో శ్రీ పరుచూరి సోమేశ్వరరావు గారి అధ్యక్షతన జరిగింది. నూరుమంది కార్యకర్తలు, సానుభూతిపరులు హాజరయ్యారు. ప్రదేశ కమ్యూనిస్టు నాయకులు శ్రీ కడియాల గోపాలరావుగారు జాతీయసమితి తీర్మానాన్ని వివరిస్తూ ఆ తీర్మానాన్ని ప్రతి కమ్యూనిస్టుసభ్యుడూ అమలుపరచాలనీ, రక్షణ నిధిని విరివిగా సేకరించాలనీ కోరారు. కమ్యూనిస్టు నాయకులను వెంటనే విడుదల చేయాలని సభ తీర్మానించారు.

పెదవోగిరాలలో ధాన్యం గిడ్డంగి

పెదవోగిరాల, జనవరి 16

కృష్ణాజిల్లా పెదవోగిరాలలో గ్రామ సహకార పరపతి సంఘంవారు సుమారు 25 వేలు ఖర్చుచేసి రైతులు ధాన్యం నిల్వ చేయుటకు నిర్మించిన పెద్దగోడౌను కేంద్ర ఉపమంత్రి శ్రీ బి ఎస్. మూర్తి గారు యిటీవల ప్రారంభోత్సవం చేశారు.

ఈ ప్రారంభోత్సవానికి శ్రీ వెల్లంకి విశ్వేశ్వరరావు ఎం. ఎల్. ఏ గారు అధ్యక్షత వహించారు. భారతదేశంలో సహకారరంగం యింకా విస్తరించాలని ఇది మన [illegible] అభివృద్ధికి చాలా అవసరమనీ మంత్రి శ్రీమూర్తి చెప్పారు. దీని కనుగుణంగా అవసరమైన చర్యలు తీసుకోడానికి కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తుందన్నారు

అధ్యక్షులు శ్రీ విశ్వేశ్వరరావు ఉపన్యసిస్తూ పెదవోగిరాల సహకార సంఘం జిల్లాలోకెల్లా పెద్దసంఘమనీ, దీని నిక్కడ నిర్మించుటకు చేసిన కృషి ప్రశంసనీయమని మెచ్చుకున్నారు. సహకారరంగం విస్తరించుటకు యింకా ఎన్నో మార్పులు ఆ చట్టంలో తేవాలని విజ్ఞప్తి చేశారు.

తదనంతరం అధికారులకు, యితర పెద్దలకు తేనీటివిందు యిచ్చారు ఈ ఉత్సవం ఆర్భాటం లేకుండా జరిపి తద్వారా మిగిలిన రు 116 లు దేశరక్షణ నిధికి కృష్ణాజిల్లా కలెక్టరుకు సమర్పించారు.

రేడియో

శుక్రవారం, జనవరి 25
శక 1884, మాఘ 5

విజయవాడ

357.1 మీ (840 కిలో సై.)

ఉదయం: 6-30 శుభోదయం; 6-35 ప్రసార విశేషాలు, 6-45 భక్తిరంజని (హై. బి.), 6-55 సూక్తి ముక్తావళి, 7-00 తె వా, 7-15 నేటి విశేషం, 7-20 గాంధీమార్గము; 7-30 పురందరదాస్ (సంగీత రూపకం), 8-00 ఆం వా, 8-15 హిం వా, 8-30 హైదరాబాద్ రిలే, 9-00 ఆంగ్లమున, 9-05 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం 11-30 రాష్ట్రగానం; 11-40 మాధ్యమిక పాఠశాలలకు, 12-10 లలిత సంగీతం, 12-30 కార్మికుల కార్యక్రమం, 1-00 శ్రీరంగం గోపాలరత్నం, 1-30 పురందరదాసు కృతులు; 1-50 తె. వా, 2-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సాయంత్రం: 6-0 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాం వా, 6-20 గ్రామస్థుల కార్యక్రమం, 7-00 తె. వా, 7-15 గ్రామసుల కార్యక్రమం, 7-30 జయభేరి (రూపకం), 7-45 సంగీత కచేరీ (మ ది); 8-30 ఆంగ్లమున (ఢి ది), 8-55 ఆంగ్లమున, 9-00 ఆం వా, 9-15 ఆంగ్లమున (ఢి ది.), 9-30 జాతీయ కవుల కవితాగోష్ఠి (ఢి ది), 10-00 హైదరాబాద్ రిలే, 11-00 ఆం వా, 11-05 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్ - ఎ

405.4 మీ (740 కిలో సై.)

ఉదయం: 6-30 సుప్రభాత్; 6-35 కార్యక్రమ వివరణ; 6-45 భక్తిరంజని, పురందరదాస కృతులు, 6-55 సూక్తి ముక్తావళి, 7-00 తె. వా, 7-15 నేటి విశేషం, 7-20 గాంధీమార్గము; 7-30 రాగ్ పూర్వికల్యాణి, 7-45 సారంగి, 8-00 ఆం వా, 8-15 వేణువు, 9-00 ప్రసార సమాప్తి

మధ్యాహ్నం: 11-40 మాధ్యమిక పాఠశాలలకు (వి ది), 12-10 మాధ్యమిక పాఠశాలలకు (ఉర్దూ); 12-30 కార్మికుల కార్యక్రమం (వి ది); 1-00 విశ్వవిద్యాలయాలకు (ఆంగ్లం), 1-30 [illegible], 1-40 హిం వా, 1-50 తె. వా, 2-0 హైదరాబాద్ బి. రిలే, 2-10 ఉ. వా; 2-20 హైదరాబాద్ బి. రిలే, 2-30 ప్రసార సమాప్తి.

సాయంత్రం 6-0 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాం వా, 6-20 మరాఠీ (గీతాలు); 7-00 తె. వా; 7-10 గాంధీ పథ్ (హిందీ), 7-30 ఉ వా, 7-45 కర్ణాటక సంగీత కచేరీ (మ ది), 8-30 ఢిల్లీనుండి రిలే, 8-55 ఆంగ్లమున, 9-00 ఆం వా, 9-15 ఢిల్లీ నుండి రిలే, 9-30 జాతీయ కవుల కవితాగోష్ఠి (ఢి ది), 10-00 జాతీయ కవితాగోష్ఠి (తెలుగు), 11-05 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్ - బి

89.42 మీ (3355 కిలో సై.)

ఉదయం. 6-30 హై. ఎ రిలే, 7-45 ప్రసార సమాప్తి

49.02 మీ 6120 కిలో సై)

8-0 హై. ఎ. రిలే; 9 0 ప్రసార సమాప్తి.

42.03 మీ (7140 కిలో సై)

మధ్యాహ్నం 11-40 హై. ఎ రిలే, 12 10 [illegible], 12-30 హై ఎ 2-00 వాతావరణ సూచన, [illegible], 2-30 ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలో సై.)

సాయంత్రం: 6-0 హై. ఎ రిలే; 6-20 గ్రామస్థులకు; 7-0 తె. వా; 7-15 గ్రామస్థులకు, 7-30 జయభేరి (రూపకం), 7-45 హై ఎ.రిలే, 11-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మద్రాస్ - బి

211 3 మీ (1420 కిలో సై.)
60 98 మీ (4920 కిలో సై.)

ఉదయం 6-45 మంగళ గానం, 7-0 తె వా, 7-15 సంగీతమంజరి, 7-30 [illegible], 8-00 ఆం వా 8-15 ప్రసార సమాప్తి.

49 30 మీ (6085 కిలో సై)

మధ్యాహ్నం: 12-00 కార్మికుల కార్యక్రమం (తమిళం), 12-30 మాధ్యమిక పాఠశాలలకు, 1-00 మాదర్ [illegible] (స్త్రీలకు తమిళం), 1-30 ఆం వా, 1-40 గీతమంజరి, 1-50 తె. వా, 2-00 మధురగీతం, 2-10 ఉన్నత పాఠశాలలకు, 2-40 ప్రసార సమాప్తి.

సాయంత్రం: 5-30 పాశ్చాత్య సంగీతం, 6-00 ఆం. వా, 6-05 ప్రాం వా, 6-20 వాతావరణ సూచన, వాణిజ్య వార్తలు (ఆంగ్లం), 6-30 కార్యక్రమ వివరణ (తమిళం), 6-35 ఎం. ఎస్. [illegible], 7-00 తె వా, 7-15 సంగీతమాల, 7-30 జయభేరి [రూపకం, తెలుగు] (హై. బి.), 7-45 వీణ, 8-30 ఆంగ్లమున (ఢి ది), 8-55 ఆంగ్లమున; 9-00 ఆం వా, 9-15 ఆంగ్లమున, 9-30 డాక్టర్ పి వి రాజమన్నార్, ఆంగ్ల ప్రసంగం, 9-45 పాశ్చాత్య సంగీతం, 11-05 ప్రసార సమాప్తి.

నేఫా ఘటనలపై దర్యాప్తు జరగలేదు

లోక్‌సభలో రక్షణ మంత్రి సమాధానం

న్యూఢిల్లీ, జనవరి 21

నేఫా ప్రాంతంలో ఇటీవల జరిగిన అపజయాలకు సంబంధించిన సమీక్షను భారత సైనికాధిపతి ఏర్పాటు చేశారని రక్షణమంత్రి శ్రీ వై. బి. చావన్ నేడు లోక్‌సభలో చెప్పారు.

నేఫా, లడక్‌లలో ఇటీవల జరిగిన అపజయాలను గురించి దర్యాప్తు ప్రారంభమైందా అని శ్రీ హేమబరువా అడిగిన ప్రశ్నకు శ్రీచావన్ సమాధానం చెప్పారు.

ఏ యితర దర్యాప్తూ జరగలేదని ఆయన చెప్పారు.

రక్షణ పరిశోధన, అభివృద్ధి సంస్థకు చెందిన ఉద్యోగుల బృందం, నేఫా ప్రాంతంలో ఇటీవల జరిగిన పోరాటం గురించి పరిశోధన పరిశీలనలు గావించడానికి నియమింపబడిందని రక్షణమంత్రి శ్రీ యస్. పాల్ సింగ్‌కు సమాధానం చెప్పారు.

భావి ప్రణాళికలకోసం, నేఫాలో ఉపయోగింపబడిన ఆయుధాల సామర్ధ్యాన్ని, వాటి పనితనాన్ని పరిశీలించి, గుణపాఠాలు నేర్చుకోవడమే ఈ పరిశీలన లక్ష్యం.

నేఫాలో సరిహద్దు రోడ్డు వేసిన 'టస్కర్' సంస్థపై వచ్చిన ఆరోపణలపై దర్యాప్తు జరుగుతోందని రక్షణమంత్రి శ్రీ పి. కె. [illegible] సమాధానమిచ్చారు.

టస్కర్ సంస్థపై ఆరోపణలు

సరిహద్దున నిర్మించే రోడ్డు బాధ్యత తీసుకున్న 'టస్కర్' సంస్థపై వచ్చిన ఈ దిగువ తెల్పిన ఆరోపణలను రక్షణ మంత్రి చెప్పారు: (1) ఆ సంస్థ ఉద్యోగులు ఆ ప్రాజెక్టు ప్రదేశాలనుండి పారిపోయారు. (2) యంత్రాలూ, పరికరాలు చెప్పుకోదగినంతగా నాశనమయ్యాయి కొన్ని విల్లుకొళ్ళు దోచుకోబడ్డాయి (3) ఆర్థికవిషయాల్లో సమైక్యత కొరత, (4) రోడ్ల నిర్మాణం లోపభూయిష్టంగా వున్నది

మూడింటి మీద ఆరోపణలపైనా దర్యాప్తు సాగింది.

చైనీయులు నష్టపరిచిన ఆస్తి విలువ

చైనా దళాలు ఈ సంహారణ జరిపిన ప్రాంతంలో, చైనీయులు తమ వెంట తీసుకువెళ్ళిన ఆస్తిపాస్తుల విలువ గాని, వారు నాశనంచేసిన ఆస్తి విలువ గాని అంచనా వేయడానికి ఇంకనూ సాధ్యపడలేదని ప్రధాని నెహ్రూ నేడు లోక్‌సభలో చెప్పారు

శ్రీ యస్. యస్. చతుర్వేది అడిగిన ప్రశ్నకు శ్రీ నెహ్రూ లిఖితపూర్వక సమాధానమిస్తూ, సియాంగ్ డివిజన్‌లో చైనా ఆక్రమించుకున్న మేచుకా, మానింగ్ గాంగ్‌లో రు. 1 లక్ష 65 వేలు నష్టం సంభవించిందన్నారు

చైనాప్రభుత్వం కొన్ని వాహనాలను, తుపాకులను, రోడ్డు నిర్మాణ పరికరాలను, ఆయుధాలను, మందుగుండును తిరిగి భారతప్రభుత్వానికి యిచ్చిందన్నారు నెహ్రూ వాటిని పరిశీలించగా అవి పనికిరాకపోవడమో, లేదా భారీమరమ్మతులు అవసరం కావడమో జరిగిందన్నారు.

తిరిగి ఉల్‌బ్రిక్ట్ ఎన్నిక

తూర్పుజర్మనీ కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శిగా

బెర్లిన్, జనవరి 21

తూర్పు జర్మనీ కమ్యూనిస్టుపార్టీ కొత్త కేంద్రకమిటీ సభ్యుల జాబితాను పార్టీ మహాసభ ఏకగ్రీవంగా ఆమోదించిందని, పార్టీ ఎన్నికల కమిటీ అధ్యక్షుడు వాల్డెమర్ ష్మిట్ నేడు తెలిపారు ఈ జాబితాలో మొదటి పేరు వాల్టర్ ఉల్‌బ్రిక్ట్‌దన్నారు.

ఉల్‌బ్రిక్ట్ తూర్పు జర్మనీ అధ్యక్షుడుగాను, కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శిగాను ఉన్నారు.

తిరుపతిలో స్వర్ణకారుల సంఘం

తిరుపతి, జనవరి 20

తిరుపతి పట్టణంలో వున్న స్వర్ణకారులు ఎల్లరూ సమావేశమై వృత్తిసంఘమును ఏర్పరచుకొన్నారు ఈ సంఘమునకు శ్రీ యం. వెంకటాచారి గారిని అధ్యక్షులుగాను, శ్రీ ఆర్. రాధాకృష్ణన్ గారిని కార్యదర్శి గాను ఎన్నుకొన్నారు

[illegible] వృత్తికి రూ 100 లైసెన్సుఫీజును తొలగించాలనీ, బతుకుదెరువుకై వేరే వృత్తిద్వారా జీవనాధారం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు. (వి. వి.)

రక్షణ నిర్మాణాలకు మానవశక్తి సమీకరణ

న్యూఢిల్లీ, జనవరి 21

గ్రామాల్లో రక్షణకు అవసరమైన పనులను [illegible] కార్యక్రమానికి ప్రధాని నెహ్రూ జనవరి 26న ప్రారంభోత్సవం చేస్తారు

సమాజ వికాసకేంద్రాల ఉపమంత్రి శ్రీ బి. యస్. మూర్తి, రాజ్యసభలో ఈ సమాచారాన్ని అందజేశారు.

అస్సాంలో అభివృద్ధి నిరోధక పార్టీల విషప్రచారం

ప్రభుత్వవిధానాలపైన, కమ్యూనిస్టుపార్టీపైన దాడి

నేఫా ప్రాంతంలో చైనా జరిపిన సైనిక దుస్సాహసం వలన, సరిహద్దుకు దగ్గరలోవున్న అస్సాంలో తీవ్రమైన ప్రజాసంచలనం చెలరేగింది పి ఎస్ పి జనసంఘ్ మొదలగు పార్టీల నాయకులు వచ్చి ఇక్కడ విస్తృతంగా పర్యటనలు జరిపారు

ప్రభుత్వానికి అండగా ప్రజలను సమీకరించడానికి బదులు, ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ప్రజలను రెచ్చగొట్టడానికి ప్రయత్నించారు

శ్రీ ఫణి బోరా

అస్సాం కమ్యూనిస్టుసమితి కార్యదర్శి

గత మాసం రోజులలో అస్సాం రాష్ట్రంలో ఎన్నడూ కనీ వినీ ఎరగనంత రాజకీయ ప్రచారం సాగింది. ఆ రాజకీయ ప్రచారాన్ని వివిధ రకాల పార్టీలవారు కొనసాగించారు. అది చైనా సాయుధదళాలు సరిహద్దు అతిక్రమించి వచ్చిన రోజులు. చైనా సైన్యాలు అస్సాం సరిహద్దులను దాటి కొద్దిమైళ్ళు యివతలకు త్రోసుకువచ్చాయి.

ఆ సమయంలో పెద్దయెత్తున ప్రచారానికి వివిధ పార్టీలవారు రావటం ప్రారంభించారు. అది ఎంతవరకు జరిగిందంటే, రాష్ట్రప్రభుత్వమే ఇది తగదని చెప్పే దశకు వెళ్ళింది. ప్రధాని నెహ్రూ సైతం తన పార్టీవారు అలా పెద్దయెత్తున అస్సాం వెళ్ళటం మంచిది కాదని మందలించవలసి వచ్చింది

అక్కడకు వచ్చినవారిలో కాంగ్రెస్ పార్టీకిచెందిన నాయకులే కాదు పి. యస్. పి., జనసంఘ్, అంతేగాకుండా మన మాజీ సైన్యాధిపతి కరియప్ప మొదలయిన వారంతా వచ్చారు. రాష్ట్రమంతా కలియతిరిగారు. వీరిలో చాలామంది చైనా ఏకపక్ష నిర్ణయంగా పోరాట విరమణచేసి అమలు జరుగుతుండగా వచ్చారని వేరే చెప్పనక్కరలేదు.

అయితే, ఆ రాష్ట్రంలో సాగించిన ప్రచారసరళిని గురించి కొంచెం చెప్పటం అవసరం. అటువంటి అత్యవసర పరిస్థితులలో ముఖ్యంగా నేఫా ప్రాంతంలో, అలాగే లడక్‌లో పెద్ద భూభాగాలు శత్రుస్వాధీనమయిన పుడు ఏపార్టీ అయినా ఎంతో ఆందోళన చెందితీరుతుంది ఎన్ని కష్టాలయినా భరించి శత్రువును ఎదిరించాలనే పట్టుదల ప్రజల్లో కానవస్తున్న దశ అది. అయితే, అటువంటి పరిస్థితులలో ఈ ప్రచారకులు చేసిన ప్రచార సరళి ఏమిటో పరిశీలించాల్సిన అవసరం వున్నది.

ప్రధాని నెహ్రూ హోంమంత్రి లాల్ బహదూర్ శాస్త్రి శ్రీమతి ఇందిరా గాంధీ, ఎ ఐ సి సి అధ్యక్షులు డి. సంజీవయ్య గార్ల పర్యటన ప్రజల మనోధైర్యాన్ని పెంచడానికి, ఐక్యత సాధించడానికి, రక్షణ శక్తిని పెంపొందించుకోవడానికి చాలా వరకు సహాయపడింది

కాని, అదేసందర్భంలో పి. యస్. పి., యింకా ఇతర అభివృద్ధి నిరోధక పార్టీల ప్రచారం ఐక్యతకు మారుగా అనైక్యతను పెంచడానికి, రక్షణ కార్యక్రమాన్ని సంక్షోభింపచేయడానికి బాగా ఉపయోగపడ్డాయి. దేశరక్షణ పేరుతో "ప్రభుత్వ విధానాల మీద వారు దాడి ప్రారంభించారు ముఖ్యంగా నెహ్రూ ప్రభుత్వం అవలంబిస్తున్న తటస్థ విదేశాంగ విధానంమీద వారి దాడి తారాస్థాయినందుకున్నది" వారి ప్రచారం కమ్యూనిస్టు వ్యతిరేకతను రెచ్చగొట్టడంతోనే ప్రారంభమయ్యింది"

అందువల్ల వారి ప్రచారంలో ఎక్కువగా కమ్యూనిజానికి వ్యతిరేకంగా ప్రజల్ని రెచ్చగొట్టడంతోనే సరిపోయింది గాని, దేశరక్షణశక్తిని పెంచడానికి, మానవశక్తి సమీకరణకు ఉపయోగపడలేదు

జనరల్ కరియప్ప ప్రచారధోరణిని ఒకమారు పరిశీలిస్తే ఈ విషయం మరింత స్పష్టంగా కనబడుతుంది. ఆయన అస్సాం రాష్ట్రం అంతా ఆమూలనుంచి ఈ చివరివరకు పర్యటించారు. ఆయన అనేక వందలమంది హాజరైన పెద్ద సభలలో మాట్లాడారు. కరియప్పతో బాటు ఆయనవెంట పశ్చిమబెంగాల్ పి. యస్. పి. నాయకుడు శ్రీ శిబ్‌నాథ్ బెనర్జీ, దిలీప్‌బాబు, ఈ రాష్ట్ర పి. ఎస్. పి.కి చెందిన ఈశ్వర గోస్వామి వున్నారు. ఆయన తాను ఏపార్టీకి చెందినవాడిని కానని చెప్పుకున్నారు

దేశస్వాతంత్ర్య పోరాటకాలంలో సామ్రాజ్యవాదుల బంటు వాళ్ళ బూట్లు నాకుతూ, పదవీ, ధన వ్యామోహంలోపడి సామ్రాజ్యవాదుల మెప్పుగోరి తన స్వజాతీయులను నిలువునా ప్రాణాలు తీయడానికి వెనుకాడని ఈ ప్రబుద్ధుడు తాను 43 కోట్ల భారతీయులకు ప్రతినిధి నన్నట్లుగా ప్రవర్తించారు'

అయినా ప్రజలు ఆయన సభలకు బాగానే వచ్చారు. అందుకు కారణం ఈ విపత్కర పరిస్థితులలో శత్రువును ఎదుర్కొనడానికి మంచి సలహా యిస్తారనే ఉద్దేశ్యంతో జనం వచ్చారు. ఆ ఉద్దేశ్యంతోనే ప్రభుత్వాధికారులు, కాంగ్రెస్‌వారు చేయూత నిచ్చారు.

కరియప్ప ఉపన్యాసం చైనాకు వ్యతిరేకంగా ప్రజాసమీకరణకు పూర్తిగా ఉపయోగపడటంలేదు.

ప్రధానంగా ఆయన ఉపన్యాసాలు తటస్థ విదేశాంగ విధానంమీద, కమ్యూనిస్టుపార్టీ మీద దండెత్తిపోశాయి. ఆయన తన ఉపన్యాసాలలో భారతదేశం చైనాను ఎదుర్కొనడానికి పాకిస్తాన్‌తో కలవాలని ప్రజలకు నచ్చజెప్పడానికి ప్రయత్నించారు. తన మిత్రులయిన స్వతంత్ర, ప్రజాసోషలిస్టు పార్టీల వారి మాదిరిగా కాశ్మీర్ లోయ ఇండియానుండి పోయినా సరే పాకిస్తాన్‌తో ఒడంబడిక అవసరం అనే తాపత్రయంతో తన ఉపన్యాసాలను కొనసాగించారు

ఆంగ్లో-అమెరికన్ ప్రతినిధులు మనకు ఆయుధాలు సప్లయి చేయడానికి ఇవే షరతులు పెట్టడానికి ప్రయత్నించిన ఈ సందర్భంలో జ్ఞాపకం చేయటం మంచిది

జనరల్ కరియప్ప ఉపన్యాసాన్ని విన్న తర్వాత ఒక వృద్ధ కాంగ్రెస్‌వాది ఇలా అన్నారు:

"కరియప్ప ఇంతసేపటినుంచి చెప్పిన దానినిబట్టి కాశ్మీర్‌లో మను ఆ ప్రాంతములో నివసిస్తున్న 40 లక్షల ప్రజలతో పాకిస్తాన్‌కు వదిలివేస్తే, లడక్ కూడా అదంతట అదే పాకిస్తాన్‌కు చెందిన దవుతుంది. అంతేనా మన తగాదాయే అంతమవుతుంది"

ఇంకో కాంగ్రెస్‌వాది మాట్లాడుతూ, "కరియప్పను రక్షణకమిటీలో లేకుండా చేయటంద్వారా ప్రధాని నెహ్రూ చాలా మంచిపని చేశారు" అన్నారు

కరియప్ప ప్రభుత్వ మూలవిధానాలను వ్యతిరేకించటమే గాకుండా, సహించరాని విధంగా దేశద్రోహకర విధానాన్ని అవలంబిస్తున్నారు. అసలు ఈ పాటికే కరియప్ప జైలులో వుండాల్సింది" అని అన్నారు

ఇంతోటి దేశభక్తులతో మాట్లాడుతూ నెహ్రూ - మీనన్‌లు చైనా రౌడీ కఠిన వైఖరి అవలంబించడానికి వ్యతిరేకంగా వున్నారని చెప్పినట్టు వార్తలు వచ్చాయి. మనం సాయుధశక్తిని పెంచటానికి పశ్చిమ రాజ్యాల సహాయం మినహా మరో గత్యంతరం లేదన్నట్లు ఆయన ఉపన్యాసాలు సాగాయి

కమ్యూనిస్టులపై దుమ్మెత్తిపోయటంలో కరియప్ప చాలా నీచంగాను-అసహ్యంగాను మాట్లాడారు. ఆయన కమ్యూనిస్టుపార్టీ ఆఫీసులమీదవున్న జెండాలను పీకిపారెయ్యండని, కమ్యూనిస్టులను ప్రథమ శత్రువులుగా చూడమని ప్రజలకు ఉద్బోధించాడు.

కరియప్ప ఉపన్యాసం విన్న తరువాత ఒక కాంగ్రెస్ యువకుడు పి. యస్. వి. ఇలా ప్రశ్నించాడు

ఒక కమ్యూనిస్టుదేశం మనమీద దండయాత్ర చేసినంతమాత్రాన మనతోపాటు రక్షణ కార్యక్రమాల్లో పాలు పంచుకొంటున్న కమ్యూనిస్టులను ఆడిపోసుకోవటం తగునా? పాకిస్తాన్ నాయకుల్ని దృష్టిలో పెట్టుకొని ముస్లిమ్ లందరినీ ద్వేషించటం కర్తవ్యంగానే మనం భావిస్తున్నామా?

అంతకుముందు "గౌరీశంకర్" అనే కమ్యూనిస్టు అదే స్థలంలో నెహ్రూ విధానాలను బలపరచమని, అందుకు అంతా ఐక్యం కావాలని ఉద్బోధించారు. అయితే, ఆయన ఇప్పుడు జైలులో ఉన్నారు.

మొత్తంమీద అస్సాం రాష్ట్రంలో పి. యస్. పి., జనసంఘ్ మొదలయిన పార్టీలు పనిగట్టుకొని, ఒక కార్యక్రమ ప్రకారం తటస్థ విదేశాంగ విధానానికి, నెహ్రూ నాయకత్వానికి వ్యతిరేకంగా ప్రచారం కొనసాగించాయి.

వీరిలా పెచ్చరిల్లి కాంగ్రెస్ విధానాల మీద దుమ్మెత్తిపోస్తున్నా ఏ ఒక్క కాంగ్రెసు నాయకుడు ఈ అభివృద్ధినిరోధకుల నోరు మూయించడానికి ప్రయత్నించలేదు అదే సందర్భంలో వాళ్ళని అడగకుండానే ప్రతిఘటించే శక్తి వున్న కమ్యూనిస్టులనందరిని విచక్షణా రహితంగా అరెస్టు చేయటం జరిగింది అందువల్ల ఆ పార్టీ నిస్సత్తువలో పడింది

ఆరకంగా అభివృద్ధి నిరోధకులకు ఇక్కడ అడ్డులేనిపరిస్థితి ఏర్పడ్డది అంతేగాకుండా ఇక్కడ వీరికి కాంగ్రెస్‌లో ఉన్న ఒక వర్గంయొక్క సహకారం ఉన్నది

ఈ పరిస్థితులలో శక్తులను ఎదిరించి భారత ప్రభుత్వ అభివృద్ధికర విధానాలను నిలబెట్టగల్గింది కమ్యూనిస్టుపార్టీయే

ప్రభుత్వ ఆస్తి అపహరణకు పదేండ్ల జైలుశిక్ష

బర్మా ప్రభుత్వం కొత్త శాసనం

రంగూన్, జనవరి 22

ఎవరైనా ప్రభుత్వపు ఆస్తిని దుర్వినియోగం చేసినా, లేక అపహరించినా, అట్టివారికి అధమం పదేండ్లు కారాగార వాసశిక్ష, జరిమానాలు విధించాలని బర్మా విప్లవప్రభుత్వం ఒక కొత్త శాసనంద్వారా ఉత్తర్వు చేసింది.

అలాంటివారికి కఠిన ప్రమాణపు శిక్షగా యావజ్జీవశిక్ష విధించవచ్చని కూడా ఈశాసనంలో పొందుపరచబడింది

ప్రభుత్వపు నిధుల, ఆస్తి దుర్వినియోగం, అపహరణాలకు సంబంధించిన కేసులు విపరీతంగా ఎక్కువ కావడంవల్ల ప్రభుత్వం ఈ కొత్త శాసనం తెచ్చింది.

అలాంటి నేరాలు చేసినవారికి కోర్టులలో నేరానికితగ్గ మోతాదుగా శిక్షలు పడటంలేదట.

అభివృద్ధి చెందిన కొన్ని దేశాలలో అలాంటి నేరాలను దేశద్రోహకరం క్రింద పరిగణించి అతితీవ్రమైన శిక్ష విధించటంకద్దని ఈ ప్రకటన తెలియజేసింది.

తవాంగ్‌కు పౌరపరిపాలనాధికారి రాక

ఆనందాతిశయంతో ప్రజల స్వాగతం

షిల్లాంగ్, జనవరి 22

పౌర పరిపాలనాధికారి శ్రీ బి. మెంగయా నిన్న తన అధికార పరివారముతో కలసి బొద్దారాము పట్టణం తవాంగ్‌లో పౌరపరిపాలనను తిరిగి నెలకొల్పడం కోసం ప్రవేశించగా పట్టణ ప్రజలు వారికి ఆనందాతిశయంతో స్వాగతంయిచ్చారని ఇక్కడఅధికారులు ప్రకటించారు.

మూడు నెలల అనంతరం తిరిగి అక్కడ పౌరపరిపాలన నెలకొన్నందుకు ప్రజలు చాల సంతోషం వెలిబుచ్చారు.

తవాంగ్ పట్టణ ప్రజలకు తక్షణ సహాయ కార్యక్రమాలకోసం నేఫా పౌర పరిపాలనాధికారులు రు 10 వేలు మంజూరు చేశారు.

కొలంబో ప్రతిపాదనలను కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ వ్యవధి లేనందున ఇంకా పరిశీలించలేదని కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ సంజీవయ్య రాయచూర్‌లో పత్రికా విలేఖరుల గోష్ఠిలో చెప్పారు.

కాకీ దుస్తులకోసం విజయవాడ మున్సిపల్ కార్మికుల ఆందోళన

300 మందిచే ఊరేగింపు

విజయవాడ, జనవరి 22

విజయవాడ మునిసిపల్ కార్మికులకు ఖద్దరు దుస్తులు కాక, కాకీదుస్తులు యివ్వాలని, సుమారు మూడు వందల మంది మునిసిపల్ కార్మికులు ఊరేగింపుగా వచ్చి నేటి సాయంత్రం మునిసిపల్ అధ్యక్షునికి, సభ్యులకు విజ్ఞప్తి పత్రాలు సమర్పించారు అంతకుముందు తమకు కాకీదుస్తులు కావాలని నినాదాలిస్తూ, కార్యాలయంముందు ప్రదర్శనం చేశారు.

మునిసిపల్ అధ్యక్షులు శ్రీ ఖుద్దూస్, ఉపాధ్యక్షులు శ్రీ సుబ్బరామయ్య, డాక్టర్ నరసింహారావు గార్లు ప్రసంగిస్తూ, కార్మికుల కోర్కెలు సమంజసంగా వున్నాయనీ, సభ్యులు వారి కోర్కెను అంగీకరించాలనీ కోరారు.

శ్రీ ఉప్పలపాటి రామచంద్రరాజు, సంఘ కార్యదర్శి శ్రీ రుపాకుల సింహాచలం గార్లు యీ రాయబార వర్గానికి నాయకత్వం వహించారు. (వి వి)

కళాకారులకు కమ్యూనిస్టుపార్టీ సన్మానం

ముమ్మిడివరం, జనవరి 20

తూర్పు గోదావరిజిల్లా అమలాపురములో ప్రఖ్యాత కళాకారులు రవిశాస్త్రి థియేటర్ (మద్రాసు) వారు జనవరి 13, 14, 15, తేదీలలో 'రక్తకన్నీరు', 'పాపం పండింది' నాటక ప్రదర్శనలు యిచ్చిన సందర్భంలో ముమ్మిడివరం పట్టణ కమ్యూనిస్టు కమిటీవారు వారిని ఆహ్వానించి, స్థానిక సరస్వతీ టాకీస్‌లో సన్మానించారు.

పట్టణకమ్యూనిస్టు నాయకులు శెండి, బంగారు వర్తక ప్రముఖులు అయిన శ్రీ ఇంద్రరాజు లంకరాజు గారు అధ్యక్షత వహించారు శ్రీమతి సీత, శ్రీ నాగభూషణం గార్లు, వారి బృందం దీనికి హాజరయ్యారు.

శ్రీలంక రాజు గారు శ్రీ నాగభూషణం గారి నాటకకళా సేవను ప్రశంసించారు. 'అప్సర కళామండలి' తరఫున శ్రీ విట్టల కృష్ణారావుగారుకూడా మాట్లాడారు

సన్మానానికి కృతజ్ఞతలు తెలుపుతూ శ్రీ నాగభూషణం గారు ఉచితరీతిని సమాధానం చెప్పారు.

తర్వాత అల్పాహారవిందు చేశారు.



లేఖలు

పబ్లిక్ ఆస్తి పరాన్నభుక్కుల పాలౌతున్నా కదలని అధికార్లు

ఆర్యా,

నెల్లూరుజిల్లా దర్శి తాలూకా మారెళ్ళలో ప్రభుత్వ ఆధీన పోరంబోకులోని ఈతచెట్ల మెల్లెలు కొట్టుకొనుటకు గాను తే 14-8-62 న గ్రామాధికార్లు, మారెళ్ళ ఫిర్కా రెవిన్యూ ఇన్‌స్పెక్టరు మరీకై గ్రామస్థులకు తెలియకుండా గ్రామ మునసబ్ మేనమామ సుంకరి బ్రహ్మయ్యకు 12 రూపాయలకు వేలం పాడినట్లు రహస్యముగా రికార్డుచేసుకొని, ఆ పాటను ఖాయపర్చవలసినదిగా ఆర్ ఐ. తహశీల్దారును కోరారు.

దానిపై మారెళ్ళ గ్రామ కాపురస్తుడు శ్రీ మట్టా శరభారెడ్డిగారు 5-9-62న తేదీన దర్శి తహశీల్దారుకు, ఈ పాట రహస్యంగా గ్రామప్రజలకు తెలియకుండా చేసినారనీ, బహిరంగముగా వేలం పాట పెట్టినచో రెండు లేక మూడు వందల రూపాయలవరకు వస్తుందనీ, కనుక తిరిగి పాట పెట్టగోరారు.

దానిపై దర్శి తహశీల్దారు 14-8-62 న పై వేలంపాటను రద్దు చేస్తూ, వారంరోజుల ముందుగా పిటీషన్‌దారైన శ్రీ యం. శరభారెడ్డిగారికి నోటీసు యిచ్చి, డిపాజిట్ చేయించుకొని మరల వేలంపాట వెంటనే పెట్టవలసినదిగా ఉత్తర్వు పంపియున్నారు. 16-9-62 న తిరిగి వెంటనే వేలంపాట పెట్టవలసినదిగా తహశీల్దారు రెవిన్యూ ఇన్‌స్పెక్టరుకు ఆర్డరు పంపినప్పటికినీ మూడు నెలలదాకా పాట జరపలేదు. మునసబు గ్రామ ప్రజల వత్తిడిమీద 29-12-62 న దండోరా వేయించారు

దండోరా వేసిన తర్వాత మారెళ్ళ గ్రామమునసబ్ శ్రీ దిరిశాల రాజగోపాలరెడ్డిగారు (దర్శి నియోజకవర్గం యం ఎల్.ఎ గారైన శ్రీ డి వి రమణారెడ్డి కుమారుడు) ఈ ఈతమెల్లెలు కోయిస్తుండగా శరభారెడ్డి, తోట్టెంపూడి కోటయ్య, తమ్మిశెట్టి వెంకటరామయ్యగార్లు చూసి మారెళ్ళ రెవిన్యూ ఇన్‌స్పెక్టరుకు చెప్పగా, అతడు, నాకు సంబంధము లేదని చెప్పగా దర్శి తహశీల్‌దారుకు 22-12-62 న రిపోర్టు చేశారు.

శ్రీ శరభారెడ్డి, శ్రీ తోట్టెంపూడి కోటయ్యగార్ల రిపోర్టుపై దర్శి తహశీల్దార్, కోసిన ఆ యీతమెల్లెలు వెంటనే స్వాధీనము చేసుకోమ్మని 22-12-62న దర్శి పోలీసు సర్కిల్ వారిని కోరారు. దానిపై దర్శి పోలీసు హెడ్ కానిస్టేబుల్ మారెళ్ళవచ్చి ఆ యీతమెల్లెలు 18 మోపులు స్వాధీనము చేసుకొని మారెళ్ళ రెవిన్యూ ఇన్‌స్పెక్టరుకు స్వాధీనపరచియున్నారు.

కాని యింత జరిగిన తర్వాత, పోలీసు హెచ్ సి. మారెళ్ళ గ్రామం వదలి వెళ్ళిన వెంటనే 24-12-62న గ్రామ మునసబ్ దిరిశాల రాజగోపాలరెడ్డి, మారెళ్ళఫిర్కా ఆర్ ఐ. లు కలసి మరల యీతమెల్లెలు కోయిస్తుండగా తిరిగి 2-12-62 న ఆ విషయాన్ని దర్శి తహశీల్దారుకు రిపోర్టుచేసి యున్నారు. కాని తహశీల్దారు రిపోర్టుపై ఎలాంటి చర్య తీసుకోనందున ఆ విషయం శ్రీ యం శరభారెడ్డిగారు నెల్లూరు జిల్లా కలెక్టరుకు కందుకూరు రెవిన్యూ డివిజనల్ ఆఫీసరుకు టెలిగ్రాముల ద్వారా తెలియజేశారు ఎవరూ ఎలాంటి చర్య తీసుకోనందున కోయించిన యీతమెల్లెలను గ్రామ మునసబు, ఆర్ ఐ లు లారీ ద్వారా మూడు లారీల యీతమెల్లెలు వినుకొండతాలూకాకు చేర్చారు. 29-12-62 యీతమెల్లెల పాట కూడా జరగలేదు. కారణం తెలియదు అందువల్ల ప్రభుత్వం అనేది ఒకటుందో లేదో తెలియజేయాలని ప్రార్థన

మట్టా శరభారెడ్డి,
నెల్లూరు జిల్లా కమ్యూనిస్టు సమితి సభ్యుడు, మారెళ్ళ

అర్హతలు చాలని తెలుగు పండితుల జీతాలు

ఆర్యా,

1-11-1958 నుండి ఉపాధ్యాయుల జీతములు, ఎన్ జి ఓ లందరితో పాటు పే కమిటీ వలన సవరింపబడిన విషయం, 24-6-1959 జి. వో నెం 1044వలన అందరికీ విదితమే అయితే పై జి వో. లో పేకమిటీ వలన, రివైజ్డు కానటువంటి కొందరి ఉద్యోగుల వేతనములు, ప్రభుత్వమువలన, 15-12-1960 జి. వో నెం 2508 యందు రివైజ్డు అయినట్లు ప్రకటింపబడింది.

అందు 11 వ సంఖ్య గాని, అర్హతలేని తెలుగు పండితులకు, మొదటి నుండి, నిర్ణీత వేతనము రు. 40/- అందేను ఈ నిర్ణయ వేతనమునకు మారుగా 41-2-65 స్కేలు రివైజ్డు కాబడింది. మరియు యిట్లు రివైజ్డు అయినవేతనము అందరితో బాటు వీరికికూడ 1-11-1958 నుండి వర్తించునని, ఉల్లేఖింపబడింది.

ప్రస్తుతము, జిల్లా పరిషత్తుల ఆధ్వర్యమున నడపబడు ఉన్నత, మాధ్యమిక పాఠశాలలయందు, ఈఅర్హతలేని తెలుగు పండితులే ఎక్కువగ పనిచేయుచున్నారన్న విషయము, పరిషత్తు అధికారులకు విద్యాధికారులకు బాగుగా తెలిసిన విషయమే. ఈఅర్హతలేనివారి విద్యార్హతలు, కనిష్ఠం యింటర్మీడియెట్ నందు తెలుగు స్పెషలు అయియుండవలెను వీరు దాదాపు 10 ఏండ్లనుండి ఈ తాత్కాలికపు ఉద్యోగములు చేయుచున్నారు. వీరు ప్రతి సంవత్సరము వేసంగి సెలవులలో, ఉద్యోగములనుండి తొలగింపబడి, తిరిగి పాఠశాలలు తెరచిన రెండుమూడు నెలలకు మరల నియమింపబడుట పరిపాటి

వీరిలో కొందరు వయోపరిమితిదాటినను, ఉన్నతగ్రా ఉద్యోగము లభింపనందున యీ తాత్కాలిక వుద్యోగముమీదనే ఆధారపడి 5 - 6 ఏండ్లనుంచి పనిచేయు చున్నారు. వీరు అర్హతగల పండితులు కావడానికి ఏలాంటి అవకాశము లేదు మద్రాసు యూనివర్శిటీవారు యిలాటి వారికి విద్వాన్ పరీక్షలకు, ప్రైవేటుగా హాజరగుటకు అవకాశము ముంచియుండిరి. ప్రస్తుతము తిరుపతి యూనివర్శిటీవారు అట్టి అవకాశముంచ నందువలన, వీరు ఏనాటికీ అర్హతగల పండితులు గాజాలరు.

మొదటినుండి ఫిక్సుడ్ వేతనము రు 40 కల వీరికి, రివైజ్డు స్కేల్సు ప్రకారము రు. 41-2-65 గా నిర్ణయించుటవలన, యిప్పటికిమాత్రము వీరికి ఫిక్సుడ్ వేతనము గాక, 12 ఏండ్ల పిమ్మట ఏ ఫిక్సుడ్ వేతనంగా నే నిల్చిపోవున వెడి అభిప్రాయముచే ఏటా రెండురూపాయలు అభివృద్ధి సూచకముగ వేతనము నిర్ణయించినారు. ఈ 12 ఏండ్లకు వు 1958 నుంచి 1970 వరకు ఈ విధముగ వీరికి ఒక అవధిని నిర్ణయించి, అంతవరకు సర్వీసు నందుండుచుకొనుటకు అవకాశము కల్పించినారు.

దీనిని గమనింపక పరిషత్తులు ముందటిలాగున, వీరిని వేసవి సెలవులలో ఉద్యోగమునుండి తొలగించుట విచారకరమని అట్లు చేయకూడదని, అట్లుతొలగించుటవల్ల, వీరికిని రివైజ్డు కాబడిన గరిష్ఠ పరిమితి రు 65 లు పొందజాలరని, కాబట్టి వీరిని కనిష్టము 12 ఏండ్ల వరకైనా సర్వీసులో ఉంచవలెనని, అప్పటికి అర్హతగల పండితుల నివ్వత్తిని బట్టి వీరిని తొలగించవచ్చునని, కనిష్టము వీరితో యిదే ఉద్యోగములపై ఆధారపడి 1958 నుండి పనిచేయుచున్న వారికైనను, రివైజ్డు స్కేల్సు పేరుకు 12 యేండ్లు సర్వీసుతో ఉంచుకొని, యింక్రిమెంట్సు వర్తింపచేయవలెనని, అట్లు గానిచో, 1931 నవంబరు నుండి (జి వో 426 ప్రకారము 10 స్కేలు రు 70+10 లు పొందుటకు అర్హతలేకపోవునని డి. పి. ఐ కి తెలుపబడింది.

అందుచే ఇప్పటికైనా విద్యాధికారులు, ఈ ఉద్యోగులవిషయంలో, సముచితమైన ఆదేశము నొసంగ ప్రార్థించు చున్నాను.

ఇట్లు,
జి కొండప్ప,
తెలుగుపండితుడు, పెద్దవడుగూరు

విద్యుత్కార్మికులలో శ్రీ వేముల జగన్నాధరావు తప్పుడు ప్రచారం

ఆర్యా,

ఆంధ్రప్రదేశ్ జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు ప్రధాన కార్యదర్శిగా వుంటున్న శ్రీ వేముల జగన్నాధరావు గారు, ఇతర కార్మిక సంఘాల విషయంలో ఎటువంటి దుష్పాత్ర వహిస్తున్నారో విద్యుచ్ఛక్తి శాఖలోనున్న కార్మిక సంఘాల విషయంలో కూడా అటువంటి విచ్ఛిన్నకర పాత్రనే వహిస్తున్నారు వీరు విద్యుచ్ఛక్తి శాఖలోనున్న పోటీ యూనియన్‌కు నాయకత్వం వహిస్తున్నప్పటి నుండి ఎన్ని తప్పుడు ప్రచారములు చేస్తున్నారో లెక్కలేదు

గత సంవత్సరం (1962)లో రిట్రెంచిమెంటు వచ్చినప్పుడు ఛీఫ్ యింజనీరును కలిశామని, అందరిని ప్రాజెక్టులలోకి తీసుకుంటారని పత్రికా ప్రకటన యిచ్చారు. కాని తీసికోవడం అనేది ఎక్కడా జరగలేదు తర్వాత మంత్రితో మాట్లాడాం, మంత్రి మేము చెప్పినట్లు చేస్తానన్నారని పేపరు ప్రకటన యిచ్చారు. అది జరగలేదు మొన్న ఈమధ్య మంత్రితో త్రైపాక్షిక సమావేశం ఏర్పాటు చేశామని దానిలో కంబైండ్ సీనియారిటీ తయారు చేయించి తీసివేసిన వారి సమస్యను పూర్తి పరిష్కారం చేస్తామని యింకొక ప్రకటన యిచ్చారు అసలు మీటింగే జరగలేదు కాబట్టి సమస్య పరిష్కారం అనే ప్రశ్నే లేదు ఇటువంటి తప్పుడుప్రచారం చేసి వారి అనుయాయులను, యూనియన్ పేర ఎన్ని డబ్బులు వసూలుచేశారో కొద్దిమందికి తెలియకపోదు.

ఈమధ్యనే విశాఖ సీలేరు వెళ్ళి అక్కడ వారి యూనియన్‌లో సభ్యులుగా చేర్పిస్తే అరెస్టులు చేయిస్తామని తాము ప్రజారక్షణ కమిటీలో సభ్యులుగా ఈ మాటలు చెబుతున్నామని, కార్మికుల కోర్కెలు తీరాలంటే, కాంగ్రెసు బలపరుస్తున్న ఐ. యన్. టి. యు. సి. లో చేరవలెనని చెప్తూ తమ సంఘాన్ని బలవత్తరం చేసుకొనుటకు ప్రయత్నిస్తున్నారు.

నేటి దేశ ఆత్యయిక పరిస్థితులలో కార్మికవర్గం యావత్తూ ఐక్యంగా నిలబడి దేశరక్షణ కృషిలో పాల్గొనాలనీ, కార్మికులు దేశభక్తియుతంగా యుండాలని ప్రధాన మంత్రి విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా దేశంలోని నాల్గు ప్రధాన కార్మిక సంస్థలు, యజమానులు ప్రభుత్వం పాల్గొని పారిశ్రామిక శాంతి తీర్మానాన్ని చేశారు. కాని తద్విరుద్ధంగా శ్రీ జగన్నాధరావుగారు, తమ స్వార్థంకోసం కార్మికులలో ఈ చీలికలు తెచ్చి రెచ్చగొట్టడం ద్వారా దేశరక్షణ కృషికి తోడ్పడడానికి బదులు, తూట్లు పొడిచినవారవుతున్నారు.

మరి ఇటువంటి ప్రచారాలు చేసేవారి చర్యలను ప్రభుత్వం గమనిస్తుందా? గమనించి నట్లయితే ఏమి చర్యలు తీసుకుంటుంది? ఇప్పటికి ఏమీతీసికోనిపోయి నట్లయితే ఇటువంటి ప్రచారాలను ఇప్పటికైనా అరికట్టవలసినదిగా ప్రభుత్వానికి నా విజ్ఞప్తి.

ఇట్లు,
"ఒక విద్యుచ్ఛక్తి కార్మికుడు"

వ్యవసాయ వస్తు ధరలు

విజయవాడ, జనవరి 23

విజయవాడ రీజినల్ అసిస్టెంట్ మార్కెటింగ్ ఆఫీసర్ నేడు అందజేసిన ఉత్పత్తిదారుల నుండి కొనుగోలుచేయు టోకు ధరలు. (ఒక క్వింటాల్ 100 కిలోగ్రాములు, లేక 220½ పౌనులు)

ధాన్యం

సంబర్లు	విజయవాడ	రు. 48-50	36-00
,,	కాకినాడ	42-76	35-19
అక్కుళ్ళు:	విజయవాడ	36-50	33-00
,,	తాడేపల్లిగూడెం	3 -87	31-57
,,	కాకినాడ	38-15	31-57
,,	ఆముదాలవలస		30-33
సన్నకృష్ణ కాటుకలు:			
	తాడేపల్లిగూడెం	36-34	32-57
సన్నాలు:	ఆముదాలవలస		32-68
మొలగొలుకులు:	నెల్లూరు		44-13

మిల్లు బియ్యం

సంబర్లు	విజయవాడ		రు. 75-25
,,	ఆముదాలవలస		52-57
అక్కుళ్ళు:	విజయవాడ	58-50	48 50
,,	తాడేపల్లిగూడెం	56-76	1-35
,,	కాకినాడ	56-93	48-28
,,	ఆముదాలవలస		50-00
సన్నకృష్ణ కాటుకలు:			
,,	తాడేపల్లిగూడెం		62-16
సంబర్లు	కాకినాడ	69-66	55-10
,,	చిత్తూరు		77-78
మొలగొలుకులు:	నెల్లూరు		68-75

వేరుశనగ

కాయలు	విజయవాడ	రు. 61-50
,,	నంద్యాల	—
,,	ఆదోని	55-75
,,	విజయనగరం	51-19
పప్పు	విజయవాడ	83-00
,,	నంద్యాల	—
,,	ఆదోని	75-00
,,	విజయనగరం	76-00
నూనె	విజయవాడ	156-00
,,	నంద్యాల	—
,,	ఆదోని	148-70
,,	విజయనగరం	155-56

అపరాలు

కందులు	విజయవాడ	రు. 40-00
,,	గుంటూరు	44-00
,,	ఆముదాలవలస	47-00
మినుములు:	విజయవాడ	70-00
,,	గుంటూరు	70-00
,,	ఆముదాలవలస	60-21
పెసలు	విజయవాడ	61-00
,,	గుంటూరు నల్లవి	—
,,	,, పచ్చవి	44-00
,,	ఆముదాలవలస	47-00
శనగలు:	విజయవాడ	50-00

జొన్నలు

నంద్యాల	38-00

బెల్లం

మొదటిరకం, అనకాపల్లి	రు. 50-29
మూడవరకం అనకాపల్లి	44-50
మొదటిరకం, చిత్తూరు	68-00
మూడవరకం ,,	58-00

జీడిపప్పు

వేటపాలెంలో:

	అమెరికన్‌రకం	రు. 477-27
,,	దేశవాళి	418-18
,,	బద్దలు	390-10
,,	ముక్కలు	295-45

మిర్చి

[illegible] రకం గుంటూరులో	రు. 300-00
[illegible] రెండవ రకం గుంటూరు	210-00

నెయ్యి

	పల్నాడు	దేశవాళి
గుంటూరులో	510-00	520-00

కొబ్బరికాయలు

వెయ్యింటికి ధరలు

	కొత్తవి.	పాతవి
విజయవాడ:	రు. 184-00	218-00
పాలకొల్లు	160-00	210-00
రాజమండ్రి:	150-00	200-00

పసుపు

దుగ్గిరాలలో	కొమ్ములు	రు 146-67
	[illegible]	151-14
కడపలో	కొమ్ములు	144-00
	దుంపలు	117-00

జనపనార

విజయనగరం	మొదటిరకం	61-62
	రెండవరకం	57-61
	మూడవరకం	49-60
ఆముదాలవలసలో	మొదటిరకం	57-83
	రెండవరకం	58-33
	మూడవరకం	46-66

కొలంబో సమావేశ ప్రతిపాదనలపై నెహ్రూ చర్చలు

న్యూఢిల్లీ, జనవరి 22

భారత-చైనా సరిహద్దు తగాదాపై కొలంబో ప్రతిపాదనలను సూత్రప్రాయంగా అంగీకరించడానికి భారత ప్రభుత్వం నిశ్చయించినట్లు నేడు ప్రధాని నెహ్రూ పార్లమెంటులోని కాంగ్రెసు, ప్రతిపక్ష నాయకులకు చెప్పినట్లు తెలుస్తోంది

ఈ తన నిర్ణయాన్ని సింహళ ప్రధాని శ్రీమతి సిరిమావో కు తెలియజేసినట్లు కూడా ఆయన చెప్పారు.

శ్రీ నెహ్రూ నేడు మధ్యాహ్నం జరిగిన కాంగ్రెస్ పార్టీ కార్యవర్గ సమావేశంలో కొలంబో ప్రతిపాదనలు, వాటిపై కొలంబో నాయకులు యిచ్చిన వివరణలు దాదాపు భారత ప్రభుత్వ వైఖరిని పోలివున్నాయనీ, అందువలన భారత-చైనాల మధ్య ముఖాముఖి చర్చలకు అవి ప్రాతిపదిక కావచ్చుననీ చెప్పినట్లు తెలుస్తోంది.

ఇదే విషయాన్ని ఆ తరువాత తనను కలుసుకొన్న పార్లమెంటులోని కమ్యూనిస్టేతర ప్రతిపక్ష నాయకులకు కూడా చెప్పినట్లు తెలుస్తోంది.

రేపు పార్లమెంటులో చర్చను ప్రారంభిస్తూ ప్రధాని నెహ్రూ ఈ ప్రతిపాదనలపట్ల ప్రభుత్వ అభిప్రాయాన్ని ప్రకటిస్తారని తెలుస్తోంది

తరువాత తనను వేరుగా కలుసుకొన్న కొంతమంది కమ్యూనిస్టు పార్లమెంటు సభ్యులకు కూడా శ్రీ నెహ్రూ కొలంబో ప్రతిపాదనలపై తన అభిప్రాయాలను వెల్లడించారు.

ప్రభుత్వం ప్రతిపాదించబోయే అధికార తీర్మానానికి ఎలాంటి సవరణలను తాము ప్రతిపాదించదలచలేదని కమ్యూనిస్టు సభ్యులు చెప్పినట్లు తెలుస్తోంది.

కమ్యూనిస్టులే కాక యితర ప్రతిపక్షాలవారు కూడా సవరణలు ప్రతిపాదించరాదనే విషయానికి అంగీకారం వెలిబుచ్చినట్లు తెలుస్తోం.

కాని సోషలిస్టుపార్టీ సభ్యుడు శ్రీ రామసేవక్ యాదవ్ పత్రికా విలేకరులతో యిలా అన్నారు:

"కొలంబో ప్రతిపాదనలను నిరాకరించాలని నేను రేపు ఒక సవరణను ప్రతిపాదించబోతున్నాను."

స్వతంత్రపార్టీ నాయకుడు శ్రీ యన్. జి రంగా యిలా అన్నారు.

"మేము ఎలాంటి సవరణను ప్రతిపాదించబోవడంలేదు. ఎందువల్లనంటే, ప్రభుత్వం ఎలాంటి క్రియాత్మకమైన తీర్మానాన్ని ప్రతిపాదించడంలేదు. కాని మేము కొలంబో ప్రతిపాదనకు సూత్రప్రాయంగా కూడా వ్యతిరేకం. ఈ విషయాన్ని మేము మా ప్రసంగాల్లో తెలియజేస్తాం"

ప్రధాన మంత్రిని కలుసుకొని మాట్లాడినవారిలో సురేంద్రనాథ్ ద్వివేది అటల్ బిహారీ వాజ్ పాయ్, యన్. జి. రంగా, రామసేవక్ యాదవ్, మహమ్మద్ ఇస్మాయిల్, త్రిదిబ్ కుమార్ చౌదరి, ఎ. డి. మణి, జయపాల్ సింగ్, ఫ్రాంక్ ఆంథోని, భూపేష్ గుప్త వున్నారు.

సైనికశాఖకు 100 మంది డాక్టర్లు సంసిద్ధం

రాష్ట్ర రక్షణ కమిటీ సమావేశంలో ముఖ్యమంత్రి వెల్లడి

హైద్రాబాద్, జనవరి 22

సైనికశాఖలో పనిచేయడానికి రాష్ట్రంలో నూరుమంది డాక్టర్లు తమ పేర్లు నమోదు చేయించుకొన్నారనీ, దేశంలోకెల్లా యింతయెక్కువసంఖ్యలో డాక్టర్లను పంపడానికి సిద్ధమైనది ఒక్క ఆంధ్రప్రదేశ్ మాత్రమేనని, రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి నేడిక్కడ రాష్ట్ర ప్రజారక్షణ మండలి కార్యవర్గ సమావేశంలో చెప్పారు.

ఈ సమావేశం నేటి ఉదయం 11 గంటలకు ముఖ్యమంత్రి నివాస భవనంలో జరిగింది. సమావేశానికి ముఖ్యమంత్రి అధ్యక్షత వహించారు.

ఆంధ్రప్రదేశ్ లో దేశరక్షణనిధికి ఇప్పటికి వసూళ్ళయిన మొత్తం సంతృప్తికరంగా ఉన్నదనీ, వసూలైన నిధిలో ఎక్కువభాగం మధ్య, పేద తరగతుల ప్రజలనుండే వచ్చిందని చెప్పారు. ఈ సందర్భంగా ఆయన నిజాం చక్కెర ఫ్యాక్టరీ కార్మికు లిచ్చిన విరాళాన్ని ప్రశంసించారు.

హైద్రాబాద్ నగరంలో ఆశించినంత మేరకు రక్షణనిధి వసూలు కాలేదని, నగరంలో ఇప్పటికి సుమారు రు 25 లక్షలు మాత్రమే వసూలైందని, ఫిబ్రవరి 15 నుంచి నెలాఖరుదాకా నగరంలో ప్రత్యేక రక్షణనిధి వసూళ్ళ కార్యక్రమం నిర్వహించబడుతుందని ఆయన పేర్కొన్నారు.

అత్యవసర పరిస్థితిదృష్ట్యా వివిధశాఖలపై అజమాయిషీ జరుపుతూ, ఆయా శాఖల కార్యక్రమాలను సమన్వయం చేయడంకోసం, తాను ఇప్పటిదాకా నిర్వహిస్తూ వచ్చిన శాఖలను యితరులకు అప్పగించడం జరిగినట్లు ఆయన తెలియజేశారు.

ఈ సందర్భంగా ఆయన రాష్ట్ర రక్షణకమిటీ జారీచేయతలపెట్టిన రక్షణ బ్యాడ్జీలను సభ్యులకు చూపించారు.

అనంతరం సంక్షేమం, ధరలు, ఉత్పత్తి మున్నగు విషయాలపై సబ్ కమిటీలు తయారుచేసిన రిపోర్టులను కమిటీ పరిశీలించింది. జాతీయ వలంటీరు దళాలు, రైఫిల్స్, హోం-గార్డుల ఏర్పాట్లు మున్నగు విషయాలనుకూడా కమిటీ పరిశీలించింది

వచ్చే సమావేశాన్ని మార్చి నెలలో జరపడానికి కమిటీ నిర్ణయించింది.

చైనా అధీనంలోని మన యుద్ధ ఖైదీలు

బాగానేవున్నారని రాజ్యసభలో మంత్రి చావన్ వెల్లడి

న్యూఢిల్లీ, జనవరి 22

చైనావద్ద యింకా మిగిలివున్న భారతీయ యుద్ధఖైదీలను అప్పజెప్పవలసిందిగా భారత ప్రభుత్వం లాంఛనంగా ఎలాంటి అభ్యర్థనను చేయలేదని నేడు రాజ్యసభలో ఒక ప్రశ్నకు సమాధానంగా రక్షణమంత్రి శ్రీ వై. బి. చావన్ తెలియజేశారు.

ప్రస్తుతానికి అలా అభ్యర్థించదలచలేదని కూడా ఆయన చెప్పారు.

ఈ ఖైదీలను విడుదల చేయడానికి సిద్ధపడేదీ లేనిదీ ఏలాంటి సూచనను ఇంతవరకూ చైనా కనపరచలేదన్నారు.

భారత ప్రభుత్వానికి అందిన సమాచారంమేరకు మన ఖైదీలను బాగానే చూస్తున్నట్లు తెలుస్తున్నదన్నారు.

ఆహార పార్సెళ్ళను, బట్టలను పంపితే వారికి అందజేయటానికి, కుటుంబ సభ్యులతో వారు ఉత్తరప్రత్యుత్తరాలు జరుపుకొనేందుకు చైనా ప్రభుత్వం అంగీకరించింది.

శ్రీ గురుపాదస్వామి అడిగిన ప్రశ్నకు చావన్ జవాబు చెపుతూ మొత్తం ద చైనా ప్రభుత్వం తమ స్వాధీనంలో న్న భారతీయ సైనికులకు సంబంధిం సమాచారాన్ని అంతర్జాతీయ రెడ్ క్రాస్ సంఘం వారికి, భారతీయ రెడ్ క్రాస్ సంఘంవారికి అందజేస్తున్న తెలిపారు.

ఇది అప్రకటిత యుద్ధమే అయినప్ప వారిని యుద్ధఖైదీలుగానే చైనా ణించి, తగిన సౌకర్యాలను కల్గ న్నదని కూడా శ్రీ చావన్ చెప్పారు. భారతీయ ఖైదీలను చైనా ప్రభుత్వం గరికంగా చూస్తున్నదని వస్తున్న ర్తలు నిజమేనా అని ప్రశ్నించగా ని అనాగరికంగా చూసే సమస్యే నీ, మనకు అందిన సమాచారాన్ని వారిని బాగానే చూస్తున్నట్లు స్తున్నదనీ శ్రీ చావన్ తెలిపా.

గర్భ నిరోధానికి రష్యా మాత్ర

మాస్కో, జనవరి 22

సోవియట్ గప్యా శాస్త్రజ్ఞులు గర్భనిరోధానికి కనిపెట్టిన "లూథెన్యన్" అనే రసాయనిక మాత్ర ఇతర మాత్రలన్నిటికంటె కూడా బాగా సమర్థవంతంగా పనిచేస్తుందని సోవియట్ వార్తాసంస్థ 'టాస్' నేడు ప్రకటించింది.

ఈమాత్రను 390 మందికి ప్రయోగించిచూడగా 377 కేసుల విషయంలో సమర్థవంతంగా పనిచేసినట్లు రుజువయిందని, దీని ప్రయోగంవల్ల ఎలాంటిదుష్ఫలితాలు కలగలేదని ఈ వార్తాసంస్థ తెలియజేసింది

ఆంధ్రలో రెండు కోట్లకు పైగా రక్షణ నిధి వసూలు

హైద్రాబాద్, జనవరి 22

రాష్ట్రంలో దేశరక్షణ నిధికి ఇప్పటికి రు. 2 కోట్లకు పైగా వసూలైందని రాష్ట్ర ప్రభుత్వ అధికార ప్రతినిధి ఒకరు నేడిక్కడ వెల్లడించారు

నిజామాబాద్, వరంగల్, మెదక్ జిల్లాలు తమకు ప్రత్యేకించిన కోటాలకు మించి వసూళ్ళు జరిపాయని ఆయన అన్నారు.

జనవరి 26 నాటికి రాష్ట్రంలో రు. 3½ కోట్లు వసూలు చేయవలసివుంది.

భారీవిద్యుత్ పరికరాల ఫ్యాక్టరీ తరలింపుకు కుటిలయత్నం

శ్రీ నీలం రాజశేఖరరెడ్డి విమర్శ

హైద్రాబాద్, జనవరి 22

రామచంద్రపురం వద్ద నిర్మించ తలపెట్టిన భారీవిద్యుత్ పరికరాల ఫ్యాక్టరీనిర్మాణ కార్యక్రమాన్ని నిలుపుదలచేసి, నూరు మెగావాట్ టర్బైన్లను ఉత్పత్తిచేసే పెద్దఫ్యాక్టరీని ఏర్పాటుచేయుటం కోసమే ఈపని నిలుపుదలచేస్తున్నారని చెప్పటం ఈపథకాన్ని బుట్టదాఖలా చేయడానికో లేక మరో ప్రాంతానికి తరలించడానికో అనే వాస్తవవిషయాన్ని మరుగుపరచడానికి మాత్రమేనని ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టుసమితి కార్యదర్శి శ్రీ నీలం రాజశేఖరరెడ్డి నేడొక ప్రకటనలో విమర్శించారు.

శ్రీ రాజశేఖరరెడ్డి తన ప్రకటనలో యింకా యిలా పేర్కొన్నారు:

భారీ విద్యుత్ పరికరాల పథకానికి సంబంధించినవార్త వాస్తవంగా విస్మయకరంగా ఉంది నూరు మెగా వాట్ టర్బైన్లను ఉత్పత్తి చేయగల పెద్ద పరిశ్రమను ఏర్పాటు చేయుటంకోసం ఈ ఫ్యాక్టరీ నిర్మాణ కార్యక్రమాన్ని జాగుచేస్తున్నామని చెప్పినంతమాత్రాన మనం మోసపోము ఈ ఫ్యాక్టరీ నిర్మాణాన్ని బుట్టదాఖలా చేయడానికిగాని, లేదా ఈ పథకాన్ని దేశంలో మరో ప్రాంతానికి తరలించడం కోసంగాని కప్పుతున్న మేలిముసుగు మాత్రమే. అలా కానట్లయితే చివరకు నిర్మాణంలో వున్న ఉద్యోగుల వసతి గృహాలు, హాస్టలు నిర్మాణాన్నికూడా మధ్యలో ఆపివేయవలసిన పరిస్థితి ఎందుకొచ్చిందో అర్థం కావటంలేదు. వాస్తవంగా టర్బైన్ల పరిమాణం ఎంత వుండాలనేదానికి, నిర్మాణ కార్యక్రమాల నిలిపివేతకు బొత్తిగా సంబంధమే లేదు.

రాష్ట్రంలో పరిశ్రమలు నెలకొల్పి పారిశ్రామికంగా రాష్ట్రాన్ని అభివృద్ధి చేసే విషయంలో కేంద్ర ప్రభుత్వం ఎల్లప్పుడూ ఆంధ్రప్రదేశ్ పట్ల చిన్న చూపు చూస్తోంది. కేంద్ర ప్రభుత్వం నిజమైన జాతీయ దృక్పథం ప్రదర్శించనంతకాలం, దేశంలో అభివృద్ధి విషయంలో ఒక ప్రాంతానికి-మరొక ప్రాంతానికి మధ్య వున్న హెచ్చుతగ్గులను తగ్గించడానికి ప్రయత్నించనంతకాలం పారిశ్రామికంగా వెనకబడి వున్న ఆంధ్రప్రదేశ్ లాంటి ప్రాంతాలు వెనకబడే వుంటాయి అలాంటప్పుడు జాతీయ సమైక్యతపై చెప్పే కబుర్లన్నీ కేవలం వంచనగానే పరిగణించబడతాయి.

అందుచేత రాష్ట్ర ప్రజానీకం ఈ సమస్యపై మేల్కొనవలసియున్నది. ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ప్రజలనుండి విశ్వాసం నిల్పి, వారికి వాస్తవ విషయం మొత్తం తెలియజేయాల్సిన అవసరం ఉంది. రాష్ట్ర ప్రభుత్వమూ, రాష్ట్ర కాంగ్రెస్ కూడా రామచంద్రపురం వద్ద నిర్మాణంలోవున్న భారీ విద్యుత్ పరికరాల పరిశ్రమకు కేంద్రం తలపెట్టిన ఈ ఘాతుకాన్ని విరమించుకోవాలని బహిరంగంగా డిమాండు చేయాలి

ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ఈ పని చేయడానికి సాహసిస్తుందా?

రు. 15 వేలు విలువ చేసే విదేశీ దొంగసారా పట్టివేత

చిలకలూరిపేటవద్ద సంఘటన

చిలకలూరిపేట, జనవరి 22

సెంట్రల్ ఎక్సైజ్ ఆఫీసర్లు అందజేసిన సమాచారం ఆధారం చేసుకొని, ఇక్కడ ప్రొహిబిషన్ సబ్ ఇన్ స్పెక్టర్ శ్రీ ఎ. వి రావు 21 అర్ధరాత్రి నెల్లూరు వైపునుంచి విజయవాడ వైపు వెడుతున్న ఎ. పి. ఎస్ 2472 నంబరుగల లారీను ఇక్కడ ఆపి వెదకి, అందులోవున్న సుమారు 15 వేల రూపాయల విలువచేసే 980 సీసాల విదేశీ దొంగసారాయి పట్టుకొన్నారు ఈ సీసాలు గోనెసంచులలో చుట్టివేసి, ముందుసీట్ల అడుగుభాగంలో దాచబడ్డాయి. లారీలోవున్న ఇద్దరు నెల్లూరు వాస్తవ్యులను కూడా అరెస్టు చేశారు.

ఇటీవల సంవత్సరాలలో ఇంత పెద్దయెత్తున జరిగిన విదేశీ దొంగసారాయి కేసుల పట్టివేతలలో ఇదొకటట. కేసు దర్యాప్తు ఇంకా జరుగుతోంది. త్వరలో నర్సరావుపేట సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టులో ఛార్జిషీటు దాఖలు చేయబడుతుందని తెలుస్తోంది. కేసు దర్యాప్తు విషయంలో సాయపడ్డం కోసం జిల్లా ప్రొహిబిషన్ ఆఫీసర్ శ్రీ ఆర్ సుబ్బారావుగారు ఇక్కడ మకాం వేశారు.

వచ్చే ఆర్థిక సంవత్సరాంతానికి 200 కో-ఆపరేటివ్ హోల్ సేల్ సొసైటీలను ఏర్పాటు చేసేందుకు కమ్యూనిటీ డెవలప్ మెంటు డిప్యూటీ మంత్రి శ్రీ శ్యామ్ ధర్ మిశ్రా నేడు పార్లమెంటులో వెల్లడించారు.

హోషియార్ సింగ్ మరణ ఉదంతం

ఆయనపై చైనావారు అత్యాచారం జరిపినట్లు గుర్తులేమీ లేవని శ్రీ నెహ్రూ

న్యూఢిల్లీ, జనవరి 22

పోరాట విరమణ జరిగిన తరువాత బ్రిగేడియర్ హోషియార్ సింగ్ ను కాల్చినట్లు సరియైన సమాచారం లేనందున చైనా ప్రభుత్వానికి భారత ప్రభుత్వం అసమ్మతి తెలిపేస్థితిలో లేదని ప్రధాని నెహ్రూ నేడు రాజ్యసభలో శ్రీ నిరంజన్ సింగ్, తదితరులు అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పారు

"చైనీయులనుండి మాత్రమే ఆ వివరాలను తెలుసుకోగలం. ఇంకొకరెవ్వరూ అక్కడలేరు పోరాటవిరమణ ఏకపక్షంగా జరిగింది పోరాటవిరమణకు వ్యతిరేకంగా వారు ప్రవర్తించారని చైనా ముందు మనం ఈ విషయాన్ని పెట్టలేం విన్నాం. నవంబరు చివరిదశలో ఇటువంటి సంఘటనలు చాల జరిగినవి,"

ఏ పరిస్థితులలో ఉభయుల మధ్య కాల్పులు జరిగి బ్రిగేడియర్ హోషియార్ సింగ్ కాల్చివేయబడ్డారో సరియైన సమాచారంలేదు. ఎందుచేతనంటే అసలు పోరాట విరమణను ప్రత్యేకంగాగుర్తించనప్పుడు మనం అసమ్మతి తెలియజేసే స్థితిలోలేం"

"ఈ విషయాలను గూర్చి సరియైన సమాచారం తెలుసుకోవటం కష్టం ఎందుచేతనంటే అది యుద్ధపరిస్థితి ఏమి సంభవించి, ఎవరుముందు కాల్పులు జరిపారో చెప్పటం కష్టం శ్రీసింగ్ నవంబరు 27 న కొంతమంది సైనికులకు నాయకత్వంవహించారు. చైనా సైనికులకు గిరికి మధ్య కాల్పులు జరిగినపుడు హోషియార్ సింగ్ గాయపడి, పట్టుబడ్డారు. గాయాల ఫలితంగా ఆ రోజునే ఆయన చనిపోయి ఉండవచ్చు. ఆయన శరీరాన్ని పరీక్షించగా అత్యాచారం జరిగిన గుర్తులేమీ లేవు" అని శ్రీ నెహ్రూ సప్లిమెంటరీ ప్రశ్నలకు జవాబు చెప్పారు.

హోషియార్ సింగ్ మరణానంతరాన్ని మన ఖైదీలు తెలియజేయలేదా అని శ్రీచంద్రశేఖర్ అడిగిన ప్రశ్నకు జవాబు చెబుతూ, శ్రీ సింగ్ దురదృష్టకరమైన మరణం పొందారనడంలో సందేహం లేదని ప్రధాని శ్రీ నెహ్రూ చెప్పారు. ఉభయ పక్షాలనుంచి కాల్పులు జరిగాయని, ఆ సందర్భంగానే శ్రీ సింగ్ మరణించారని ఒక వైపు కథనమని ఆయన అన్నారు.

శ్రీ సింగ్ చైనా సైనికులకు లొంగిపోయే నిమిత్తం చేతులెత్తి వారివైపు వెడుతున్న సమయంలో ఆయన్ను కాల్చి, చంపినట్లు తెలిసిన సమాచారం వాస్తవం కాదా అని ప్రశ్నించగా, మనకు తెలిసినంతవరకు అది యథార్థం కాదని, అయితే ఏ విషయం ఖచ్చితంగా చెప్పడానికి వీల్లేదని శ్రీ నెహ్రూ చెప్పారు.

అనుబంధ ప్రశ్నలకు జవాబు చెబుతూ ఇతరత్రా అందిన సమాచారాన్ని బట్టి ఉభయపక్షాలు పరస్పరం కాల్పులు జరుపుకొన్నాయనీ, అయితేముందు ఎవరు కాల్పులు జరిపారో చెప్పటం కష్టమని ఆయన వివరించారు. అయితే ఉభయ పక్షాలు కాల్పులు జరుపుకొన్న మాట వాస్తవమైనట్లు అక్కడున్న కొందరు వ్యక్తులు చెప్పారని శ్రీ నెహ్రూ పేర్కొన్నారు.

రష్యా అధ్యక్షునితో ఆర్. కె. నెహ్రూ భేటీ

మాస్కో, జనవరి 22

భారత ప్రభుత్వ విదేశాంగ వ్యవహారాలమంత్రిత్వ శాఖ ప్రధాన కార్యదర్శి శ్రీ ఆర్. కె. నెహ్రూ నేడు సోవియట్ అధ్యక్షుడు శ్రీ బ్రెజ్నేవ్ ను కలుసుకొని స్నేహపూర్వకమైన సంభాషణలను జరిపారని నేడిక్కడ టాస్ వార్తాసంస్థ ప్రకటించింది.

వారు సంభాషణలు జరుపుకొన్నప్పుడు మాస్కోలోని భారత రాయబారి శ్రీ టి. యన్. కౌల్ కూడా వున్నారు.

బీహారులో బొగ్గుగనులలో పనిచేసే కార్మికుల పిల్లల శ్రేయోర్థం గనుల సంక్షేమ సంస్థ వసతిగృహాలేర్పరచనున్నది.

"జాగృతమైన భారత జాతీయతకు చిహ్నం"

మాస్కో శతజయంతి ఉత్సవ సభలో స్వామి వివేకానందకు జేజేలు

మాస్కో, జనవరి 22

"భారతప్రజల జాగృతమైన జాతీయ భావానికి వివేకానంద పేరు ఒక చిహ్నమని" సోవియట్ శాస్త్రవేత్త ప్రెతపెడొసియేర్ నేడిక్కడ జరిగిన ఆయన శతజయంతి ఉత్సవసభలో తన జోహార్లు సమర్పించారని టాస్ వార్తాసంస్థ తెలుపుతోంది

ఇక్కడ ఆసియా ప్రజల సంస్థలో స్వామీ వివేకానంద శతజయంతి ఉత్సవాలను పెడోసియేవ్ ప్రారంభిస్తూ భారతీయ తత్వవేత్త, మత నాయకుడు అయిన వివేకానంద రష్యన్ ప్రజలకు ప్రియతముడని చెప్పారు.

విద్యావేత్తగా, మానవతా వాదిగా, తత్త్వవేత్తగా, శాస్త్రవేత్తగా వివేకానందను గురించి నాలుగు నివేదికలను సభలో చదివారు. సభకు సోవియట్ దేశానికిచెందిన ప్రముఖ చరిత్ర కారులు హాజరయ్యారు.

సోవియట్ చరిత్రకారుడు ఎరిచ్ కొమరావ్ మాట్లాడుతూ మతబోధకుడుగాను, రాజకీయ నాయకుడుగా ఒకేసారి చక్కగా వ్యవహరించి వివేకానంద ప్రపంచంలోనే యింతకుముందు ఎరుగని ఒక ప్రత్యేకతను సృష్టించగలిగారని ఉగ్గడించారు

మాస్కో యూనివర్సిటీలో కూడా వివేకానంద శతజయంతి ఉత్సవసభ జరిగింది.

ప్రాణాలొడ్డిన సైనిక కుటుంబాలకు భూమి

9 రాష్ట్రాలలో కేటాయింపు

న్యూఢిల్లీ, జనవరి 21

దేశ సరిహద్దులను సంరక్షించడంలో ప్రాణాలు అర్పించిన సైనికుల కుటుంబాలకు భూమిని ఇస్తామని ఇంతవరకూ 9 రాష్ట్రాలు ప్రకటించాయి.

ఆరాష్ట్రాలివి ఆంధ్రప్రదేశ్, గుజరాత్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఒరిస్సా, పంజాబు, రాజస్థాన్, ఉత్తరప్రదేశ్, హిమాచల్ ప్రదేశ్.

శ్రీ బి సి సేథ్ అడిగిన ప్రశ్నకు రక్షణమంత్రి లోక్ సభలో సమాధానం ఇస్తూ, మరణించిన సైనికులజాబితాను ఆయా రాష్ట్రప్రభుత్వాలకు పంపించవలసిందిగా ఉత్తర్వు లివ్వబడ్డాయన్నారు.

కార్మికుల ఉద్యోగ భద్రత సమస్య

పారిశ్రామిక వివాదచట్ట సవరణకు ప్రభుత్వం ఆలోచన

న్యూఢిల్లీ, జనవరి 22

పారిశ్రామిక కోర్టు లిచ్చిన కొన్ని తీర్పుల దృష్ట్యా కార్మికుల ఉద్యోగ భద్రతకు హామీ ఏర్పడేటట్లు పారిశ్రామిక వివాదచట్టాన్ని సవరించాలన్న ప్రతిపాదనను ప్రభుత్వం పరిశీలిస్తోంది.

ఈ విషయాన్ని శ్రీ నిరంజన్ సింగ్ అడిగిన ప్రశ్నకు సమాధానంగా, ప్రణాళికా ఉపమంత్రి శ్రీ సి. ఆర్. పట్టాభిరామన్ రాజ్యసభలో చెప్పారు ఈ సమస్య గురించి కేంద్రానికి ట్రేడ్ యూనియన్ సంస్థల నుండి విజ్ఞప్తిపత్రాలు చేరాయనీ, కేంద్రం రాష్ట్ర ప్రభుత్వాలను సంప్రతిస్తోందని ఆయన చెప్పారు

ఈ ప్రతిపాదనపట్ల యజమానుల నుండి కొద్ది వ్యతిరేకత వచ్చింది. కార్మిక మంత్రిత్వశాఖ టన్నింటినీ దృష్టిలోకి తీసుకుంటోందనీ, సాధ్యమైనంతత్వరలో సవరణ తెచ్చేందుకు న్యాయమంత్రిత్వశాఖతో సంప్రతిస్తోందనీ ఆయనన్నారు ట్రేడ్ యూనియన్లు చేసిన సూచనలను, తగిన శ్రద్ధతో పరిశీలించడం జరుగుతుందని ఆయన హామీ యిచ్చారు.

మద్యపాన నిషేధం అమలుకు ఒకే విధానం

మద్యపాన నిషేధం అమలు విషయంలో ఒక కేంద్ర విధానం రూపొందించబడింది. అందుకు అవసరమైన చర్యలను గురించి రాష్ట్రాలతో సంప్రతింపులు జరుగుతున్నాయనీ, శ్రీ పట్టాభిరామన్ నేడు రాజ్యసభలో చెప్పారు.

ఇటీవల ముఖ్యమంత్రుల సమావేశానంతరం, మద్యపాన నిషేధం నిబంధనల్లో ఏ విధమైన సడలింపయినా జరుగుతుందాఅన్న ప్రశ్నకు ఆయన సమాధానమిస్తూ నిబంధనల్లో ఎటువంటి సడలింపు ఉండకపోవచ్చునన్నారు

దానిపై అనుబంధ ప్రశ్నలు రాగా శ్రీ నెహ్రూ జోక్యం చేసుకొని "ఇది చాలా వివాదాస్పదమైన సమస్య. అటువంటి సమస్యపై భేదాభిప్రాయాలుంటాయి. వాటిని ప్రశ్నలూ, సమాధానాలూ తీర్చజాలవు" అన్నారు.

నెహ్రూ ప్రసంగం

(1 వ పేజీ తరువాయి)

చెప్పారు.

పోరాటం ఎంత కష్టమయినా, దీర్ఘమైనా అయినప్పటికీ, భారత భూభాగం నుండి చైనా వారిని వెళ్ళగొట్టాలనే భారత ప్రజల వజ్ర సంకల్పాన్ని ఈ తీర్మానం ధృవీకరిస్తున్నది.

భారతప్రభుత్వానికి సింహళ ప్రధాని తంతి

కొలంబో ప్రతిపాదనలపట్ల చైనా వైఖరిని తెల్పుతూ సింహళ ప్రధాన మంత్రి పంపిన తంతిని శ్రీ నెహ్రూ సభలోచదివి వినిపించారు ఈ ప్రతిపాదనలను చైనా సంపూర్ణంగా ఆమోదించలేదనేది ఈ తంతి వలన స్పష్టమవుతూందని శ్రీ నెహ్రూ అన్నారు.

అయినప్పటికీ కొలంబో ప్రతిపాదనలను గురించి భారత ప్రభుత్వం ఖచ్చితంగా ఏదో ఒకటి చెప్పవలసివుందని శ్రీ నెహ్రూ అన్నారు. "ఈ ప్రతిపాదనలు చైనా ప్రభుత్వంతో సంప్రతింపులు జరపడానికి దారితీస్తాయా, లేదా అనేది చైనా ప్రభుత్వం వాటిని ఆమోదించడంపై ఆధారపడివుంది" అన్నారు.

సరిహద్దుపై భారత-చైనాల కేర్పడిన భేదాభిప్రాయాలను హేగ్ లోగల అంతర్జాతీయ కోర్టుకు నివేదించడానికి గాని, లేదా చైనా అంగీకరిస్తే మధ్యవర్తిత్వానికి నివేదించడానికిగాని భారతదేశం సిద్ధమేనని శ్రీ నెహ్రూ లోగడ చేసిన ప్రతిపాదనను నేడు తిరిగి పునరుద్ఘాటించారు.

"సంప్రతింపులకు ప్రాతిపదిక ఏర్పడితే, ఈ సమస్య పరిష్కారం కావడానికి ఏ శాంతియుత పద్ధతి ననుసరించడానికయినా మనం సిద్ధంగా వున్నాం" అన్నారు శ్రీ నెహ్రూ.

కొలంబో ప్రతిపాదనల లక్ష్యం

కొలంబో ప్రతిపాదనలనూ, వాటిస్పష్టీకరణలనూ పరిగణనలోనికి తీసుకోవాలని శ్రీ నెహ్రూ సభవారిని కోరుతూ ఇలా అన్నారు:

"కొలంబో రాజ్యాలు భారత - చైనా వివాదంయొక్క మంచిచెడ్డల్లోకి పోలేదు. భారత-చైనా ప్రతినిధులమధ్య సంప్రతింపులకు మార్గాన్ని ఏర్పరచడమే వాటి ప్రతిపాదనలలక్ష్యం. అన్ని రంగాల్లోనూ 1962 సెప్టెంబరు 8 కు ముందున్న తమ స్థానాలకు చైనావారు ఉపసంహరించుకున్నట్లయితే చైనాతో భారతదేశం సంప్రతింపులకు సిద్ధమేనని పదే పదే భారతదేశం ప్రకటించింది. కొలంబో ప్రతిపాదనల ప్రకారం చైనా సెప్టెంబరు 8 కు ముందున్న తమ స్థానాలకు ఇంచుమించు ఉపసంహరించుకుంటుందన్నారు.

బర్మాసరిహద్దు ఒప్పందసూత్రం

(ప్రతిరంగంగురించి శ్రీ నెహ్రూ సభవారికి వివరిస్తూ) నేఫా ప్రాంతంలో హద్దు హిమాలయాల ఎత్తయినగుట్టచాలు అన్నారు. బర్మావిషయంలో చైనా ఎత్తయిన గుట్టచాలు సూత్రాన్ని సరిహద్దుగా ఆమోదించింది. సెప్టెంబరు 8 కు ముందు చైనావారలు ఆ హద్దునిదాటివచ్చారు. అంతకుముందు చైనా దళాలు లాంగ్జూను దౌర్జన్యంగా ఆక్రమించుకున్నాయి. ఆ తరువాత లాంగ్జూను ఉభయ పక్షాల్లో ఎవరూ ఆక్రమించుకోకూడదని సూచన వచ్చింది. స్పష్టీకరింపబడిన కొలంబో ప్రతిపాదనలు ఈ స్థితిని ఒక్క థాగ్లా గుట్ట మినహాగా, తక్కిన స్థితిని ధ్రువీకరించాయి. థాగ్లా గుట్టవద్ద భారతదేశానికి ఉన్నది ఒక్క ధోలా గస్తీకేంద్రం. లాంగ్జూ, థాగ్లా గుట్ట మిగిలివున్న ప్రాంతాలుగా కొలంబో ప్రతిపాదనలూ, వాటి స్పష్టీకరణలూ పేర్కొన్నాయి.

ఈ ప్రాంతాల్లో ఏర్పాట్ల విషయమై భారత-చైనాప్రభుత్వాలు పరిష్కరించుకోవలసి వుందని అవి చెప్పాయని శ్రీ నెహ్రూ అన్నారు.

ఆవిధంగా తూర్పురంగంలో, ఒక్క థాగ్లాగుట్ట, లాంగ్జూ మినహాయించి, తక్కిన ప్రాంతంలో సెప్టెంబరు 8 స్థితిని కొలంబో ప్రతిపాదనలు పునరుద్ధరించాయని శ్రీ నెహ్రూ ప్రకటించారు.

లడక్ రంగం గురించి శ్రీ నెహ్రూ యీ విధంగా వివరించారు:

లడక్ లో సెప్టెంబరు 8 కి పూర్వమున్న పరిస్థితిని కొలంబో ప్రతిపాదనలు పునరుద్ధరిస్తున్నాయి. ఫలితంగా, పార్లమెంటు సభ్యుల కందజేసిన మ్యాపుల్లో చూపినట్లు భారతదేశ గస్తీకేంద్రాలన్నీ పునరుద్ధరింపబడతాయి. చైనాకు చెందిన పాత గస్తీకేంద్రాలు అట్టిపెట్టుకుంటారు.

నేఫాలో భారత పరిపాలన పునరుద్ధరణ

శ్రీ నెహ్రూ అంతకుముందు, నేఫాలో చైనా ఉపసంహరణ, పౌరపరిపాలన పునరుద్ధరణను గురించి ప్రస్తావిస్తూ, యీ విధంగా చెప్పారు: "చైనావారు పూర్తిగా ఆ ప్రాంతాన్ని ఖాళీ చేసేవరకూ కిబిట్టూలో పౌరపరిపాలన వాయిదా వేయబడింది. లోహిత్ డివిజన్ లో వాలాంగ్ పునరాక్రమించుకోబడింది అక్కడినుండి పంపిన గస్తీదళం, కిబిట్టూ భారత భూభాగంలో చైనా సేనలను చూడలేదు. తవాంగ్, సరిహద్దు ప్రాంతాలమధ్య భారతపరిపాలననింకా విస్తరింప చేయలేదు.

"కామెంగ్ సరిహద్దు డివిజన్ లో, రాజకీయోద్యోగి జనవరి 21న తవాంగ్ వెళ్ళారు.

సుబన్సిరి డివిజన్ లో, చైనావారు అన్ని ప్రాంతాల నుండీ ఉపసంహరించుకున్నట్లు వార్తలు వచ్చాయి. వాట్బా, తాక్సింగ్, లిమెకింగ్ లను భారతసైన్యాలు ఆక్రమించుకున్నట్లు ప్రభుత్వానికి వార్త అందలేదు.

ఆ ఆలస్యానికి కారణం బహుశా వంతెనలు నాశనం కావడంవల్లనో, లేదా కొట్టుకుపోవడంవల్లనో కావచ్చు.

సియాంగ్ సరిహద్దు డివిజన్ లో చైనీయులు అన్ని ప్రాంతాలనుండి ఉపసంహరించుకున్నారు. మేచుకాలో భారత పరిపాలన పునస్థాపింపబడింది టూటింగ్ ఎప్పుడూ భారతీయుల అధీనంలోనే వుందన్నారు శ్రీ నెహ్రూ

రిపబ్లిక్ దినోత్సవ సందర్భంలో ఏర్పాటు చేయబడ్డ పార్లమెంటు సభ్యుల ప్రదర్శనలో స్వతంత్రపార్టీ పార్లమెంటు సభ్యులు పాల్గొనటంలేదని ప్రకటించారు.

ఉజ్జయిని మేజిస్ట్రేట్ కోర్టు ఫైళ్లు అగ్నికి ఆహుతి

ఉజ్జయిని, జనవరి 21

ఉజ్జయిని జిల్లా మేజిస్ట్రేట్ కోర్టులోని అనేక ఫైళ్లు అగ్నికి ఆహుతి అయ్యాయి. ఆ ఫైళ్ల బీరువాలలో పెట్టి తాళం వేశారనీ, కానీ అవి పూర్తిగా కాలిపోయినట్లు కోర్టుజవాను ఉదయం కనుగొన్నాడనీ పోలీసులు చెప్పుతున్నారు.

రక్షణనిధికి రు 10 వేలు గని కార్మికుల విరాళం

ధన్ బాద్, జనవరి 28

బ్లాండా బొగ్గుగని కార్మికులు తమ పిల్లల విద్యకోసం ప్రోగుచేసి నిల్వచేసిన 10 వేల రూపాయలను దేశ రక్షణ నిధికి సమర్పించారు. ఈ సొమ్మునువారు 1948 లో ధర్మనిధిగా ఏర్పాటుచేసుకున్నారు.

ఈ కార్మికుల పిల్లలచదువు, బాధ్యత మానేజిమెంటు స్వీకరించటం వలన ఈ సొమ్ము ఖర్చుకాకుండాగా మిగిలివుంది.

విజయవాడ మున్సిపాల్టీ:

మురుగు నివారణ పథకం మంజూరుకు నిరాకరణ

ప్రతిపక్ష ప్రతిపాదనకు కాంగ్రెస్ సభ్యుల వ్యతిరేకత

విజయవాడ, జనవరి 22

పట్టణంలోని పల్లపు ప్రాంతాలలోని వర్షపునీరు పోవడానికి ఆయాప్రాంతాలలో ఓపెన్ మెయిన్ కాలువలు నిర్మించడానికి చెత్త, నైట్ సాయిల్ ను త్వరగా శుభ్రపరచుటకు కావాల్సిన సాకెంజర్సు, ట్రైలర్లు, ట్రాక్టర్లు వసారాలకు రోడ్ల నిర్మాణానికి ఉద్దేశించబడిన నిధులనుండి రెండు లక్షల రూపాయలు కేటాయించాలని, మునిసిపల్ కౌన్సిల్ ప్రతిపక్ష నాయకుడు శ్రీ బొన్నం వీరరాఘవయ్య నేటి సాయంత్రం యిక్కడ జరిగిన మునిసిపల్ బడ్జెట్ సమావేశంలో ప్రసంగిస్తూ చెప్పారు.

సమావేశానికి అధ్యక్షులు శ్రీ యస్. ఎం. ఎ. ఖుద్దూస్ అధ్యక్షత వహించారు.

ఈ మేరకు ప్రతిపక్ష నాయకుడు ప్రవేశపెట్టిన సవరణ వీగిపోయింది. సవరణకు అనుకూలంగా 14 ఓట్లు, ప్రతికూలంగా 18 ఓట్లు వచ్చాయి కౌన్సిల్ లోని కాంగ్రెస్ సభ్యులంతా ఈ సవరణకు వ్యతిరేకంగా ఓటు చేశారు.

సత్యనారాయణ పురంలో రోడ్డు నిర్మాణం నిమిత్తం వందగజాల స్థలం సేకరించడానికి అయిదువేల రూపాయలు కేటాయించాలని బడ్జెట్టుకు కాంగ్రెస్ సభ్యుడు డాక్టర్ దమ్మాలపాటి రామారావు ప్రతిపాదించిన సవరణ పదిఓట్ల మెజారిటీతో నెగ్గింది. ఈ సవరణకు కాంగ్రెస్ సభ్యులు 11 మంది వ్యతిరేకంగా ఓటు చేశారు. ప్రతిపక్షంలోని ఒక సభ్యుడుకూడా సవరణకు వ్యతిరేకంగా ఓటు చేశాడు.

ఆమోదించిన సవరణతో 1963-64 సంవత్సరానికి మునిసిపల్ బడ్జెట్టును సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు

బందరు కాల్వపై అమెరికన్ ఆస్పత్రి దగ్గరలో, పబ్లిక్ వర్క్సు శాఖవారు సరియైన స్థలం నిర్ణయించిన స్థలములో రిక్షా బ్రిడ్జి కట్టటానికి 25 వేల రూపాయలు కేటాయిస్తూ కౌన్సిల్ మరొక తీర్మానం ఆమోదించింది.

ఇంద్రకీలాద్రి కొండపై సత్యనారాయణస్వామి ఆలయం దగ్గర నీళ్ళ రిజర్వాయరు కట్టుటకు 50 వేల రూపాయలు కేటాయిస్తూ మరొక తీర్మానం కూడా ఆమోదించారు.

పట్టణంలో విద్యుచ్ఛక్తి సరఫరా బాధ్యతను ప్రభుత్వంవారు మున్సిపాలిటీకి అప్పగించాలని కోరుతూ, ఈవిషయంపై ప్రభుత్వంవద్దకు రాయబారం వెళ్ళటానికి ఒక కమిటీని నియమిస్తూ కూడా కౌన్సిల్ తీర్మానించింది.

పట్టణంలో మంచినీటి సరఫరా అభివృద్ధికి తాత్కాలిక స్కీముక్రింద పాత గొట్టాలను తీసివేసి, కొత్తగొట్టాలు వేయటానికి రివైజుడు బడ్జెట్టులో రెండు లక్షల రూపాయలు, కొత్త సంవత్సరంలో 7 లక్షల రూపాయలు కేటాయించటానికి, ప్రజారోగ్యశాఖవారి వద్దనుండి గొట్టాలను అప్పుగా తీసుకొనటానికి సభ్యులు ఆమోదించారు.

బడ్జెట్టుపై శ్రీ వీరరాఘవయ్య చర్చను ప్రారంభిస్తూ, విజయవాడ మునిసిపాలిటీ అయినప్పటినుండి జనాభా ఏవిధంగా పెరుగుతూ వచ్చిందీ వివరించారు జనాభా పెరుగుదలతో బాటు పట్టణ విస్తీర్ణం పెరగలేదనీ, అందువలన జన సాంద్రత ఎక్కువగా ఉన్నదనీ తెలియజేశారు.

కొల్లాపూర్ లో మునిసిపల్ పనివారిమధ్య కలహాలు జరిగి 8 మందికి గాయాలు తగిలాయి.

కమ్యూనిస్టులపై చర్యలు తీసుకొన్న భారత్ మొదలగు దేశాల నాయకులపై విమర్శ

వారి లక్ష్యాలను శంకించవలసి వస్తున్నదని 'ప్రావ్దా'లో వ్యాసం

మాస్కో, జనవరి 22

ఆసియా, ఆఫ్రికా దేశాల్లో యిటీవల కమ్యూనిస్టుపార్టీలపై ఆయాదేశాల ప్రభుత్వాలు తీసుకొంటున్న చర్యలనుచూస్తే, "సోషలిజాన్ని నిర్మించే ఉద్దేశ్యం తమకుగలదనే ఆదేశాలముఖ్యనాయకుల ప్రకటనలను శంకించవలసి వస్తున్నదని" సోవియట్ కమ్యూనిస్టు పార్టీ పత్రిక "ప్రావ్దా" నేడు వ్రాసింది.

ఈ వ్యాసం "అబ్జర్వర్" సంతకంతో వెలువడింది.

ఈవ్యాసాన్ని వ్రాసిన "అబ్జర్వర్" ఇండియా, ట్యునీషియా, అల్జీరియా, ఐక్య అరబ్బు రిపబ్లిక్, మొరాకో, ఇరాక్ దేశాల్లో తీసుకోబడుతున్న కమ్యూనిస్టు వ్యతిరేక చర్యలను ఉదహరించాడు

ఈచర్యలు వలసపాలకులకు, సామ్రాజ్యవాదులకు మాత్రమే ఉపయోగ పడతాయనీ, కొత్తగా స్వాతంత్ర్యాన్ని సంపాదించుకొని అభివృద్ధి చెందుతున్న రాజ్యాలను సోషలిజం నుండి వేరుపరచడానికి ఈ చర్యలు ఉద్దేశించబడ్డాయని ఆ వ్యాసంలో వ్రాశాడు.

తవాంగ్ లో భారతీయ పౌరపరిపాలన

న్యూఢిల్లీ, జనవరి 22

నేఫాలోని తవాంగ్ పట్టణంలో భారత పౌరపరిపాలన పునస్థాపితమయినటు విదేశాంగ వ్యవహారాల మంత్రివర్గ ప్రతినిధి నేడిక్కడ చెప్పారు

అడిషనల్ రాజకీయోద్యోగి శ్రీ మోంగ్యా నిన్న తవాంగ్ కువచ్చి పరిపాలనా అధికారాన్ని తీసుకొన్నారు.

నేఫా సలహాదారుడు శ్రీ రుస్తుంజీ నేడు తవాంగ్ వెళ్ళారు.

ఆంధ్రకు ఉక్కు సప్లయిలో కోత

హైదరాబాదు, జనవరి 22

ఆంధ్రకు కేంద్రప్రభుత్వం కేటాయించిన ఉక్కు కోటాను కూడా తగ్గించింది సిమెంటు కోటాలోకూడా కోత పెట్టిన విషయం పాఠకులకు తెలిసిందే

ఉక్కు కోటాలో మూడవభాగం కోత పెట్టినట్లు కేంద్రం ఆంధ్ర ప్రభుత్వానికి తెలియ జేసింది

పాల కేంద్ర స్థాపనకు డెన్మార్కు సహాయం

న్యూఢిల్లీ, జనవరి 22

భారతదేశంలో పాలకేంద్రం నెలకొల్పడానికి సహాయపడేందుకు డెన్మార్కు ప్రభుత్వం సంసిద్ధతను తెలియజేసిందని ఆ సహకార అవకాశాన్ని గురించి పరిశీలనలో వున్నదని కేంద్ర వ్యవసాయమంత్రి శ్రీ రాం సుభాగ్ సింగ్ శ్రీ యశ్‌పాల్ సింగ్‌కు సమాధానంగా లోక్ సభలో చెప్పారు.

ప్రకటన

కృష్ణాజిల్లా తిరువూరు గ్రామవాస్తవ్యులు వందుల మోహనరావుగారి మామ మూర్తి సెలవు పుంచి కొంత సొమ్ము తీసుకొని వెళ్ళినారు వెంటనే ఆ సొమ్ము చెల్లించి సెకిలు తీసుకొని వెళ్ళవలసినదిగా కోరుచున్నాను.

నాగం కోటిలింగం
ఉసులబండ, కృష్ణాజిల్లా.

* * *

పంచాయతీ సమితి

అమృతలూరు

అమృతలూరు పంచాయతీ సమితి వీరి ఘాలోని పనులను నిర్వహించుటకు రిజిష్టర్డు కంట్రాక్టర్లుగా చేయుటకు ఒక్కొక్కరు రుసుము రు 2/- (ఇవరకు రెండు రూపాయలు) అమృతలూరు పంచాయతీ సమితివారికి చెల్లించి సర్టిఫికెట్లలో జతపర్చి, పనుల అనుభవము సాల్వెన్సీ సర్టిఫికెట్లుతోను, నిర్ణీతమైన అప్లికేషను ఫారముతో జతపరచి పంపగోరుచున్నాము

(సం.) వై వ్యాఘ్రకుమార్,
బ్లాక్ డెవలెప్‌మెంటు ఆఫీసరు,
అమృతలూరు.

* * *

గుంటూరులో 'నగర ట్రేడ్ యూనియన్ కౌన్సిల్'

ఏర్పాటు చేయడంకొరకు ఐదుగురితో ఆర్గనైజింగ్ కమిటీ నియామకం

గుంటూరు, జనవరి 22

శ్రీయుతులు కె ఎం లింగం జె జోషి వి గంగాధరరావు సి హెచ్ వందనం, కె ప్రసాదరావుగారు సభ్యులుగా "గుంటూరు నగర ట్రేడ్ యూనియన్ కౌన్సిల్" నిర్మాణంకొరకు ఒక ఆర్గనైజింగ్ కమిటీ ఏర్పాటుచేయబడింది

20 వ తేదీ మధ్యాహ్నం, గుంటూరు నగర కమ్యూనిస్టుపార్టీ కార్యాలయంలో నగర ట్రేడ్ యూనియన్ కార్యకర్తల సమావేశం జరిగింది సభను పట్టణ కార్మిక నాయకుడు శ్రీ కె యం లింగంగారు ప్రారంభించారు.

ఈ సమావేశంలో ప్రసంగిస్తూ, "సోషలిస్టు సమాజ నిర్మాణమే అఖిల భారత ట్రేడ్ యూనియన్ ధ్యేయం ఈ విషయం సంస్థ నియమావళిలో కూడ పొందుపర్చబడియున్నది అభివృద్ధి నిరోధకులను ఓడించడానికి కార్మికవర్గం దీక్షగా కృతనిశ్చయమైన ఉత్సాహంతో దేశరక్షణకు పూనుకొన్నందుకు ఆంధ్ర ప్రదేశ్ కార్మిక వర్గానికి నా హృదయపూర్వక అభినందనలను తెలియజేయుచున్నాను" అని ఎ పి.టి యు సి కార్యదర్శి శ్రీ జొన్నవిత్తుల సత్యనారాయణగారు కార్యకర్తలను ఉద్బోధించారు.

శ్రీ సత్యనారాయణగారు, తమ ప్రసంగంలో యింకా యిలావివరించారు:

"ఆంధ్రప్రదేశ్‌లోని కార్మికవర్గం దేశరక్షణ విషయంలో ఏ విధంగా ముందంజ వేసిందీ కేరళలోనుండీ కూడా మేము పరిశీలించాం విరాళములు యిచ్చుట, అధికోత్పత్తికి పూనుకొనుట, రక్తదానం చేయుట, అనేకమంది కార్మికులు సైన్యంలోను, సాంకేతికరంగాల్లోను చేరుట మొదలైన అనేక చర్యలద్వారా దేశరక్షణకు పూనుకొన్నందుకు నా అభినందనలు ఒక్క కేరళలోని కార్మికసోదరులే రక్షణనిధికి 7 లక్షల రూపాయలు విరాళం యిచ్చుట గమనార్హం. దేశం మనది. ధనవంతులది మాత్రమే గాదు".

తర్వాత ఆయన ఇటీవల జరిగిన త్రిపాక్షిక సమావేశం గురించి వివరించారు.

తర్వాత శాసనసభ్యులు శ్రీ కనపర్తి నాగయ్యగారు, ప్రముఖ న్యాయవాది శ్రీ [illegible] గారు ప్రస్తుతం కార్మికవర్గం అవలంబించవలసిన మార్గాలను గురించి వివరించారు.

రాష్ట్ర ప్రభుత్వంవారు ఏర్పాటు చేసిన దేశరక్షణ సంఘంలోను, ఉత్పత్తి సంఘంలోను అఖిల భారత ట్రేడ్ యూనియన్ ప్రతినిధులకు స్థానాలు కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ, శ్రీ జొన్నవిత్తుల ప్రవేశ పెట్టిన తీర్మానం ఆమోదించబడింది.

సభా ప్రారంభంలో, ప్రముఖ కమ్యూనిస్టు నాయకుడు శ్రీ పి జీవానందం గారి మరణానికి సానుభూతి తెలుపుతూ యం జె మోహనరావుగారు ప్రవేశ పెట్టిన తీర్మానాన్ని సభవారు లేచినిలబడి ఆమోదించారు (వి వి)

గుంటూరుకు శ్రీ కామరాజ్ ఆగమనం

గుంటూరు, జనవరి 22

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారికి రు. 5 ల నోట్లతో జరగనున్న తులాభారం సందర్భంగా 24 వ తేదీన జరిగే బహిరంగ సభకు అధ్యక్షత వహించే నిమిత్తం మద్రాసు రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ కె కామరాజ్ నాడార్ గారు గుంటూరు వస్తున్నారు

శ్రీ సంజీవరెడ్డిగారు 24 వ తేదీ ఉదయం 11 గంటలకు గుంటూరులోని ఎ సి కాలేజి విద్యార్థులసభలో కూడా ప్రసంగిస్తారు. (వి. వి.)

వ్యవసాయ విశ్వవిద్యాలయ స్థాపన వాయిదా?

డబ్బులేదని కేంద్రం సాకు

హైదరాబాద్, జనవరి 22

ఆంధ్రలో రాష్ట్రప్రభుత్వం స్థాపించనున్న వ్యవసాయ విశ్వవిద్యాలయాన్ని వాయిదా వేయాలని, జాతీయ అత్యవసర పరిస్థితి దృష్ట్యా ఇందుకు డబ్బు ఇవ్వలేమని కేంద్రం రాష్ట్ర ప్రభుత్వానికి తెలియజేసింది.

ఈ విషయం నేడు రాష్ట్ర వ్యవసాయ మంత్రి శ్రీ బలరామిరెడ్డి పత్రికా విలేకరులతో చెప్పారు

శ్రీ బలరామిరెడ్డి ఇంకా ఇలా అన్నారు.

"అయినప్పటికీ మేము ఈ విషయమై కేంద్రంపై ఒత్తిడిచేస్తూనే వున్నాము దక్షిణాదిలో స్థాపించబడనున్న వ్యవసాయ విశ్వవిద్యాలయం ఇదొక్కటే, దీనిపై సన్నాహాలుకూడ పూర్తి అయ్యాయి. ఈ దశలో ఈ పథకం విరమించుకోవడం సరికాదని చెప్పాము ఈ పథకానికి అమెరికాలోని రాక్ ఫెల్లర్ ఫౌండేషన్ సంస్థ, కన్సాస్ విశ్వవిద్యాలయం తగు పరికరాలు నిపుణులను పంపుతామని వాగ్దానం చేసిన విషయం కూడ కేంద్రం దృష్టికి తెచ్చాము"

దేశరక్షణ శక్తిని అధికం చేయాలి!

ముఖ్యమంత్రులకు ప్రధాని నెహ్రూ లేఖ

న్యూఢిల్లీ, జనవరి 22

భవిష్యత్‌లో ఏమి సంభవించినా ఆ పరిస్థితులను ఎదుర్కొని మనగలటందుకు మనం అన్ని రంగాలలోను బలపడాలని ప్రధాని నెహ్రూ నొక్కిచెప్పారు

కొద్ది రోజుల క్రితం ప్రధాని నెహ్రూ రాష్ట్ర ముఖ్యమంత్రులకు వ్రాసిన లేఖలో పైవిధంగా పేర్కొన్నారు.

ఈ ఉత్తరాన్ని కేంద్ర హోంశాఖ ప్రభుత్వ ఉన్నతాధికారులందరికి పంపింది

ప్రధాని నెహ్రూ వ్రాసిన ఉత్తరంలో ఇలా ఉంది:

"సరిహద్దులో నిత్యం ఘర్షణ జరుగుతున్నట్లు వార్తలు లేకపోవటంవల్ల, మన కార్యక్రమంలో మందకొడనం కొద్దిరోజులుగా కొంచెం మందగించినట్లు కనపడుతున్నది ప్రతిరోజు ఆందోళనాపూరిత సంఘటనలు జరగకపోవచ్చు అంత మాత్రాన దేశానికి ప్రమాదం లేదని అనుకోవటం పొరబాటు అవుతుంది.

మన దేశం విదేశాల అప్పుల మీద, ఆయుధాలమీద ఆధారపడి వుండదు మన శక్తి, మన ఉత్పత్తిమీదే ఆధారపడి ఉంటుంది దేశాన్ని బలవత్తరం చేయుటానికి పారిశ్రామిక ఉత్పత్తి శక్తిని పెంచటమే ఏకైకమార్గం అందువల్ల పారిశ్రామిక ఉత్పత్తిశక్తిని అధికం చేయాలి.

కొలంబో ప్రతిపాదనలను తిరస్కరించాలట

కమ్యూనిస్టేతర ప్రతిపక్షాల డిమాండు

న్యూఢిల్లీ, జనవరి 22

కొలంబో మహాసభ చేసిన సూచనలను తిరస్కరించి, భారత దేశ మిత్రులయిన ప్రజాస్వామిక దేశాలతో కలిసి చైనా దురాక్రమణను అంతమొందించాలని నేడిక్కడ ఏర్పాటు చేయబడ్డ ఒక బహిరంగ సభలో కమ్యూనిస్టేతర ప్రతిపక్షాల నాయకులు డిమాండ్ చేశారు

ఈ బహిరంగ సభకు ఆచార్య కృపలాని అధ్యక్షత వహించారు జనసంఘం, ప్రజాసోషలిస్టుపార్టీ, ఫార్వర్డ్ బ్లాక్, అకాలీదళ్, స్వతంత్రపార్టీలు ఈ బహిరంగ సభను ఏర్పాటు చేశాయి

ఈ బహిరంగ సభలో ఆమోదించిన తీర్మానంలో ఇలా వుంది:

కొలంబో ప్రతిపాదనలు ఆమోదించటం దేశ ప్రయోజనాలకు భంగకరం.

ఆ ప్రతిపాదనలను ఆమోదించటంవల్ల మన సంతత భూభాగాలను పోగొట్టుకోవటం అటుంచి మళ్ళీ చైనా దురాక్రమణకు ఈ ఒప్పందం ఉపయోగపడుతుంది"

ఇంకా ఆ తీర్మానంలో ఇలా వుంది:

కొలంబో ప్రతిపాదలను ఆమోదించినట్లయితే దురాక్రమణదారును వెళ్ళగొట్టడానికి అత్యంత ఉత్సాహశక్తిసంపన్నులైన ప్రజలకు ప్రభుత్వంయొక్క నమ్మకం సన్నగిల్లుతుంది మనమిత్రులకు మనయెడ అపనమ్మకం ఏర్పడుతుంది

ఈ సభలో ఆచార్య కృపలాని ప్రసంగిస్తూ "కొలంబో ప్రతిపాదనలు ఆమోదించటం అంటే ఇప్పటివరకూ 'చైనా సెప్టెంబరు 8 వ తేదీనాడున్న పోటుకు వెనక్కు తగ్గితేచాలు సంప్రతింపులకు అంగీకరిందం' అన్న స్థాయినుండి భారత దేశం క్రిందకిదిగివచ్చినట్లేన"ని అన్నారు

సంభాషణలకు భారత ప్రభుత్వం అంగీకరించవలసి వచ్చినా పెట్టుకపోతే దాని చెడుప్రభావం దేశంమీద పడితీరుతుంది కొలంబో ప్రతిపాదనలకు ఇంత ప్రాముఖ్యతనివ్వ నవసరం లేదని ఆయన అన్నారు

రెండవ ప్రపంచ యుద్ధకాలంలో హిట్లరు విధానాలతో చైనా విధానాలను ఆయన పోల్చారు. బ్రిటన్ అత్యంత క్లిష్టదశలోవున్నా బ్రిటిష్ ప్రధాని చర్చిల్ హిట్లరుతో సంభాషణలకు ఇష్టపడలేదని, చరిత్రలో చర్చిల్ చర్య సరియైనదని రుజువుచేసిందని ఆయన అన్నారు.

జనసంఘపార్టీ నాయకుడు శ్రీ జె బలరాజ్ మాధవ్, పి. యస్. పి తరపున శ్రీ ప్రేమ్ భాసిన్ యూసుఫ్, శ్రీ గిరిజా (స్వతంత్ర) నిరంజన్ లాల్ కనోరియా (ఫార్వర్డ్‌బ్లాక్) సర్దార్ జస్వంత్ సింగ్ (అకాలీదళ్) ఆ సభలో మాట్లాడారు.

మరో 'మ్యూనిక్' వైపు ఫ్రాన్సు పయనం

ఫ్రెంచి, పశ్చిమ జర్మనీ కొత్త సంధిపై 'టాస్' వార్తా సంస్థ నిశిత విమర్శ

మాస్కో, జనవరి 22

ఫ్రెంచి, పశ్చిమ జర్మనీ ప్రభుత్వాలకు కొత్తగా కుదిరిన సంధి, మరొక మ్యూనిక్ వైపు ఫ్రెంచి ప్రభుత్వం ప్రారంభించిన పయనంలో ఇంకొక ముందడుగు అని, సోవియట్ వార్తా సంస్థ 'టాస్' నేడు విమర్శించింది

ఫ్రెంచి, పశ్చిమ జర్మనీ ప్రభుత్వాలకు కొత్తగా కుదిరిన సంధి "మరొక మ్యూనిక్ వైపు ఫ్రెంచి ప్రభుత్వం ప్రారంభించిన పయనంలో ఇంకొక ముందడుగు" అని, సోవియట్ వార్తా సంస్థ 'టాస్' నేడు విమర్శించింది

(ఫ్రాన్సు, పశ్చిమ జర్మనీ దేశాల విదేశాంగ, రక్షణ, ఆర్థిక సాంస్కృతిక వ్యవహారాల్లో పరస్పర సహకారానికి ఈ రెండు దేశాల ప్రభుత్వాలూ కుదిరిన సంధి పత్రాలపై ఫ్రెంచి అధ్యక్షుడు డిగోల్, పశ్చిమ జర్మనీ ప్రధాని అడినోవర్‌లు నేడు సంతకాలు చేశారు.

(నాజీ హిట్లరు ప్రభుత్వానికి పూర్తిగా దాసోహం అంటూ 1938 లో ఆనాటి బ్రిటిష్, ఫ్రెంచి ప్రభుత్వాలు మ్యూనిక్‌లో హిట్లరుతో ఒడంబడిక కుదుర్చుకున్నాయి హిట్లరును సోవియట్‌పైకి ఉసిగొల్పేందుకు ఆ ఒడంబడికలో జెకోస్లోవేకియాను బలిపెట్టాయి ఆ ఒడంబడిక ఫలితంగా, నాజీ దురాక్రమణ శక్తులు ఇక తమకు అడ్డులేవనే ధీమాతో, రెండవ ప్రపంచయుద్ధం తెచ్చిపెట్టాయి —సం)

(ఫ్రాన్సు - పశ్చిమ జర్మనీ సంధిని గురించి 'టాస్' ఇంకా ఇలా వ్యాఖ్యానించింది:

ఈ సంధిలోని సైనిక అంశాలు పశ్చిమ జర్మనీ సైనికతత్వవాదులకు ఇంకా ఎక్కువ శక్తినిచ్చి తీరుతాయి.

"ఇటీవల పారిస్‌లో కుదిరిన ఒప్పందాలకు ఈ సంధిరూపం ఇవ్వడానికి పశ్చిమ జర్మనీ ప్రధాని అడినోవరే స్వయంగా పూనుకొని ప్రయత్నించడం కారణం లేకుండా జరిగినదేమీ కాదు పశ్చిమ జర్మనీ పాలకవర్గాలతో పూర్తిగా మిలాఖతై ఆయన సాంకేతికవరం చేయడానికి జరిగిన కుట్రతప్ప ఇది మరొకటి కాదు.

"పశ్చిమ జర్మనీ సాయుధ బలాలకు ఖచ్చితమైన పరిమితులు విధిస్తూ గతంలో కుదిరిన ఒడంబడికలను ఇప్పుడీ సంధాను చేపట్టడంతో తాను పూర్తిగా విస్మరించానని, ఫ్రెంచి ప్రభుత్వం స్పష్టం చేసింది

"రెండవ ప్రపంచ యుద్ధంలో ఓడిపోయినందుకు పగ సాధించాలని కలలు గంటున్న మునుపటి నాజీ సైనికాధికారులకు మాత్రమే ఈ సంధి లాభకరమని, విచక్షణా జ్ఞానంగల ఫ్రెంచివారందరూ గ్రహిస్తున్నారు.

"జర్మనీ సమస్య శాంతియుత పరిష్కారం ద్వారానూ, యూరప్ లో ఉద్రిక్తతనుతగ్గించడం ద్వారానే ఫ్రెంచి, జర్మన్ ప్రజలమధ్య నిజమైన సామరస్యం సాధ్యం కాగలద"ని టాస్ తెలిపింది.

మాస్కో రేడియో ఖండన

"అట్లాంటిక్ సైనిక కూటమి పరిధిలో ఇది ఒక కొత్త రాజకీయ సైనిక సమ్మేళనము ఇదొక కొత్త పద్ధతిన్న యుద్ధసాధనము"ని మాస్కో రేడియో, ఫ్రెంచి-పశ్చిమ జర్మనీ సంధిని ఖండించింది.

ఫ్రెంచి- జర్మన్ ప్రజల మధ్య వైరం తొలగిపోయిందని డిగోల్- అడినోవర్ల ప్రకటన

పారిస్, జనవరి 22

ఫ్రాన్సు - పశ్చిమ జర్మనీ సహకార సంధిపై నేడు సంతకం చేయడంతో పాటు డిగోల్, అడినోవర్ లు ఒక సంయుక్త ప్రకటన కూడా చేశారు.

"ఫ్రెంచి, జర్మన్ ప్రజలమధ్య శతాబ్దాలుగా ఉన్న వైరం అంతరించిపోయి, సామరస్యం కుదరడం చారిత్రాత్మక ఘటన. దీనితో రెండుదేశాల ప్రజలమధ్య సంబంధాలు పూర్తిగా మారిపోతా య"ని ఈ ప్రకటనలో తెలిపారు

ఈ రెండుదేశాల ప్రజల లక్ష్యం ఐక్య యూరప్‌ని నిర్మించడమే అని, ఇప్పుడు ఈ సంధిద్వారా ఉభయదేశాల మధ్య సహకారం పెంపొందడం ఈ లక్ష్య సాధనలో ఒక ప్రధాన ఘట్టమని, ఈ ప్రకటనలో తెలిపారు.

రక్షణవ్యవహారాలు, ఆర్థిక, సాంస్కృతిక వ్యవహారాలవ్యవహారాలూ, ఉభయ దేశాల సంఘీభావాన్ని [illegible] నొక్కిచెప్పారు.

ఉభయదేశాల ప్రజలమధ్య సైత్రిని పటిష్ఠం చేయడంలో వ్యక్తిగతంగా ఇరువురూ నిర్వహించవలసిన పాత్రను కూడా డిగోల్, అడినోవర్ లు ఈ ప్రకటనలో నొక్కి చెప్పుతున్నారు.

చైనా కమ్యూనిస్టు పార్టీ విధానాలు

హంగరీ కమ్యూనిస్టుపార్టీ హెచ్చరిక

బుడాపెస్ట్, జనవరి 21

సోదర కమ్యూనిస్టుపార్టీలను గూర్చి అవమానకరంగా మాట్లాడే ధోరణి విడనాడవలసిందిగా హంగరీ కమ్యూనిస్టుపార్టీ నేడు చైనా కమ్యూనిస్టు పార్టీకి విజ్ఞప్తి చేసింది.

అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమంలో చీలికలు వచ్చే ప్రమాదమున్నందువల్ల తాము ఈ విషయం బహిరంగంగా చెప్పవలసి వచ్చిందని హంగరీపార్టీ వివరించింది

ఈ సమస్యపై హంగరీ కమ్యూనిస్టు పార్టీ తమ పత్రికలో ఒక ప్రకటన చేసింది.

ఆ ప్రకటనలో ఇంకా ఇలావుంది:

"అల్బేనియా కమ్యూనిస్టు నాయకుల ప్రమాదకరమైన, హానికరమైన విధానాలను అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమం యావత్తు ఖండించినప్పటికీ, చైనా నాయకులుమాత్రం అల్బేనియా పార్టీ నాయకుల విధానాలను బలపరిచారు"

విప్లవకరయుద్ధాలను ప్రారంభించాలనే చైనా వాదనలను ఉటంకిస్తూ, ఇవి కమ్యూనిస్టు మూలసూత్రాలకు విరుద్ధమని హంగరీపార్టీ ఖండించింది

చైనా - అల్బేనియా నాయకుల పిడివాదాన్ని, ఒంటెత్తు పోకడలను నిరాకరించడంలో సోవియట్ కమ్యూనిస్ట్ పార్టీ అవలంబించిన వైఖరిని తాము బలపరుస్తున్నామని హంగరీపార్టీ ప్రకటించింది

జనగామ కమ్యూనిస్టు శ్రీ రాజంను చిత్రహింసచేసి చంపినట్లు ఆధారాలు

గోదావరిఖని (జనగామ), జనవరి 22

వరంగల్ జిల్లా జనగామ కమ్యూనిస్టు కార్యకర్త శ్రీ మల్లేపల్లి రాజంను మూడుకోజుల శత్రువులు చిత్రహింస చేసి చంపివేశారని ఇప్పుడు వెల్లడి అయిన ఆధారంవల్ల తేలుతున్నది ఈ హత్య చేయబడిన విషయం పాఠకులకు విదితమే

ఈ హత్యకు సంబంధించిన ఇతర వివరాలివి:

మొన్న సంక్రాంతినాటి సాయంత్రం జనగామ పంచాయతీ బోర్డులో కూలి పనిచేసే రాజంను కలిసివస్తానని సాయంత్రం యిల్లువిడిచి వెళ్ళిన గ్రామ పంచాయతీ కమిటీ సభ్యుడు, కమ్యూనిస్టు కార్యకర్త అయిన శ్రీ మల్లేపల్లి రాజం తిరిగి యింటికి రాలేదు రెండవ రోజు వారి కుటుంబం వెతకటం ప్రారంభించింది శ్రీ మల్లేపల్లి రాజం గత రాత్రి గోదావరిఖని కాలనీలో సినిమా చూచినట్లు, తిరిగి కామబాయి రాజంతో జనగామలోఉన్న తన యింటి వైపు వెళ్ళుతుండగా దారిలో కాలనీ కార్మికులలోఒకరికి కనిపించినట్లు తెల్సింది, కాని ఆయన యిల్లు చేరలేదు తీరా 17 వ తేది ఉదయం జనగామ గ్రామ సమీపంలో ఉన్న చెరువులో అరడుగు లోతు నీళ్ళలో అతని శవం కనిపించింది పోలీసు శవ పంచాయతీ సమయంలో శవాన్ని సామూహికంగా ఆయన రెండు కళ్ళను, పెదవ కంతలను, కనుబొమ్మల పై భాగాన్ని, పెదాలను చాకుతో చెక్కిన గాయాలు, ఆయన మూతిపైన, రొమ్ముపైన, నిప్పులైన మారణాయుధాలచే తగిలిన తీవ్రమయిన గాయాలు కనిపించాయి.

ఆ దృశ్యము చూచినవారు 14 వ తేది రాత్రి శ్రీ రాజం పంజరడలేదని, ఆనాటి నుండి చిత్రహింసలు పెట్టి 16 వ తేది రాత్రి ఆయనను చంపి అరడుగు నీటి మట్టములో, శవాన్ని బురదలో క్రుక్కినట్లు ఊహిస్తున్నారు పంచాయితీ అనంతరం శవ పరీక్ష నిమిత్తం పెద్దపల్లి పంపించారు. శ్రీ కామబాయ రాజంను పోలీసుల స్వాధీనము చేసుకున్నారు.

దాదాపు 14 సంవత్సరాల నుండి కమ్యూనిస్టు కార్యకర్తగా వున్న శ్రీ మల్లేపల్లి రాజం జనగామ గ్రామ పెత్తందార్లను ఎదుర్కొంటూ హరిజనులకు, రైతుకూలీలకు తలలో నాలుకగా తిరుగుతూ వచ్చారు. గ్రామ పంచాయతీ కమిటీసభ్యునిగా తన విధి నిర్వహణలో ఖండించిన వ్యక్తి. ఈ మధ్య సింగరేణి కాలరీ కంపెనీ గనుల నిమిత్తం జనగామ వద్ద ఆక్రమించుకొన్న భూములకు నష్టపరిహారం చెల్లించే సందర్భంలో గ్రామ పంచాయతీ సభ్యులు (ఆ గ్రామ పెత్తందార్లు) భూములున్న రామచంద్రరావు అను వకీలు మాజీ యం. యల్. ఏ, రైతులకర్ర మూటికి 15 రూపాయల చొప్పున నిర్ణయముగా నష్టపరిహారములు వసూలుచేసి, కోటీవరకు లక్ష రూపాయల చిల్లర కాజేసినట్లు కనిపెట్టారు. అది అన్యాయమని పేదరైతులు భూములు పోయి బాధపడుతూంటే ఇలా లక్షలు గడించటం ఘోరమని వారిని ధైర్యంగా ఎదుర్కొన్నారు. ఇంకా కొందరు రైతులకు రావలసిన నష్టపరిహారము కోర్కెం వారు చేసుకోకుండా ఉండేందుకు నిర్విఘ్న ప్రయత్నాలు చేశారు. ఇందుకై రైతులలో ఆందోళనను లేవదీశారు.

"ఉక్కు పరిశ్రమ సక్రమంగానే అభివృద్ధి అవుతున్నది"

బ్రిటిష్ నిపుణుల అభిప్రాయం

న్యూఢిల్లీ, జనవరి 22

తన ఉక్కు ఉత్పత్తి పరిశ్రమల నిర్మాణం కొనసాగించే విషయంలో భారత ప్రభుత్వం అనుసరించు తున్నమార్గం ఉత్తమమైనదేనని బ్రిటిష్ ఇనుము, ఉక్కు పరిశోధనా సంఘం డైరెక్టర్ సర్ ఛార్లెస్‌గుడ్ యీక్ అన్నారు.

సర్ ఛార్లెస్ గుడ్‌యీక్, బ్రిటిష్ ఇనుము ఉక్కు సంస్థ అధ్యక్షులు కె. హెడ్‌లమ్ - మోర్లే మొదలయిన ఇనుము - ఉక్కు నిపుణుల బృందం భారతీయ ఖనిజ - లోహ పరిశోధనాలయంవారి ఆహ్వానాన్ని పురస్కరించుకొని ఇక్కడకు వచ్చారు.

పదిలక్షల టన్నుల ఉత్పత్తి శక్తిగల ఉక్కు కర్మాగారాలను నిర్మించుకోవటం వల్ల భారతదేశానికి చాలా మేలు కలుగుతున్నది అని ఛార్లెస్ అన్నారు. వందలక్షల టన్నుల ఉత్పత్తిశక్తిగల కర్మాగారాలను నిర్మించటంవల్ల ఇండియా వంటి దేశాలకు కొన్ని చిక్కులు ఏర్పడగలవన్నారు.

పూర్తిగా ఎర్రబొగ్గును వాడటం ఆర్థికంగా లాభదాయకం కాదని తాము భావిస్తున్నట్లు చెప్పారు.

దక్షిణ భారతదేశంలో ముడి ఇనుము దొరికేచోట్ల ఎర్రబొగ్గు, మామూలు బొగ్గు వాడే చిన్న తరహా ఉక్కు ఫ్యాక్టరీలను నిర్మించవచ్చని ఛార్లెస్ చెప్పారు.

విద్యా విధాన పునర్వ్యవస్థీకరణ

న్యూఢిల్లీ, జనవరి 23

జాతీయ అత్యవసర పరిస్థితి నెదుర్కొనేందుకు విద్యావిధానాన్ని పునర్వ్యవస్థీకరించే చర్యలను తీసుకొన్నట్టు నేడు లోక్ సభలో ఒక ప్రకటనను చేశారు.

ఆ ప్రకటనలో ఇలా ఉంది

"అన్ని దశలలోను శాస్త్రవిద్యావకాశాలను విస్తృతపరచాలి విద్యాసంస్థలలో లేబరేటరీ మొదలైన అవసరాలను సాంకేతిక నిపుణులచే శిక్షణకు మరింత ఉపయోగపడే విధంగా చేయ్యాలి శాస్త్రంలోను, సాంకేతిక విద్యలోను పరిశోధనకు సంబంధించిన ప్రణాళికలను అమలు పరచుటలో విశ్వవిద్యాలయాలు ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నవి

పౌరరక్షణలో వివిధ ఉద్యోగాలకు, సైన్యానికి మానవశక్తిని క్రమంగా పెంచే ప్రస్తుత అవసరానికి, విశ్వ విద్యాలయ, కళాశాల, పాఠశాలలోని విద్యార్థులు విస్తృత పథకాల క్రింద ఉపయోగించబడుతున్నారు.

సైన్యంలో పనిచేసేవారి పిల్లలకు, ఉచిత విద్యను కేంద్రపాలిత పాఠశాలలో కల్పిస్తారు ఇది పోరాటంలో చనిపోయిన వారి పిల్లలకు కూడ వర్తిస్తుంది

ఈ విధానాన్ని చేపట్టవలసిందిగా రాష్ట్రప్రభుత్వాలను కూడా కేంద్రం వారు కోరారు."

మత్స్యపారిశ్రామిక మహాసభ ఆహ్వాన సంఘ సమావేశం

నర్సాపురం, జనవరి 23

ఆంధ్రరాష్ట్ర మత్స్య పారిశ్రామిక సంఘ ఆహ్వాన సంఘ కార్యదర్శి శ్రీ బి వి గోపాలరాజుగారు ఇలా ప్రకటిస్తున్నారు.

"ఆంధ్రరాష్ట్ర మత్స్యపారిశ్రామిక ద్వితీయ మహాసభను బందరులో జరపాలని లోగడ ఏప్రిల్ మే నెలలో ప్రయత్నించాము. కాని, కొన్ని అనివార్య కారణములవల్ల అప్పుడు మహాసభ ప్రయత్నాలు వాయిదా పడినవి.

ఇప్పుడు ఆ మహాసభను 1963 ఫిబ్రవరిలో జరపాలని ప్రయత్నం జరుగుతున్నది.

ఇందునుగురించిచర్చించి కార్యక్రమం నిర్ణయించుకొనుటకై జనవరి 26 వ తేదీ సాయంత్రం 5 గంటలకు బందరులో శ్రీ పెదసింగు నాగేశ్వరరావుగారి ఇంటి వద్ద ఆహ్వానసంఘ సమావేశం జరుగుతుంది. కనుక కార్యకర్తలందరూ సమావేశమునకు వచ్చి తమ సలహాలు ఇచ్చి తోడ్పడ కోరుచున్నాను.

మంగుళూరు పోర్టు ట్రస్టు సంస్థకు సభ్యులుగా బి. యం. ఇడి వచ్చారు, హెచ్ కె లింగలయ్యను సభ్యులుగా మైసూరు ప్రభుత్వం నియమించింది.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

కాంట్రాక్టు K-2 పీసువర్కుకు టెండర్లు కోరబడుచున్నవి.

పని పేరు	[illegible]	[illegible]	టెండరు డాక్యుమెంట్ల ఖరీదు సేల్ టాక్సుతో సహా	పని పూర్తి చేయవలసిన కాలము
1. ఇంటిగ్రేటెడ్ పాల పథ పథకము క్రింద గుడ్డపల్లిలో ఫిల్లింగు సెంటరు మెయిన్ బిల్డింగు కట్టుటకు	రు. 1,80,700	రు. 4,543/-	రు. 15.80	8 నెలలు

2. పైన తెల్పినపనికి సీలువేసిన టెండర్లు పి డబ్ల్యు. డి. రిజిష్టర్డు కాంట్రాక్టర్లనుండి మరియు సంస్థలనుండియు 15-2-1963 తేదీ సాయంత్రం 3 గంటల వరకు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, ఇంటిగ్రేటెడ్ మిల్క్ ప్రాజెక్టు, రెడ్‌హిల్స్, హైదరాబాద్-4 వారిచే తీసుకోబడును అదే రోజు సాయంత్రం 4 గంటలకు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, ఇంటిగ్రేటెడ్ మిల్క్ ప్రాజెక్టువారిచే హైదరాబాద్‌లో టెండరు దార్ల సముక్షమున లేదా వారి ఏజెంటు సముక్షమున టెండర్లు తెరువబడును

3. షెడ్యూలు, స్పెసిఫికేషన్లు, ప్లాను మొదలగునవి ఆఫీసు వేళలో దరఖాస్తు పెట్టుకొని టెండరు దార్లు పైన తెల్పిన ఖరీదు చలానా రూపంలో చెల్లించి పొందవచ్చును.

మేజర్ హెడ్: U Remittances

మైనర్ హెడ్. III Other Remittances adjustable by P W D.

టెండర్ మరియు షెడ్యూలు ఫారముల ఖరీదు, సేల్సు టాక్సుతో సహా- ఈ సొమ్ము ఎటువంటి పరిస్థితులలోను వాపసు ఇవ్వబడదు

4. టెండరు డాక్యుమెంట్ల కొరకు దరఖాస్తులు, ఎగ్జిక్యూటివు ఇంజనీరు, ఇంటిగ్రేటెడ్ మిల్క్ ప్రాజెక్టు, రెడ్‌హిల్స్, హైదరాబాద్-4 వారికి 13-2-63 లోపు చేరవలయును. ఆ తేదీ తరువాత వచ్చు దరఖాస్తుదారులకు టెండరు డాక్యుమెంట్లు పంపబడవు. టెండరు డాక్యుమెంట్లు 1-2-63 నుండి 14-2-63 వరకు యీ ఆఫీసు పనిచేయు రోజులలో టెండరు డాక్యుమెంట్లు పొందవచ్చును

5 డిపార్టుమెంటు వారిచే యివ్వబడిన నిర్ణీత ఫారములలోనే టెండర్లు పెట్టవలయును మరియు సీలువేసిన కవరులోనే పంపవలయును కవరుపై టెండరు అని వుండవలయును

6 ఎర్నెస్టుమనీ దిగువ తెలియ పరుబడిన పద్దుల క్రింద ట్రెజరీలో డిపాజిట్ చేయవలయును ఒరిజినల్ చలానా టెండరుతో జతపరచవలయును.

మేజర్ హెడ్: T Deposit and Advances Part II Advances not bearing interest

మైనర్ హెడ్ Other Deposits on account of Departmental and Judicial Deposits, Civil Deposits, Ravenue Deposits, Earnest Money Deposits in favour of the Executive Engineer, Integrated Milk Project, Red Hills, Hyderabad for the work as above

7. 5,6 క్లాజులలో తెల్పినవిధముగా లేని టెండర్లు నిరాకరించబడును.

8 కంట్రాక్టులు M D S. S వారి అధీనంలో వుంటాయి

9 టెండరుదారు టెండరు పెట్టేముందు స్థలము స్వయముగా చూడవలయును

10 ఏ టెండరులోనైనా లేదా అన్ని టెండర్లను ఎట్టి కారణం చూపకయే నిరాకరించు అధికారము ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఇంటిగ్రేటెడ్ మిల్క్ ప్రాజెక్టు, హైదరాబాద్ వారికి కలదు

11 టెండర్లు తీసుకోబడురోజు ఏదైనా కారణమువల్ల సెలవు రోజు అయినచో, మరుసటిరోజు సాయంత్రం 3 గంటల వరకు టెండర్లు తీసుకోబడును.

12 టెండరుతో పాటు ఇన్‌కంటాక్సు క్లియరెన్సు సర్టిఫికేటు టెండరుదారు జతపరచవలయును.

13. టెండరు ఆమోదించబడిన టెండరుదారు తనకు వ్రాతపూర్వకముగా తెలియపరచబడిన తేదీన డివిజన్ ఆఫీసుకు హాజరు కావలయును. ఆ విధముగా హాజరుకాని టెండరు దారుడు కంట్రాక్టుకు సంబంధించిన ఎర్నెస్టుమనీ డిపాజిట్ నష్టపోవును.

ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు,
ఇంటిగ్రేటెడ్ మిల్క్ ప్రాజెక్టు,
రెడ్‌హిల్స్, హైదరాబాద్



కమ్మని రుచి
ధారాళమైన పొగ
బర్క్లీ సిగరెట్లు పెట్టెమీదవున్న నక్షత్రం మార్కు.
ఆ ప్రకాశమైన తళుకు [illegible] కలిగివున్న పసుపురంగు గుర్తు.



మీరు
6 హెచ్.పి.
లిస్టర్
స్లో-స్పీడు
650 ఆర్.పి.ఎమ్.
ఆయిలు ఇంజనును ఎంచుకొనుటకు

1. ఇది క్రూడాయిలుతో పనిచేయును గాన పొదుపుగా నడపవచ్చును!
2. ఇదైను లేకయనుగునే నడుపుట సులభము!
3. అది నమ్మకమైనదని ప్రపంచమంతటా పేరుకాంచినది!
4. ఇది మన్నికగా చాల కాలము పనిచేయును!
5. దాని విడి భాగములు తేలికగా లభిస్తున్నాయి!
6. దీనికి వోల్టాసువారి దేశవ్యాప్తమయిన సర్వీసు, విడి భాగములను అందచేసే సౌకర్యము గలదు!

పేరుగాంచిన బ్రిటిష్ ఇంజనీరింగ్ కంపెనీ అగు మెస్సర్స్ ఆర్ ఎ లిస్టర్ & కంపెనీ లిమిటెడ్‌వారి లైసెన్సు క్రింద యీ ప్రఖ్యాతిగాంచిన ఇంజను మెస్సర్స్ లక్ష్మీరతన్ ఇంజనీరింగ్ వర్క్సు లిమిటెడ్ వారిచే భారత దేశములో తయారుచేయబడుతోంది

VOLTAS వోల్టాస్ లిమిటెడ్
హెడ్ ఆఫీస్ బొంబాయి.1
115 - 116, ఆర్మీనియం వీధి,
మద్రాసు 1

సంపాదకవర్గం: కాట్రగడ్డ రాజగోపాలరావు (అధ్యక్షుడు), ఏటుకూరు బలరామమూర్తి, తుమ్మల వెంకటరామయ్య, విశాలాంధ్ర విజ్ఞానసమితి తరఫున ఎడిటర్, ప్రింటర్ అండ్ పబ్లిషర్ కాట్రగడ్డ రాజగోపాలరావు, స్వతంత్ర అచ్చు ప్రెస్సు, విజయవాడ - 4.